
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 158 పేజీలు: 10+4 వెల: 8.00


ప్రభుత్వ సలహాదారుగా కెకె నియామకం 2లో

తుపాకితో కాల్చుకొని అగ్నివీర్ ఆత్మహత్య 5లో

# విభజన సమస్యలపై 3 కమిటీలు

## అధికారులతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీ

## రెండు దశల తర్వాత అవసరమైతే సిఎం చర్చలు

## డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడి కోసం అదనపు డిజిపిలతో సమన్వయ కమిటీ

## రేవంత్, చంద్రబాబు బృందం మధ్య గంటన్నరపైగా సాగిన చర్చలు

## మీడియాకు వివరాలు వెల్లడించిన భట్టి విక్రమార్క, సత్యప్రసాద్


శనివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు, ఎపి మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల భేటీ ఆసక్తికరంగా సాగింది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న విభజన అంశాల పరిష్కారం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు నారా చంద్దబాబునాయుడు, రేవంత్‌రెడ్డి సమావేశం కావడం తెలుగురాష్ట్రాల్లో ఎంతో ఆసక్తిని నెలకొల్పింది. శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో గంటా 45 నిమిషాలపాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. సిఎంల సమావేశం ముగిసిన అనంతరం తెలంగాణ,ఏపీ మంత్రులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ >>2


శనివారం ఎపి సిఎం చంద్రబాబును ప్రజాభవన్ లోపలికి తీసుకువెళ్తున్న సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి

## ఎపి సిఎం చంద్రబాబు

### ఉన్న స్థిరాలస్తులన్నీ తెలంగాణవే: రేవంత్


సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం ఆసక్తికరంగా సాగింది. గంటా 45 నిమిషాల పాటు సాగింది. నిర్ణీత సమయం 6 గంటలకే సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశ ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా ప్రజాభవన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ,రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్,సిఎస్ >>2

చంద్రబాబుకు కాళోజీ పుస్తకం 'నా గొడవ' బహూకరించిన రేవంత్ 2లో



# ఇక యేటా టెట్ రెండు సార్లు

## ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకి ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నారు. ఇకపై ప్రతి ఏడాది రెండుసార్లు టెట్ పరీక్షను నిర్వహిస్తామని చెప్పిన సీఎం అందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్రప్రభుత్వం శనివారం జారీ చేసింది. దీంతో ప్రభుత్వం నిరుద్యోగులకు మరో శుభవార్తను అందించినట్టు అయితేంది. ఇకపై ప్రతి ఏడాది టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)ను రెండు సార్లు నిర్వహించనున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 18ను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇకపై ప్రతి ఏడాది రెండుసార్లు టెట్ పరీక్షను నిర్వహించనున్నారు. జూన్‌లో ఒకసారి.. తిరిగి డిసెంబర్‌లో ఒకసారి పరీక్షను నిర్వహించనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. >>2

# ఇదేనా మీ 'పాంచ్ న్యాయ్'?

## ఫిరాయింపుదార్లతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?



## ఉప ఎన్నికలొస్తే అన్ని స్థానాలు బిజెపివే

## బిజెపికిలోకి రావాలంటే రాజీనామా చేసి రావాల్సిందే

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, జులై 6 ప్రభాతవార్త:** ఒక పార్టీ నుంచి గెలిచి ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రజాప్రతినిధులను అనర్హులుగా చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ పత్ర్ పేరుతో ఇచ్చిన హామి ఏమైందని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులు, అవినీతి, అక్రమాలు, హామీల మోసం విషయంలో కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు తేడా ఏమీలేదన్నారు. కాంగ్రెస్ నిజంగా పాంచ్ న్యాయ్‌పత్ర్‌కు కట్టుబడి ఉంటే కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేందరి చేత రాజీనామా చేయించి ఎన్నికల్లో పోటీ చేయించాలంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్‌లోకి 26 మంది ఎమ్మెల్యేలు ఫిరాయించబోతున్నారని, వారందరితో రాజీనామా చేయించి ఎన్నికల్లో వెళితే ఆ సీట్లని బిజెపి కైవసం చేసుకోవడం తథ్యం అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో ఇష్టాగోష్ఠిగా ముచ్చటించారు. మోడి ప్రభుత్వం వచ్చిన తరువాత గోకుల్‌చాట్ పేలుళ్లు లేవు, లుంబిని పార్కు బాంబు బ్లాస్టులు లేవు, ఉగ్రవాదుల ఊచకోతలు లేవు అన్నారు. నక్సలైట్ల అర్ధరాత్రి హత్యలు లేవన్నారు. దేశ ప్రశాంతంగా ఉందన్నారు. దేశభద్రత మా ప్రథమ కర్తవ్యం అన్నారు. విభజన చట్టంలోని అంశాలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సఖ్యత ఉంటే సమస్యలు పరిష్కారం సులువు అవుతుందన్నారు. అయితే చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

యేడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెసోళ్లకు ఉద్యోగాలు దొరికాయ్, కానీ నిరుద్యోగులకు మాత్రం ఇంత వరకు ఒక్క ఉద్యోగం కూడా దొరకలేదన్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయింది. ఒక్క ఉద్యోగం ఇవ్వని ఈ కాంగ్రెస్ సర్కార్ మిగిలిన ఐదు నెలల్లో రెండు లక్షల ఉద్యోగులు ఎట్లా భర్తీ చేస్తారో చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోనందుకే పార్లమెంటు ఎన్నికల్లో సీటు తగ్గాయన్నారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాల్సింది పోయి ఫిరాయింపులపై సిఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టడం అన్యాయం అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ వెలువరించిన పాంచ్ న్యాయ్ పత్ర్‌లో ఏమని చెప్పారని ప్రశ్నించారు? ఒకపార్టీలో గెలిచి ఇతర పార్టీలోకి ఫిరాయించే ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేస్తామని పేర్కొన్నారు కదా అన్నారు. మరి మీరు చేస్తున్నది ఏమిటన్నారు. రాజ్యసభ సభ్యులు కేశవరావు ఒక్కడితోనే ఎట్లా రాజీనామా చేయిస్తారు? నిజంగా కాంగ్రెస్ ప్రజాపాలన మీద అంత నమ్మకం ఉంటే రాజీనామా చేయించి ఎన్నికల్లోకి రావాలన్నారు.

రాష్ట్రంలో బిజెపిగెలిచిన ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభివృద్ధి పనులు చేయడం లేదన్నారు. నిధుల పంపిణీ అక్కడ ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులకు అప్పగించడం దుర్మార్గం అన్నారు. ప్రజాతీర్పును, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. కాంగ్రెస్ మాదిరిగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తే వాళ్ల పరిస్థితి ఎట్లుంటదో ఆలోచించాలన్నారు. ఇకనైనా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు ఎమ్మెల్యేలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిధుల కేటాయింపు జరపాలన్నారు. స్థానిక సంస్థల్లో మూడువేల కోట్ల బకాయిలు >>2



# నేటి నుంచి గోల్కొండ బోనాలు జాతర 6లో

# కాళేశ్వరం పంప్‌హౌస్ ఇంజినీర్ల విచారణ

## జస్టిస్ పిసి ఘోష్ నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** కాళేశ్వరం ప్రాజెక్టులోని పంప్‌హౌస్‌లకు చెందిన నీటిపారుదల శాఖ ఇంజనీర్లను కూడా జస్టిస్ పీసీ ఘోష్ విచారణ చేయనున్నారు. లక్ష్మీ,సరస్వతి, పార్వతి పంప్‌హౌస్‌ల ఇంజనీర్లను విచారణ చేయాలని కమిషన్ నిర్ణయించింది. సోమవారం నుంచి మూడు పంప్‌హౌస్‌లకు చెందిన సీఈ నుంచి ఎఈఈ వరకు ఇంజనీర్లు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఇంజనీర్ల నుంచి కూడా అవసరమైన సమాచారం,వివరాలు సేకరించడంతో పాటు పాటు ఆ తర్వాత వారి నుంచి కూడా అఫిడవిట్లు తీసుకోనున్నారు. అటు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఫైళ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కమిషన్ ఆదేశించింది. రెండు వారాల్లోగా అన్ని ఫైళ్లు ఇవ్వాలని నీటిపారుల శాఖకు స్పష్టం చేసింది. తుది నివేదికలు ఇవ్వాలని విజిలెన్స్,ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి జస్టిస్ పిసిఘోష్ తెలిపారు. ఈ మేరకు ఎన్‌డిఎస్‌ఏ చైర్మన్‌తో ఆయన మాట్లాడినట్లు సమాచారం. పుణెలోని సిడబ్ల్యూపీఆర్ఎస్‌కు కమిషన్ ఓ ప్రతినిధిని పంపి అధ్యయనం చేయించింది. కమిషన్‌కు సహాయకారిగా ఉండేందుకు వివిధ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సభ్యులతో జస్టిస్ పీసీ ఘోష్ సమావేశమయ్యారు. కమిటీ ఇప్పటికే ఆనకట్టలను అధ్యయనం చేసినందున ఆ అంశాలతో నివేదిక ఇవ్వాలని కమిషన్ ఆదేశించిది. నీటిపారుదల శాఖ >>2

# ఇక అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లు

## ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వారంలో ఏర్పాటు

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క


శనివారం బడ్జెట్ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 6 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పంచాయతీరాజ్ శాఖ అధికారులను కోరారు. శనివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాళ్లను అలా వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాది మంది బిటెక్ పూర్తి చేసి స్కిల్స్ లేక గ్రామాల్లో ఉండిపోతున్నారన్నారు. తోడ్పాడు అందించిన వారుమాత్రం విదేశాల్లో స్థిరపడుతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఎంత మందికి శిక్షణ ఇచ్చారు, వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు, వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు.

ఆవాస గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలను సంతృప్తి స్థాయిలో పూర్తిచేసేందుకు పనులు వేగవంతంతం చేయాలన్నారు. రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతినియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని పూర్తిస్థాయిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలన్నారు. వాటి పరిశీలించాలన్నారు. >>2


బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం రేవంత్

# కాంగ్రెస్ గూటికి బండ్ల


## బిఆర్ఎస్ నుంచి మరో ఎమ్మెల్యే జంప్

### నేడో, రేపో మరికొందరు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై6:** గద్వాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారంనాడు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనకు రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మూడు రోజుల క్రితం కృష్ణమోహన్‌రెడ్డి తన అనుచరులతో >>2

# 23న కేంద్ర బడ్జెట్

## 22 నుంచి పార్లమెటు సమావేశాలు ఆరంభం



**న్యూఢిల్లీ,జులై 6:** కొత్తప్రభుత్వం కొలువుదీరినవేళ ఎన్డీయే సర్కారు పూర్తికాలపు బడ్జెట్‌ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతోంది. బడ్జెట్ సమావేశాలు ఈనెల 22వ తేదీనుంచి ఆగస్టు 12వ తేదీవరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు ప్రకటించారు. 23వ తేదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోడీ ప్రభుత్వంలో తొలి బడ్జెట్ >>2


శనివారం రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్‌ను అరెస్టు చేసి కోర్టుకు తీసుకెళ్తున్న సిబిఐ అధికారులు

# డిఆర్ఎం వినీత్ సింగ్ అరెస్టు

## ద.మ రైల్వే గుంతకల్లు డివిజన్‌లో భారీ అవినీతి వ్యవహారం

## మరో నలుగురు రైల్వే సిబ్బంది, ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కూడా అరెస్టు చేసిన సిబిఐ

**గుంతకల్లు రైల్వే, జులై 6 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ చరిత్రలో తొలిసారిగా డిఆర్ఎంగా పని చేస్తున్న డివిజనల్ రైల్వే అత్యున్నత అధికారి వినీత్‌సింగ్ సహా మరో నలుగురు రైల్వే సిబ్బందిని, లంచం ఇవ్వజూపిన ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కేంద్ర నిఘా సంస్థ సిబిఐ అరెస్టు చేసింది. ఈమేరకు న్యూఢిల్లీకి చెందిన సిబిఐ అవినీతి నిరోధక విభాగం-111, డిప్యూటీ ఎస్పీ జైకుమార్ భర్టియ అదనపు డిఆర్ఎంకు సూచన ప్రాయంగా తెలియజేశారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 61(2)-బిఎన్ఎస్, అవినీతి నిరోధక చట్టం, 1988 (2018 సవరణ)లోని సెక్షన్ 07, 08, 09, 10, 12 ప్రకారం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా పని చేస్తున్న వినీత్‌సింగ్‌తోపాటు సీనియర్ డిఎఫ్ఎంగా పనిచేస్తున్న కుందా ప్రదీప్ బాబు,గతంలో గుంతకల్లు సీనియర్ డిఇఎస్ కో-ఆర్డినేషన్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం సికింద్రాబాద్‌లో డిప్యూటీ >>2


శనివారం హైదరాబాద్‌లో సమావేశమైన తెలంగాణ, ఎపి సిఎంలు, మంత్రులు, ఉన్నతాధికారులు


ఎపి సిఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఎం రేవంత్, డి. సిఎం భట్టి


చంద్రబాబుకు 'కాళోజి- నా గొడవ' పుస్తకాన్ని అందజేస్తున్న సిఎం

# విభజన సమస్యలపై 3 కమిటీలు

>> ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అనేక అంశాలపై సిఎంల సమావేశంలో లోతుగా చర్చించినట్లు వెల్లడించారు. కమిటీల ద్వారా విభజన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలిపారు.'గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నాం. ఈ సమావేశంలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించి ఇరు రాష్ట్రాలకు చెందిన అపరిష్కృత అంశాలపై త్వరితగతిన చర్చించుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచనతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలకు ఈ సమావేశంలోనే పరిష్కారం లభిస్తుందని మేం ఆశించలేదు. కాకపోతే వీటికి పరిష్కార మార్గాలు చూపించడానికి విధానపరమైన వ్యవస్థలు ఏర్పాటుకు రెండు రాష్ట్రాల సిఎంలు సహా ప్రతినిధుల బృందాలు కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చామని తెలిపారు. ముందుగా రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం. ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల సిఎస్ స్థాయి అధికారులు,రాష్ట్రానికి ముగ్గురు ఉన్నతాధికారుల చొప్పున సభ్యులు ఉంటారని, ఈ కమిటీ మరో రెండు వారాల్లో సమావేశమై వారి స్థాయిలో పరిష్కారం లభించే అంశాలపై చర్చిస్తుందన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో కూడిన కమిటీ ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. ఈ ఉన్నత స్థాయి అధికారుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలు ఏమైనా ఉంటే రెండు రాష్ట్రాల మంత్రులతో కూడిన మరో కమిటీని వేయాలని నిర్ణయించామని తెలిపారు. ఒకవేళ మంత్రుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ పరిష్కార మార్గం కనుగొనాలని నిర్ణయించామని వివరించారు. ఈ విధంగా మొత్తం మూడు దశల్లో సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ సిద్ధం చేశామని, సిఎంల సమావేశంలో ప్రాథమికంగా తీసుకున్న నిర్ణయం ఇదేనన్నారు. ఇక,ఇదే సమావేశంలో మరో అతి ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యాంటీ నార్కోటిక్స్ డ్రైవ్ చేపడుతోందని, అడిషనల్ డీజీ స్థాయి అధికారి నేతృత్వంలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకున్నామని, సైబర్ క్రైమ్ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యాంటీ డ్రగ్స్,సైబర్ నేరాల కట్టడి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. గంజాయి,డ్రగ్స్‌ను,సైబర్ నేరాలను అరికట్టేందుకు అదనపు డిజిపి స్థాయి అధికారులతో రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఒక సమన్వయ కమిటీని వేసుకొని సమర్థవంతంగతా పనిచేయగలిగితే సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నామన్నారు. తర్వాత ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. నిధులు,నియామకాలు ఉద్యమాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సిఎంలు ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. విభజన సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులు,మంత్రుల కమిటీలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రులూ తరుచూ కలుస్తారన్నారు. డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ఏపిలోనూ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఏపీలో గంజాయిని అరికట్టడానికి మంత్రులతో కూడిన సబ్ కమిటీని వేశామన్నారు. ఏపీలో 8వ తరగతి పిల్లవాడి బ్యాగ్‌లో కూడా గంజాయి దొరుకుతుందని, ఈ పరిస్థితిని అరికట్టేందుకు తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఏపీనుంచే గంజాయి తెలంగాణకువస్తుందని ఇక్కడి సిఎం అంటున్నారని, అందుకని రెండు రాష్ట్రాల్లో ఈ సమస్యను అరికట్టేందుకు సమన్వయ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండు వారాల్లో అధికారుల కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు.విభజన చట్టంలోని అన్ని అంశాలను అధికారుల కమిటీ చర్చిస్తుందన్నారు. మీడియా సమావేశంలో తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా మీ 'పాంచ్ న్యాయ్'?

>> ఉన్నాయన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. జిహెచ్‌ఎంసి కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలను ప్రస్తావించిన బిజెపి కార్పోరేటర్‌లపై ఎంఐఎం నేతలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వత్తాసు పలకడం ఎంఐఎం నేతలకు అలవాటు అయిపోయిందన్నారు. అందుకే రేవంత్‌రెడ్డితో ఓవైసి కుమ్మక్కై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఎంఐఎం ఒక ప్రాంతానికే పరిమితమైన పార్టీ అన్నారు. బిజెపి తలుచుకుంటే ఎంఐఎం నేతలు బయట తిరుగలేదని, నాకు మంత్రిపదవిచ్చి చేతులు కట్టేశారన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 06/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:06/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NE 847173
2nd Prize Rs.1000000/- 755344
3rd Prize Rs.7000/- 05814
4th Prize Rs.3500/-
01497 15569 21110 25598 43545
44069 45109 45196 75879 79879
5th Prize Rs.200/-
2187 2524 2942 4490 5068
6323 7235 8056 8359 8533
6th Prize Rs.100/-
1032 1039 1479 5768 6380
6741 8065 9205 9299 9655
7th Prize Rs.50/-
094 131 217 354 488
599 663 737 842 995
8st Prize Rs.100000/- 847173
9st Prize Rs. 50000/- 47173
10st Prize Rs. 30000/- 7173
11st Prize Rs. 1000/- 173
12st Prize Rs. 100/- 73
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SL 724431
2nd Prize Rs.1000000/- 178923
3rd Prize Rs.7000/- 08920
4th Prize Rs.3500/-
04180 13742 28585 33096 49237
55408 68516 71935 76043 84269
5th Prize Rs.200/-
1312 2751 4028 5098 5115
5692 7910 8114 8168 9045
6th Prize Rs.100/-
3310 4676 5011 5268 5320
5382 5714 5793 9694 9832
7th Prize Rs.50/-
078 148 241 318 426
515 641 766 801 934
8st Prize Rs.100000/- 724431
9st Prize Rs. 50000/- 24431
10st Prize Rs. 30000/- 4431
11st Prize Rs. 1000/- 431
12st Prize Rs. 100/- 31
13st Prize Rs. 10/- 1

DrawDate on:06/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KL 135718
2nd Prize Rs.1000000/- 945993
3rd Prize Rs.7000/- 74691
4th Prize Rs.3500/-
02405 25871 39917 44268 57370
60669 61674 71409 74788 90827
5th Prize Rs.200/-
0342 3384 4038 5275 5399
5515 6267 7511 8544 9193
6th Prize Rs.100/-
0649 1009 1020 2282 2508
2756 3192 7703 7846 9063
7th Prize Rs.50/-
085 176 219 389 426
562 653 759 812 922
8st Prize Rs.100000/- 135718
9st Prize Rs. 50000/- 35718
10st Prize Rs. 30000/- 5718
11st Prize Rs. 1000/- 718
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- SH 606814
2nd Prize Rs.1000000/- 766967
3rd Prize Rs.7000/- 65333
4th Prize Rs.3500/-
03737 13614 24790 30514 34496
39369 52166 86620 94557 96630
5th Prize Rs.200/-
0327 0527 2617 5024 5687
5820 5882 6915 8706 9640
6th Prize Rs.100/-
0997 2312 4886 5455 6133
7302 8518 8635 9181 9229
7th Prize Rs.50/-
022 111 224 345 474
541 665 753 824 977
8st Prize Rs.100000/- 606814
9st Prize Rs. 50000/- 06814
10st Prize Rs. 30000/- 6814
11st Prize Rs. 1000/- 814
12st Prize Rs. 100/- 14
13st Prize Rs. 10/- 4

DrawDate on:06/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CC 243292
2nd Prize Rs.1000000/- 511812
3rd Prize Rs.7000/- 24475
4th Prize Rs.3500/-
07387 35059 47340 53854 64622
65295 68297 78690 92314 98767
5th Prize Rs.200/-
0293 0350 0933 1692 3238
3741 4172 6716 7037 9263
6th Prize Rs.100/-
0696 1067 3768 4686 4831
4970 5031 8259 9408 9969
7th Prize Rs.50/-
041 117 275 397 403
587 685 786 864 982
8st Prize Rs.100000/- 243292
9st Prize Rs. 50000/- 43292
10st Prize Rs. 30000/- 3292
11st Prize Rs. 1000/- 292
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- BD 817995
2nd Prize Rs.1000000/- 782971
3rd Prize Rs.7000/- 77106
4th Prize Rs.3500/-
12303 20648 40534 44260 56062
56597 56944 65273 74165 93726
5th Prize Rs.200/-
1672 1765 2643 3766 4600
4646 5843 7436 9085 9951
6th Prize Rs.100/-
0908 1137 1711 2942 4650
4662 5082 5151 8657 9513
7th Prize Rs.50/-
021 166 294 330 438
598 674 740 852 965
8st Prize Rs.100000/- 817995
9st Prize Rs. 50000/- 17995
10st Prize Rs. 30000/- 7995
11st Prize Rs. 1000/- 995
12st Prize Rs. 100/- 95
13st Prize Rs. 10/- 5

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:06/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 468408
2nd Prize Rs.7000/- 11485
3rd Prize Rs.3500/-
17979 39361 40617 51758 54513
62146 64888 70671 78566 98138
4th Prize Rs.200/-
0365 4674 5235 5427 5913
6528 6850 7368 9267 9636
5th Prize Rs.100/-
1469 2133 2168 2733 3460
3979 4898 5990 6597 7622
6th Prize Rs.50/-
051 104 292 308 471
511 690 744 832 963

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 279437
2nd Prize Rs.7000/- 75148
3rd Prize Rs.3500/-
04368 17765 31900 33489 44562
57257 80768 81644 81713 83298
4th Prize Rs.200/-
0839 1195 1435 2329 5562
5801 6085 6148 8647 9707
5th Prize Rs.100/-
0907 1310 1783 3697 4217
5058 5173 7016 7809 8872
6th Prize Rs.50/-
014 101 214 390 470
529 682 770 845 968

DrawDate on:06/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 966536
2nd Prize Rs.7000/- 79475
3rd Prize Rs.3500/-
08545 09692 35629 36436 50896
52757 66766 70009 84292 92933
4th Prize Rs.200/-
0186 0506 0873 2223 3256
4358 4498 5527 5708 8369
5th Prize Rs.100/-
2137 2303 2939 3486 4367
5386 7851 8227 8360 8932
6th Prize Rs.50/-
085 145 238 359 409
562 613 714 808 902

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 743425
2nd Prize Rs.7000/- 36847
3rd Prize Rs.3500/-
08003 10361 15989 34526 40802
40939 56067 69671 81644 85246
4th Prize Rs.200/-
0464 0522 2872 3015 3708
3967 5027 6790 7832 8281
5th Prize Rs.100/-
0129 0642 0869 4461 5344
5900 6485 6602 7508 7581
6th Prize Rs.50/-
062 142 291 341 432
513 634 747 854 949

DrawDate on:06/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 527614
2nd Prize Rs.7000/- 73241
3rd Prize Rs.3500/-
16846 38339 38558 38999 49546
51270 73760 84661 84940 95127
4th Prize Rs.200/-
0771 1559 2963 3753 4956
5392 7172 7919 8542 9345
5th Prize Rs.100/-
0419 1587 3235 3567 4740
5960 6684 7766 7789 8094
6th Prize Rs.50/-
043 134 215 358 495
514 628 727 803 938

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 859966
2nd Prize Rs.7000/- 94348
3rd Prize Rs.3500/-
15406 26488 37374 48904 59830
61314 61816 72503 83315 83718
4th Prize Rs.200/-
0513 2246 2254 3168 4008
4036 6367 7563 9301 9381
5th Prize Rs.100/-
1319 1367 2898 2996 3518
4117 4400 6992 7414 9203
6th Prize Rs.50/-
026 173 297 347 492
531 648 740 836 984


## చంద్రబాబుకు కాళోజీ పుస్తకం 'నా గొడవ' బహూకరించిన రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** హైదరాబాద్‌లో ప్రజాభవన్‌లో భేటీ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రసిద్ధ రచయిత కాళోజీ నారాయణరావు రాసిన 'నా గొడవ' కవితల సంపుటి పుస్తకాన్ని బహూకరించారు. ఏపి సిఎంను శాలువతో సత్కరించారు. మరోవైపు రేవంత్‌రెడ్డికి చంద్రబాబునాయుడు తిరుపతి వెంకటేశ్వరస్వామి పటాన్ని బహూకరించారు. సమావేశ ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా ప్రజాభవన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,సిఎస్ శాంతికుమారి,పలువురు ఐఎఎస్ అధికారులు వరుసగా చేరుకున్నారు. ఆరు గంటల సమయానికి ఏపి సిఎం చంద్రబాబునాయుడు ప్రజాభవన్‌కు చేరుకోగానే సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి,తెలంగాణ మంత్రులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొకేలు అందజేసి నమస్కారాలు చెప్పి ప్రజాభవన్‌లోకి తీసుకెళ్లారు. సమావేశ మందిరంలో ఇరు ముఖ్యమంత్రులు ఒకరినొకరు బహుమతులను అందజేసుకున్నారు.

## ప్రభుత్వ సలహాదారుగా కెకె నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ నాయకుడు కె.కేశవరావు నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదాను కల్పించారు. కేబినెట్ హోదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. కేశవరావు ఇటీవల బిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌కండువా కప్పుకున్నారు.

## 23న కేంద్ర బడ్జెట్

>> వస్తోంది. గడచిన ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించారు. ఏప్రిల్ జూన్ మధ్యకాలంలో జరిగిన సమావేశాల్లోనే ఈ బడ్జెట్ ఆమోదం పొందింది. కొత్త బడ్జెట్‌లో ఆర్థికలోటును తగ్గించడంపైనే ఫోకస్ పెట్టాలని ఈసందర్భంగా మంత్రికి ఆర్థికరంగ నిపుణులుసూచించారు. ఉపాధికల్పన మరింత వృద్ధిసాధించేందుకువీలుగాప్రభుత్వం అనేక కొత్త పాలసీలను కూడా తీసుకువస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థికలోటు ఈ సారి బడ్జెట్‌లో మరింత తక్కువగానే ఉంటుందని తెలిపింది. మూలధన వ్యయం పెంచడం, ప్రైవేటురంగ పెట్టుబడులనుప్రోత్సహించడంతోపాటు వినియోగరంగంలో వృద్ధిని నమోదుచేయాలని సూచించారు

## ఇక అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లు

>> గతఐదు సంవత్సరాల కాలంలో మ్యాచింగ్ గ్రాంట్స్ వినియోగించి కేంద్ర నిధులను సాధించుకునే అంశంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ సారి ఆ పొరపాటు జరగవద్దని తెలిపారు. స్వీపర్ల వేతనాలు పెండింగ్‌లో ఉంటే వాటికి సంబంధించిన వివరాలు వెంటనే పంపాలన్నారు. మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈనెల 15వ తేదిన వరకు నివేదిక ఇవ్వాలన్నారు. ఆ నివేదికను అందరూ ఎమ్మెల్యే లకు అందజేసి ఇంటింటికి నీరు అందుతున్న విషయాన్ని నిర్ధారించుకోవాలన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఆదాయం సాధించి అప్పులు చెల్లిస్తామన్నారు. రూ.30వేల కోట్ల రుణం తీసుకుని వచ్చామని, కానీ ఆదాయం సాధించడం, అప్పు చెల్లించడంలో కార్పోరేషన్ పూర్తిగా విఫలమైందన్నారు. అసలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ఎంత శాతం మేరకు వినియోగిస్తున్నారని సర్వేల చేస్తారన్నారు. ఈసమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి హరిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి బండ్ల

>> సమావేశమై కాంగ్రెస్ పార్టీలో జూలై 6వ(శనివారం) తేదీన చేరుతున్నట్టు ప్రకటించారు. దీంతో స్థానిక గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపయ్య,ఆమె అనుచరులకు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మరొక వైపు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ కూడా సరితా తిరుపతయ్యతో ఫోన్‌లో మాట్లాడి సర్ది చెప్పారు. శనివారం కూడా గద్వాల కాంగ్రెస్ నాయకులతో సమావేశమై వారందరికీ నచ్చ చెప్పిన తర్వాతనే కృష్ణ మోహన్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సిఎం రేవంత్ నివాసంలో కృష్ణమోహన్‌రెడ్డి పార్టీలో చేరిన సమయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు,సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి,ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న నేతలను అడ్డుకునేందుకు బిఆర్‌ఎస్ అధిష్ఠానం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండటం లేదు. స్థానిక పరిస్థితులు,నేతల మధ్య ఉన్న వైరం. అభివృద్ధి కోసం నిధులు తదితర కారణాలతో నేతలు కారు దిగి హస్తం గూటికి చేరుతున్నారు. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,బాన్సువాడ ఎమ్మెల్యే,మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా, వారి దారిలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సైతం శనివారంనాడు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 7కు చేరింది. ఆది వారంలేదా సోమవారం మరోఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ప్రచారం జరుగుతుంది.

## హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి

>> శాంతికుమారి,పలువురు ఐఎఎస్ అధికారులు వరుసగా చేరుకున్నారు. ఆరు గంటల సమయానికి ఏపి సిఎం చంద్రబాబునాయుడు ప్రజాభవన్‌కు చేరుకోగానే సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి,తెలంగాణ మంత్రులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొకేలు అందజేసి నమస్కారాలు చెప్పి ప్రజాభవన్‌లోకి తీసుకెళ్లారు. సమావేశ మందిరంలో ఇరు ముఖ్యమంత్రులు ఒకరినొకరు శాలువలతో సత్కరించుకుని బహుమతులను అందజేసుకున్నారు. ఏపీ నుంచి సిఎం చంద్రబాబునాయుడుతో పాటు మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి, సిఎస్ నీరబ్‌కుమార్, అధికారులు కార్తికేయ మిశ్రా,రవిచంద్ర పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. ప్రజాభవన్‌లో జరిగిన భేటీలో విభజన సమస్యలను చర్చించారు. విభజన అంశాలపై లోతుగా చర్చ జరిగింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కలువబడ్డ 7 మండలాలు తిరిగి తెలంగాణలో చేర్చాలని తెలంగాణ సిఎం రేవంత్ ప్రతినిధి బృందం ఏపీని కోరినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1000 కి.మీ. మేర విస్తారమైన తీర ప్రాంతంలో తెలంగాణకు భాగం కావాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. తెలంగాణకు కూడా టిటిడిలో భాగం కావాలని, తెలంగాణకు 558 టిఎంసీ నీటిని కేటాయింపు చేయాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. విద్యుత్ బకాయిలపై ఏపీ ప్రస్తావించగా బకాయిలు చెల్లంచేది లేదని తెలంగాణ వెల్లడించినట్లు సమాచారం. పైగా తెలంగాణ విద్యుత్ సంస్థలకు,ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు రూ,.24,000 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నట్లు సమాచారం. విద్యుత్ బకాయి లెక్కలు ఇరు రాష్ట్రాల అధికారులు సిఎంల ముందుంచారని తెలిసింది. తెలంగాణకు ఓడ రేవులు లేవు. అందువల్ల విభజనలో భాగంగా ఆంధ్రాలోని కృష్ణపట్నం,మచిలీపట్నం,గంగవరం పోర్ట్స్‌లో భాగం కావాలంటూ ప్రస్తావన చేసినట్లు సమాచారం. ఇకపోతే విభజన చట్టంలో ఉన్న ఆస్తులు,అప్పులపై చర్చించిన ముఖ్యమంత్రులు హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు ఏపీకి ఇవ్వాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే... హైదరాబాద్‌లో ఉన్నస్థిరాస్థులు మొత్తం తెలంగాణకు చెందుతాయని చెప్పిన రేవంత్ స్థిరాస్తులు ఏపికి ఇవ్వడానికి నిరాకరించినట్లు సమాచారం. అవసరమైతే ఢిల్లీలోని ఏపీ భవన్ తరహాలో హైదరాబాద్‌లో భవనం కట్టుకోవడానికి అనుమతి ఇస్తామని రేవంత్ చెప్పారని సమాచారం. భూమి కోసం ఏపీ ఆర్జీ పెట్టుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు గ్రామాలు... ఎటపాక,కన్నాయిగూడెం,పిచ్చుకలపాడు,గుండాల,పురుషోత్తపట్నంలను తమకు ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ విజ్ఞప్తికి చంద్రబాబు నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. లేని పక్షంలో ఈ వ్యవహారంపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం షెడ్యూల్ 9,1లో పేర్కొన్న ఆస్తుల పంపకాలు,విభజన చట్టంలో పేర్కొన్న సంస్థల పంపకాలు,ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, ఉమ్మడి సంస్థలు చేసిన అప్పులు,చెల్లింపులపై చర్చించరాని సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 07-07-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
విదియ తె.5.00
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.12-2.53
దు.సా.5.05-5.58
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.50-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** రుణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం:** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. వాహనయోగం. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** రుణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## టెట్ రెండు సార్లు

>> ఎన్‌సీటీఈ నిబంధనలకి అనుగుణంగా ఉత్తర్వులను జారీ చేసినట్టు పేర్కొన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన కేవలం 5 సార్లు మాత్రమే టెట్‌ను నిర్వహించారు. 2016 మే 22న మొదటి టెట్‌ను నిర్వహించగా.. రెండోది 2017 జులై 23న, మూడోది 2022 జూన్ 12న, నాలుగోది 2023 సెప్టెంబర్ 15న నిర్వహించగా.. ఐదవది ఈ ఏడాది మే 20 నుంచి జూన్ 3 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. టెట్ పరీక్షను అభ్యర్థి ఎన్నిసార్లు అయినా రాసుకోవచ్చు. తన స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి అవకాశం కోసం ఎన్నిసార్లు అయినా రాసుకోవడానికి అవకాశం కల్పించారు.

## వినీత్ సింగ్ అరెస్టు

>> చీఫ్ ఇంజనీర్ ట్రాక్‌గా పని చేస్తున్న యు.అక్కిరెడ్డి, స్థానిక ఇంజినీరింగ్ విభాగంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఎం.బాలాజీ, స్థానిక గతిశక్తి విభాగం చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో అకౌంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న డి.లక్ష్మిపతి రాజుల తోపాటు రైల్వే అధికారులకు లంచం ఇవ్వజూపిన హైదరాబాద్‌కు చెందిన రహమతుల్లా, బెంగుళూరుకు చెందిన రమేష్‌కుమార్‌రెడ్డి అనే రైల్వే కాంట్రాక్టర్లకు కూడా అరెస్టు చేసి, స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం కర్నూలు ఎసిబి కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకెళ్లారు. గుంతకల్లు రైల్వే డివిజన్ ప్రారంభమైన 72 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో, ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఏ రైల్వే డివిజన్‌లో కూడా డిఆర్‌ఎం హోదాలో పని చేస్తున్న అధికారితో సహా మరో నలుగురు రైల్వే సిబ్బందిని సిబిఐ అరెస్టు చేసిన దాఖలాలు లేవు. ఈ సంఘటన భారతీయ రైల్వేలో సంచలనం సృష్టించింది.

## ఇంజనీర్ల విచారణ

>> ఇంజనీర్లు,నిర్మాణ సంస్థల ప్రతినిధులు ఇప్పటివరకు ఇచ్చిన అఫిడవిట్ల పరిశీలన కొనసాగుతోంది. వాటి పరిశీలన తర్వాత అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి విచారణ చేయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ ప్రక్రియలో భాగంగా కమిషన్‌కు ఎవరు ఏం చెప్పినా ప్రతీది రికార్డు రూపంలో ఉండాలని ఇప్పటికే జస్టిస్ పీసీ ఘోష్ వెల్లడించారు. సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ రూపంలో కమిషన్‌కు సమాచారం అందజేస్తున్నట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అధికారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.ఎవరి ఆదేశాల మేరకు పనులు జరిగాయన్న వివరాలు రికార్డు రూపంలో వచ్చిన నేపథ్యంలో విచారణను వేగవంతం చేయనున్నారు.

# బోనాలు నిర్వహణకు రూ. 20 కోట్లు


బోనాల పండుగ క్యాలెండర్, పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు

**ఉత్సవ క్యాలెండర్, పోస్టర్లను విడుదల చేసిన మంత్రులు**

**నగరవ్యాప్తంగా 14 ప్రాంతాల్లో త్రీడి మ్యాపింగ్ ఏర్పాట్లు**

**నేటి నుంచి ఆగస్టు 4 వరకు ఘనంగా వేడుకలు:**

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్ (బేగంపేట), జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఆషాఢ మాస బోనాల దశాబ్ది ఉత్సవాలను అర్భాటంగా, అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బేగంపేట హరిత టూరిజం ప్లాజాలో బోనాల దశాబ్ది ఉత్సవాలు–2024 ఏర్పాట్లకు సంబంధించిన చెక్కులను దేవాలయాల కమిటీలకు పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యేటా జరిగే బోనాల జాతరను గత సంవత్సరం కంటే ఈ యేడాది మరింత ఆర్భాటంగా,అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బోనాలు, దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం 20కోట్లు నిధులు కేటాయించిందన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఈ నెల 15 డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి (ఎంసీహెచ్ఆర్డీ)లో రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశంతో మరో మూడు సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

ఈ నెల7 నుంచి ఆగస్టు 4 వరకు నిర్వహించే బోనాలు ఏ దేవాలయంలో ఏ రోజు నిర్వహిస్తారు అనే వివరాలతో కూడిన కరపత్రాన్ని వాట్సప్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కమిటీ సభ్యులను కోరారు.

ఈ నెల 7న గోల్కొండ శ్రీజగదాంబ మహాకాళీ దేవాలయంలో బోనాలు, తొట్టెల రథం ఊరేగింపు, మెట్ల పూజ, సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 8న బల్కంపేట శ్రీఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో ఎదుర్కోలు ఉత్సవం, శ్రీఉజ్జయిని మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 10న బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో చండీహోమం, రథోత్సవం, 11న గోల్కొండ జగదాంబ మహాకాళీ ఆలయంలో బోనాలు, శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 12, 13న సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 14న గోల్కొండ మహాకాళీ దేవాలయంలో బోనాలు, అంబర్‌పేట శ్రీమహాకాళీ దేవాలయంలో, 15 నుంచి 17వరకు శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం, అంబర్‌పేట శ్రీమహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 18న గోల్కొండ జగదాంబ మహాకాళీ ఆలయంలో బోనాలు చండీహోమం, పూర్ణాహుతి, ఉజ్జయినీ మహాకాళీ దేవాలయం, అంబర్‌పేట శ్రీమహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 19న లాల్‌దర్వాజా శ్రీసింహ వాహిని మహాకాళీ దేవాలయం, ఉప్పుగూడ శ్రీమహాకాళీ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయం హరిబౌలి శ్రీఅక్కన్న మాదన్న దేవాలయం, శాలిబండ, మిరాలంమండి శ్రీమహంకాళేశ్వర దేవాలయం, గౌలిపుర శ్రీమహంకాళీ దేవాలయం, శ్రీభారత మాత కోట మైసమ్మ దేవాలయం, హైదరాబాద్, మురాద్‌మహల్ శ్రీనల్ల పోచమ్మ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయం, సుల్తాన్ షాహీ శ్రీజగదంబ దేవాలయం, రాక్షసబండ శ్రీబంగారు మైసమ్మ దేవాలయం, సిబిఐ క్వార్టర్స్‌లోని శ్రీఎల్లపోచమ్మ దేవాలయం, అలియాబాద్ శ్రీదర్బార్ మైసమ్మ దేవాలయం, అలీజా కోట్ల శ్రీమహాకాళీ దేవాలయాలలో కలశ స్థాపన కుంకుమార్చన, శ్రీఉజ్జయినీ మహాకాళీదేవాలయం, అంబర్‌పేట శ్రీమహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 21న అమ్మవారికి పుష్ప స్వాగతం, 22న శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో రంగం (భవిష్యవాణి) అంబారీ ఊరేగింపు, మహాహారతి, అంబర్‌పేట్, కార్వాన్, ఘటోత్సవం, హోమం, 23న అంబర్‌పేట, సబ్జీమండీ నటరాజ్‌నగర్, కార్వాన్‌లో ఘటోత్సవం, ఊరేగింపు కార్యక్రమాలు, 24న లాల్ దర్వాజ ఉప్పుగూడ, హరిబౌలి, శాలిబండ, మిర్యాలమండి, గౌలిపుర, హైదరాబాద్, మురాద్‌మహల్, సుల్తాన్ షాహీ రాక్షసబండ, సిబిఐ క్వార్టర్స్, అలియాబాద్, అలీజాకోట్ల, అంబర్‌పేట, కార్వాన్, దేవాలయాల్లో శాఖాంబరీ అలంకరణ, దర్శనం, ఉత్సవం హోమం, 25న గోల్కొండ, అంబర్‌పేట, కార్వాన్, ముస్లింగంజ్, దేవాలయాల్లో బోనాలు, ఘటోత్సవం, హోమం, ఘట స్థాపన, 26న సబ్జీమండి, నటరాజ్ నగర్, అంబర్‌పేట, మిర్యాలమండి, ఉప్పుగూడలోని దేవాలయాల్లో హోమం, ఘటోత్సవం, శాంతి కళ్యాణం, 27న కార్వాన్, అంబర్‌పేట, ముస్లింగంజ్, సబ్జీమండీ, నరాజ్ నగర్, గోల్కొండ లాల్ దర్వాజా హరిబౌలిలోని దేవా యాల్లో అభిషేకం, మైలబోనం, ఊరేగింపు, ఘటోత్సవం, కళ్యాణం, 28న మరాద్‌మహాల్, హరి బౌలి, ముస్లింగంజ్ బ్రిడ్జి, సబ్జీమండీ, నటరాజ్‌నగర్, చిలకలగూడ, ఉప్పుగూడ, మిర్యాలంమండీ, గౌలిపుర, సుల్తాన్‌షాహీ, హరిబౌలి, రామ్భక్షబండ, అలియాబాద్, సీబీ ఐ క్వార్టర్స్‌లోని దేవాలయాల్లో బోనాలు, శాంతికళ్యాణం, రంగం రథయాత్ర అభిషేకం అంబారీ ఊరేగింపు తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు, 29న హరిబౌలి, చిలకల గూడ, ఉప్పుగూడ, లాల్ దర్వాజా, మిర్యాలంమండీ హైదరాబాద్ సుల్తాన్‌షాహీ, ముస్లింగంజ్ బ్రిడ్జి, అంబర్‌పేటలలో రంగం అంబారీ ఊరేగింపు సామూహిక ఊరేగింపు, 30న లాల్ దర్వాజ, ఉప్పుగూడ, హరిబౌలి. మిర్యాలం మండి, గౌలిపుర, మురాద్‌మహల్, రామ్‌బక్షబండ, సుల్తాన్‌షాహీ, సిబిఐ క్వార్టర్స్, అలియాబాద్ అలీజాకోట్లలోని దేవాలయాల్లో అమ్మవారి పూజ, ఆగస్టు 1న గోల్కొండ శ్రీ మహాకాళీ దేవాలయంలో బోనాలు 4న గోల్కొండ శ్రీజగదాంబ మహాకాళీ దేవాలయంలో బోనాలు,కుంభహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్కృతి, సంప్రదాయాలను రాష్ట్ర, దేశవ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలను నిర్వహించాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, తాను, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులు, స్థానిక దేవాలయాల కమిటీలను భాగస్వామ్యం చేసుకుంటూ బోనాల ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారం మాత్రం తప్పనిసరిగా అవసరమని అన్నారు.

శాంతి భద్రతలను కాపాడుతూ బోనాల జాతర ను విజయ వంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ఎమ్మెల్యే దానం నాగేందర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ,అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, వివిధ దేవాలయాల కమిటీల సభ్యులు, దేవాదాయ శాఖ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా, కిషన్‌రెడ్డి, రాజాసింగ్ తదితరులపై కేసు ఉపసంహరణ

**పార్లమెంట్ ఎన్నికల ప్రచారం..**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గత మే నెల ఒకటవ తేదీన పాతబస్తీలో జరిగిన రోడ్ షోలో కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు నేతలపై ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని మొగల్‌పురా పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసును సిటీ పోలీసులు ఉపసంహరించుకున్నారు. ఇది ఉద్దేశపూర్వ కంగా ఉల్లంఘించినది కాదని తేలడంతో కేసును ఉపసంహరించుకున్నట్లు పోలీసులు తెలిపారు. మే ఒకటవ తేదీన హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలత మద్దతుగా కేంద్ర మంత్రి అమిత్ షా సహా మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్ తదితరులు రోడ్ షోలో పాల్గొన్నారు. ఆ సమయంలో అక్కడ కొం దరు చిన్నారుల చేతిలో కమలం పువ్వుతో పాటు బీజేపీకి అనుకూలంగా ప్లకార్డులు ఉన్నాయి. ఇది ఎన్నికల నిబంధన ఉల్లంఘన కింద వస్తుందని కాంగ్రెస్ నాయ కుడు నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఈసీ సిటీ పోలీసు అధికారులను కేసు నమో దు చేయాలని ఆదేశించింది. ఈసీ ఆదేశా మేరకు మొగల్‌పురా పోలీసులు అమిత్ షా, కిషన్ రెడ్డి, రాజా సింగ్, మాధవిలత, యమన్ సింగ్ తదితరులపై ఐపిసి 188 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అయితే దీని పై విచారించిన పోలీసులు ఎన్నికల ఉల్లంఘన ఉద్దేశ పూర్వకంగా జరగలేదని తేలడంతో కేసును కొట్టివేశారు.

## కవితపై సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై రేపు విచారణ

**లిక్కర్ స్కాం**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎంఎల్సీ కవితపై సిబిఐ దాఖలు చేసిన ఛార్జీషీట్‌పై సోమవారం సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) విచారణ చేబట్టనుంది. లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై జూన్ ఏడవ తేదీన సిబిఐ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. ఇదే అంశంపై శనివారం నాడు కోర్టులో విచారణ జరిగింది. దర్యాప్తులో అనేక విషయాలు వెలుగు చూసు_న్నాయని ఈ సందర్భంగా సిబిఐ న్యాయవాది తెలిపారు. ఇందులో కవిత పాత్రకు సంబంధించి అనేక ఆధారాలు సిబిఐ సేకరించిందని ఆయన తెలిపారు. సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై సోమవారం విచారణ జరగనుండగా దీనిపై కవిత తరపు న్యాయవాదులకు కోర్టు తరఫున సమాచారం అందించారు.

## కొనసాగుతున్న ఇఎపి సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

**ప్రారంభమైన సర్టిఫికేట్ వెరిఫికేషన్**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2024లో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ కొనసాగుతోంది. ఈ నెల 4 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 80 వేల మంది విద్యార్థులు ఫీజు చెల్లించి కౌన్సెలింగ్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు. శనివారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. మొదటిరోజు 23,450 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. ఈ నెల 13 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది. రేపటి(సోమవారం జులై8) నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. ఈ నెల 19న మొదటి విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలో ఎన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకి గుర్తింపు ఇచ్చారు.. ఎన్ని సీట్లు అందుబాటులో ఉండనున్నాయి అనే విషయాలను రేపు ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెల 12 వరకు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 13 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. ఈ నెల 8 నుంచి 15 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశమిచ్చారు.

## నిమ్స్ అదనపు ప్రొఫెసర్ ప్రాచీకార్ ఆత్మహత్య


ప్రాచీకార్ (ఫైల్)

**హైదరాబాద్ (బేగంపేట) జులై 6, ప్రభాతవార్త:** నిమ్స్ ఆస్పత్రిలో ఎనస్తీషియా విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న అదనపు ప్రొఫెసర్ ప్రాచీకార్(46) తన ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బేగంపేట బ్రాహ్మణవాడి సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో ఆమె ఆత్మ హత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. బ్రాహ్మణవాడీ సమీపంలోని లేక్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో అడిషనల్ ప్రొఫెసర్ ప్రాచీకార్, దీపక్ దంపతులు నివసిస్తున్నారు. వీరికి కుమారుడు (16) ఉన్నారు. వీరిద్దరూ వైద్యులే. ప్రాచీకర్ నిమ్స్‌లో ఎనస్తీషియా విభాగంలో అడిషినల్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తుండగా ఆమె భర్త దీపక్ బంజారా హిల్స్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేస్తున్నారు. మే 26న బ్రాహ్మణవాడీ నుంచి మూసాపేటలో రెయిన్‌బో విస్టాస్‌లో కొనుగోలు చేసిన అపార్ట్‌మెంట్‌లోకి వీరు మారారు. భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు జరుగుతుండటంతో తీవ్రమనస్తాపానికి గురైన ప్రాచీకర్ శుక్రవారం నిమ్స్‌కు విధులకు హాజరయ్యారు. అక్కడి నుంచి రాత్రి గం 7లకు బ్రాహ్మణవాడిలోని ఫ్లాట్‌కు చేరుకున్నారు. ఆమెకు ఫోన్ చేసినా సమాధానం రాకపోవడంతో అనుమానంతో ఫ్లాట్‌కు వచ్చి చూసాడన్నారు. అయితే తలుపు లోపలి నుంచి వేసి ఉండటంతో తలుపులు పగులగొట్టి చూడగా ఆమె ఎనస్తీషియా డ్రగ్ మోతాదుకు మించి తీసుకుని స్పృహ కోల్పోయినట్లు గుర్తించారు. రాత్రి గం 10లకు నిమ్స్ ఆస్పత్రికి తరలించగా గం 10.40నిలకు ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారన్నారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఆమె ఆత్మహత్య పరిస్థితులపై దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై జయచందర్ తెలిపారు.

## 13 అసెంబ్లీ సీట్లకు 10న ఉపఎన్నికలు

**13న ఓట్ల లెక్కింపు**

**న్యూఢిల్లీ, జులై 6:** సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన పోటాపోటీ తర్వాత ఇపుడు మళ్లీ బిజెపి, ఇండియా కూటమి ఢీఅంటే ఢీ అనేస్థితిలో ఉప ఎన్నికలు వస్తున్నాయి. ఏడు రాష్ట్రాలపరిధిలో 13 అసెంబ్లీస్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈనెల పదవ తేదీ వీటికి సంబంధించి ఎన్నికలు జరుగుతాయని చెపుతున్నారు. బీహార్‌లో రూపౌలి, పశ్చిమబెంగాల్‌లో రాయ్‌గంజ్, రానాఘాట్ దక్షిణ్, బాగ్డా, మాణిక్‌తలా స్థానాలతోపాటు తమిళ నాడులో విక్రవండి, మధ్య ప్రదేశ్‌లోని అమర్‌వారా, ఉత్తరాఖండ్‌లోని బద్రీ నాథ్, మంగళూరు, పంజాంబ్‌లో జలంధర్‌వెస్ట్, డేరా స్థానాలు, హిమాచల ప్రదేశ్‌లోని హమీర్‌పూర్, నాలాఘర్‌లకు ఎన్నికలు జరగనున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు చనిపోవడం, మరికొందరు రాజీనామా చేయడంవల్ల ఈ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఓట్లలెక్కింపు ఈనెల 13వ తేదీనే జరుగు తుందని ఎన్నికల సంఘం ప్రకటించింది.



## దేశ సమగ్రతకు గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది

**మాజీ మంత్రి శంకర్‌రావు**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** దేశ సమగ్రత కోసం గాంధీకుటుంబం త్యాగాలు చేసిందని మాజీ మంత్రి శంకర్‌రావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కుల మతాలు, భాషతో సంబంధం లేకుండా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర రాహుల్‌గాంధీ చేశారన్నారు. రేవంత్‌రెడ్డి పిసిసి బాధ్యతలు తీసుకుని మూడు సంవత్సరాలు పూర్తవుతుందన్నారు.

## హీరో రాజ్‌తరుణ్‌పై ఆరోపణలకు ఆధారాలు చూపాలి

**లావణ్యకు నోటీసులిచ్చిన నార్సింగి పోలీసులు**

**హైదరాబాద్ (నార్సింగి), జులై 6, ప్రభాతవార్త :** హీరో రాజ్‌తరుణ్‌పై తనను మోసం చేశాడని ఆరోపిస్తూ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయన ప్రియురాలు లావణ్యకు శనివారం పోలీసులు ట్విస్ట్ ఇచ్చారు. మీరు చేసిన ఫిర్యాదుకు సరైన ఆధారాలు ఇవ్వాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం లావణ్య హీరో రాజ్‌తరుణ్ తనను 11 యేళ్ల నుంచి పెళ్లి చేసుకుంటానని శారీరకంగా వాడుకున్నాడని, ఇప్పుడు మరో యువతితో తిరుగుతూ నన్ను దూరం పెడుతున్నాడని, నన్ను మోసం చేసిన అతడిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు పూర్వా పరాలు చదివిన పోలీసులు సరైన ఆధారాలు చూపితేనే మీరిచ్చిన ఫిర్యాదుపై కేసు పెట్టి దర్యాప్తు చేస్తామని, ఆధారాలు ఇవ్వకపోతే కోర్టు అనుమతితో కేసును సీజ్ చేస్తామని పోలీసులు స్పష్టం చేసినట్లు తెలిసింది.

## సినిమా అవకాశాలు లేక ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ స్వప్నవర్మ ఆత్మహత్య

**హైదరాబాద్ (గచ్చి బౌలి), జులై 6, ప్రభాతవార్త:** తెలు గు సినీ రంగంలో సరైన అవకాశాలు లేక తీవ్రఒత్తిడికి గురైన ఓ యువ మహిళా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆత్మహత్యకు పాల్ప డడం టాలివుడ్‌లో విషాదాన్ని నింపింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. రాజమం డ్రికి చెందిన స్వప్నవర్మ(33) గత మూడు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చింది. టాలీ వుడ్ ఇండస్ట్రీలో సినిమా ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్‌గా పని చేస్తుంది. గత సంవత్సర కాలంగా స్వప్నవర్మ మాదాపూర్‌లోని కావూరి హిల్స్ తీగల హౌజ్ అపార్టుమెంటు ప్లాట్‌నెంబరు 101లో ఒంటరిగా నివాసం ఉంటుంది. గతంలో పలు సినిమాలకు ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన స్వప్నవర్మకు గత ఆరు నెలలుగా అవకాశాలు లేక ఇంట్లో ఖాళీగా ఉంటుంది. అవకాశాలు రాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన స్వప్నవర్మ రెండు రోజుల క్రితం తాను నివాసం ఉంటున్న ప్లాట్‌లో సీలింగ్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎవ్వరూ గమనించక పోవడంతో స్వప్నవర్మ మృతదేహం కుళ్లిపోయి శనివారం చుట్టు ప్రక్కల వారికి దుర్వాసన వచ్చింది. దీంతో స్థానికులు మాదాపూర్ పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ప్లాట్ తలుపులు బద్దలు కొట్టారు. అప్పటికే డీకంపోజ్ అయిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సికిందరాబాద్-గోవా మధ్య కొత్త బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్

**ప్రధాని, రైల్వే మంత్రికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధన్యవాదాలు**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లి ప్రయాణి కులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడ గామా(గోవా) వెళ్లేందుకు కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించనుంది. ఇప్పటి వరకు వారానికి ఒక రైలు 10 కోచ్‌లతో సికింద్రాబాద్ నుంచి బయలుదేరి గుంతకల్‌కు చేరుకుని అక్కడ తిరుపతి నుంచి గోవాకు వెళ్లే మరో 10 కోచ్‌లతో కలిపి ఒక నూతన రైలుగా మారి గోవాకు ప్రయాణం సాగించేది.

ఇది కాకుండా కాచిగూడ-యలహంక మధ్యన వారానికి 4 రోజులు ప్రయాణం సాగించే రైలుకు గోవాకు వెళ్లే నాలుగు కోచ్‌లను కలిపేవారు. ఈ నాలుగు కోచ్‌లను తిరిగి గుంతకల్ వద్ద షాలిమార్-గోవా మధ్యన తిరిగే రైలుకు కలిపి ప్రయాణం సాగించేవారు. ఇలా సికింద్రాబాద్-గోవా మధ్య రైళ్లన్నీ 100 శాతం ఆక్యుపెన్సీ వెళ్లడం, చాలా మంది సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మార్చి 16వ తేదీన రాశారు. ఆ తరువాత ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఈ ప్రతిపాదన పక్కన పెట్టాల్సి వచ్చింది. మరోసారి కేంద్రంలో మోడి సర్కారు రావడం, ఇటీవల కిషన్‌రెడ్డి ఈ అంశంపై ప్రస్తావించడంతో సానుకూలంగా స్పందన వచ్చింది. దీంతో సికింద్రాబాద్-గోవా మధ్య బై వీక్లీ రైలును ప్రారంభిస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. ఈ బై వీక్లీ రైలు బుధ, శుక్రవారాలలో సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుంది. వాస్కోడగామ నుంచి గురువారం, శనివారం తిరిగి ప్రయాణం అవుతుంది. సికింద్రాబాద్, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్‌సిటీ, డోన్, గుంతకల్, భళ్లారి, హోస్పేట, క్పొల్, గడగ్, హుబ్బళ్లీ, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్‌లలో ఆగుతూ వాస్కోడగామాకు చేరుకుటుంది.

## దోస్త్-2024 మూడో విడతలో 73,662 మందికి సీట్ల కేటాయింపు

**11 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి**

**15 నుంచి క్లాసులు**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 11 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్-2024లో ఈ నెల 16 నుంచి 18 వరకు ఇంట్రా కాలేజెస్ యొక్క వెబ్ ఎంపికకి అవకాశం కల్పించారు. ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన కాలేజీలో సీటు రిజర్వు చేసుకున్న విద్యార్థులకి మాత్రమే ఇంట్రా కాలేజెస్ ఫేజ్‌కి అవకాశం ఉంటుంది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును శనివారం చేపట్టారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 66,976 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొదటి, రెండు, మూడో విడతలో దరఖాస్తు చేసుకున్న వారిలో కలపి 80,312 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 73,662 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 6650 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 56,731 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 16,931 మందికి రెండో విడతలో సీట్ల కేటాయింపు చేశారు. మూడో విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 26,552 మందికి కేటాయించారు. లైఫ్ సైన్సెస్ 14,789 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 14,289 మంది ఉన్నారు. ఆర్ట్స్‌లో 11,306 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు ఉన్నాయి. మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి నేటి(ఆదివారం జులై 7) నుంచి 11 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. మూడో విడతలో రిజిస్ట్రేషన్లు ఇప్పటికే సీట్లు పొంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారు జులై 8 నుంచి 12 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు. మొదటి సెమిస్టర్ క్లాసులు జులై 15 నుంచి ప్రారంభించనున్నారు.

## తిరుమలలో అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశించాలి

**శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**

**తిరుమల పవిత్రతను కాపాడాలి**

**ఎపి సిఎం చంద్రబాబునాయుడుకు ఎంపి డా.లక్ష్మణ్ లేఖ**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై విచారణకు ఆదేశించడంతో పాటు శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకరాయలు కల్పిస్తూ, తిరుమల పవిత్రతను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడిను బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు ఎంపి డా.లక్ష్మణ్ లేఖ రాశారు. మీ పాలనలో ఏపి సుభిక్షంగా, అభి వృద్ధి పథంపై అగ్రపథాన పయనించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు ఆరాధ్యులు అన్నారు. దేశ విదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు శ్రీవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పవిత్ర తిరుమలకు అవినీతి మకిలి అంటుకుంది. భక్తుల సౌకర్యాలు మృగ్యమయ్యాయి. అన్యమతాల ఉనికితో సనాతన ధర్మానికి విఘాతం వాటిల్లింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, తిరుమల ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు కింద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గత కొంత కాలంగా వరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. టిటిడి అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించి బాధ్యుతలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అర్హతలను భట్టి కాకుండా కాకుండా సొంత మనుషులతో టిటిడిని నింపారు. ఇందులో అన్యమతస్థులు కూడా ఉండటం దారుణం. టిటిడిని ప్రక్షాళన చేసి అన్యమతస్థులను వెంటనే తొలగించి, అర్హతలను అనుసరించి హిందువులతో టిటిడి నియామకాలను చేపట్టాలన్నారు. శ్రీవాణి ట్రస్టుకు రూ.10వేల విరాళం ఇస్తే సామాన్య భక్తులకు కూడా విఐపి దర్శనం కల్పించేవారు, ఇలా భక్తుల నుంచి వసూలు చేసి డబ్బు ఏమైందని ప్రశ్నించారు. ఇది పక్కదారి పట్టిందా? సక్రమంగా వినియోగం జరిగిందా విచారణ జరిపించాలన్నారు.

అధికారంలో ఉన్నవాళ్లు తమకు కావాల్సిన వాళ్లకు టిటిడి కాంట్రాక్టులు కట్టబెట్టారని, కొనుగోళ్లలో కమిషన్లు నొక్కేశారు. ముఖ్యంగా అన్నదానానికి సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు వార్తలు వచ్చాయన్నారు. ఇందుకు ప్రతిఫలంగా టిటిడి పెద్దలకు భారీగానే చెల్లించుకున్నారని ఆరోపణలు వచ్చాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పక్కదారి పట్టిన సొమ్మును తిరిగి వసూలు చేయాలన్నారు. అన్య మతస్థులు శ్రీవారిని దర్శించుకుంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిన ఆనవాయితీ ఉండేది, గత ప్రభుత్వం దీనిని రద్దు చేసింది. దీనిని పునరుద్ధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పనులు, శ్రీవారి లడ్డూ నాణ్యత తదితర అన్ని అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. సనాతన ధర్మపరిరక్షణ కోసం తిరుమల పవిత్రతను కాపాడుతూ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకుని తిరుమల ఆధ్యాత్మిక క్షేత్ర పవిత్రతను కాపాడే దిశగా కార్యాచరణ చేపట్టాలని కోరారు.


## నీట్ యుజి-2024 కౌన్సెలింగ్ వాయిదా

**• కొత్త తేదీలు త్వరలో : కేంద్ర విద్యా శాఖ • నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ**

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** దేశంలో వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ-2024 కౌన్సెలింగ్‌ను వాయిదా వేశారు. శనివారం నుంచి ప్రారంభం కావల్సిన కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. కొత్త తేదిలను కేంద్ర విద్యా శాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది. నీట్ పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. నీట్-2024 ప్రశ్నా పత్రం లీకైనట్టు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. నీట్ పరీక్ష అక్రమాలపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని.. అలాగే ఈ శనివారం నుంచి ప్రారంభం కానున్న కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని సుప్రీంకోర్టును కోరగా కౌన్సెలింగ్ వాయిదాను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం.. కేసును ఈ నెల 8న విచారణ చేపట్టనుంది. మే 5న దేశ వ్యాప్తంగా నీట్-2024 యూజీ పరీక్షను నిర్వహించారు. పేపర్ లీక్ అయిందని.. అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. 67 మందికి మొదటి ర్యాంక్ రావడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడంతోపాటు ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్‌తో సుప్రీంకోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రేస్ మార్కులు కలిపిన వారికి గత నెల 23న పరీక్షను నిర్వహించి 30న ఫలితాలను వెల్లడించింది. లక్షలాది మంది విద్యార్థులు పరీక్షలు రాసిన నేపథ్యంలో పరీక్షను రద్దు చేస్తే నిజాయితీ కలిగిన లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతారని కేంద్రం సుప్రీంకోర్టుకి తెలిపింది. దీంతో పిటిషన్లపై తదుపరి విచారణను ఈ నెల 8కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు కౌన్సెలింగ్‌ను వాయిదా వేయడానికి అనుమతి ఇవ్వకపోయినా ఎన్‌టీఏ కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది.

దేవాదాయ-ధర్మాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం
శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము
అలంపూరు పట్టణము, జోగుళాంబ గద్వాల జిల్లా, తెలంగాణ. ఫోన్ నం.08502-241327
సీల్డ్ టెండర్లు & ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
లేఖ నం.5/EO/SJBBSGD/2024 తేది: 05.07.2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా ఇట్టి దేవస్థానమునకు సంబంధించి ఈ క్రింద తెలిపిన వివిధ టెండర్లు నిర్వహించబడును. సవరణ : తేది: 17.07.2024 బుధవారము నాడు నిర్వహించవలసిన ఈ టెండర్లను అనివార్య కారణముల వలన తేది: 19.07.2024 శుక్రవారమునాడు నిర్వహించడం జరుగుతుంది. సీల్డ్ టెండర్లు ప్రకటన: టెండరు వివరములు: 1. పూలమాలలు సరఫరా చేయుటకు & పూల అలంకరణలు చేయుటకు. 2. విద్యుత్ అలంకరణలు చేయుటకు. 3. కరపత్రములు, ఫ్లెక్సీలు, టికెట్ బుక్కులు ఆహ్వాన పత్రికలు మొ॥ ప్రింటింగ్ చేయుటకు. 4. వివిధ రకములైన స్టేషనర్స్ సామాగ్రి సరఫరా చేయుటకు. 5. లడ్డు, పులిహోర కవర్లు, క్యారీబ్యాగులు ప్రింటింగ్ చేసి సరఫరా చేయుటకు. 6. దేవస్థానము నందు అవుట్ సోర్సింగ్ పై పని చేయుటకు సెక్యూరిటీ సిబ్బంది మరియు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయుటకు శ్రీయుత జిల్లా కలెక్టర్ల ద్వారా అప్రూవ్ చేయుబడిన సెక్యూరిటీ ఏజెన్సీల ద్వారా సీల్డ్ టెండర్లు ఆహ్వానించనైనది. కాలపరిమితి : 1 సం॥ 01.10.2024 నుండి 30.09.2025 వరకు. షెడ్యూలు ధర రూ. 1,000-00 ఒక్కొక్కటికి. ఈ సీల్డ్ టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది: 13.07.2024 శనివారము సా.గం.5.00లోపు షెడ్యూలు ధర రూ.1,000/- చెల్లించి షెడ్యూళ్లు పొందగలరు. ఈ ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన : ఇట్టి దేవస్థానమునకు అవసరమైన కిరాణా సామాగ్రి తేది: 01.10.2024 నుండి 30.09.2025 వరకు సరఫరా చేయుటకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నిర్వహించబడును. ఈ టెండరులో పాల్గొనదలచిన వారు https://www.eprocurement.gov.in (or) https://tender.telangana.gov.in వెబ్‌సైట్ చూడగలరు. వేదిక :- శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము, అలంపూర్ గ్రా॥ & మం. జోగుళాంబ గద్వాల జిల్లా, సీల్డ్ టెండర్లు నిర్వహించు తేది: 19.07.2024 శుక్రవారము సమయము మ.2.00లకు. ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ఓపెన్ చేయుబడు తేది: 19.07.2024 శుక్రవారము మ.1.00లకు. షరతులు మరియు ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు కానీ (లేదా) సెల్ నం.9440454656ను కానీ, ఫోన్ నం. 08502-241327 కానీ సంప్రదించగలరు.
DIPR.No.1564-PP/CL/Advt/1/2024-25 తేది: 06.07.2024 సం/-. కార్యనిర్వహణాధికారి.

కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సైతం నీట్ పరీక్ష నిర్వహణపై.. జరిగిన అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చించాలని పట్టుబట్టాయి. అయితే కేసు సుప్రీంకోర్టులో ఉన్న నేపథ్యంలో గ్రేస్ మార్కులు ఇచ్చిన 1363 మంది విద్యార్థులకి తిరిగి పరీక్షను నిర్వహిస్తామని ఎన్‌టీఏ సుప్రీంకోర్టుకి తెలిపింది. వారికి జూన్ 16న పరీక్షను నిర్వహించి జూన్ 23 ఫలితాలను ప్రకటించారు. వారికి పరీక్షలను నిర్వహించిన అనంతరం తిరిగిఅందరికీ ర్యాంకులను మార్చుతూ ఎన్‌టీఏ ర్యాంకులను ప్రకటించింది. అయితే నీట్ యూజీ-2024 పరీక్షను మే5న నిర్వహించగా మే 4న ప్రశ్నాపత్రం కొందరు లీక్ చేసి తమ వారితో పరీక్షను రాయించినట్టు వెల్లడయింది. లీక్ చేసిన వారు ఒక్కొక్కరి దగ్గర



రూ. 30 లక్షల నుంచి రూ. 32 లక్షల వరకు డబ్బులు తీసుకొని వాటిని వేరేవారికి ఇచ్చినట్టు బీహార్ పోలీసుల విచారణలో తేలింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్‌లోఇప్పటికే కొందరినీ అరెస్టు చేశారు.నీట్-2024 నిర్వహణలో అవకతవకలు జరిగిన నేపథ్యంలో నీట్‌ను తిరిగి నిర్వహించాలని సుప్రీంకోర్టులో కేసుకొనసాగుతోంది. పరీక్షను నిర్వహించడంపై ఈనెల8నసుప్రీంకోర్టు విచారణ నిర్వహించనుంది. అంతకంటే ముందు ఈనెల 6నుంచి ప్రారంభంకానున్న నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని విద్యార్థులు కోరినప్పటికీ సుప్రీంకోర్టు అందుకుఅంగీకరించలేదు. దీంతో ఈ నెల8న జరిగే విచారణలో నీట్-2024 పరీక్ష తిరిగి నిర్వహిస్తారా? లేదా? అనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సమస్యల సుడిగుండంలో విద్యార్థులు

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే జూన్ 1 నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకి తరగతులు ప్రారంభమయ్యాయి. ఇక జూన్ 12 నుంచి రాష్ట్రంలోని పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం 20 శాతానికి మించి రక్షిత త్రాగునీరు అందుబాటులో లేని పాఠశాలలున్నాయి. ఇక మరుగుదొడ్లు లేని పాఠశాలలు కూడా రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలోని 28,606 ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో సుమారు 25,26,907 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఇక 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో సుమారు 31లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కాగా జూన్ 12నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. డిగ్రీ కాలేజీలు, యూనివర్శిటీలు కూడా ప్రారంభమయ్యాయి.అయితే విద్యా సంవత్సరం ప్రారంభంకాగానే విద్యాసంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు,స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా చూశాము.ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేశాయి. దీంతో చేసేది లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులో కొంత మేరకు చెల్లించి మిగిలిన ఫీజు తరువాత చెల్లిస్తామని బ్రతిమిలాడుకుంటే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను కాలేజీలకు అనుమతిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన యాజమాన్యాలైతే ఏకంగా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశాయి. విద్యార్థులయినా ఫీజులు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వంనుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినాచేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే వారి సంపాదనలో 90శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది. హైదరాబాద్‌లోని ప్రైవేటుపాఠశాలల్లో ఫీజులు దేశ రాజధాని ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజామాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే ఫీజులు పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టం ప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు



వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరి మితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడుసార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపా దనలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలే దు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫీజు నియంత్ర ణపై ఇప్పటివరకు ఎలాంటినిర్ణయం తీసుకోలేదు.దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటైన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతిఏడాది కనీసం 10శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూ నే ఉన్నారు. ఈ ఏడాది 2024-25విద్యాసంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంత వసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీలేవు. కానీ ట్యూషన్ ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ. 1940.ద్వితీయ సంవత్సరం వారికి రూ. 1980 వసూలు చేయాలని మాత్రం ఉత్తర్వులున్నాయి.వాటికితోడు ప్రతిఏడాది ఈఫీజును 10 శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు 10 శాతం పెంపును ఇంటర్ బోర్డు అమలు చేయలేదు. ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.30,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. ఇక కార్పొరేట్ కాలేజీలు అయితే రెసిడెన్షియల్ పేరుతో రూ.2లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని కాలేజీలు ఏసీ పేరుతో రూ. 5లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటుస్కూల్స్ అన్నికలిపి సుమారు 40వేల వరకు ఉంటాయి. వాటిలో 62 లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీల్లో కలిపి సుమారు 9.60లక్షల మంది వరకు ఉంటారు. రాష్ట్రంలోమొత్తంగా 1వ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్,మెడికల్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల విద్యార్థులు సుమారు 85 లక్షల నుంచి 90 లక్షల మంది వరకు ఉంటారు. దేశంలోని వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నీట్-2024ను మే 5న నిర్వహించారు.ఈ పరీక్షకి దేశంలో సుమారు 24 లక్షల మంది హాజరయ్యారు.పరీక్షల ఫలితాలను జూన్ 4న ప్రకటించారు.అందులో 99.99పర్సంటైల్ మార్కులతో 67మందికి ఆలిండియా మొదటి ర్యాంక్‌వచ్చింది.దీంతో పేపర్ లీకైందంటూవిద్యార్థులు కోర్టును ఆశ్రయించారు.అలాగే 67మందిలో ఒకేసెంటర్‌లో పరీక్షను రాసిన 8మంది విద్యార్థులకి కూడా 99.99 పర్సంటైల్ మార్కులు వచ్చాయని వాటిలో అనుమానం ఉందని పేర్కొన్నారు.పరీక్షను నిర్వహించిన నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సమాధానం ఇచ్చుకోవల్సివచ్చింది. కొన్నిపరీక్ష కేంద్రాల్లో ప్రశ్నాపత్రం ఇవ్వడానికి ఆలస్యమైందని దాంతోవారికి గ్రేస్ మార్కులను ఇచ్చామని ఎన్‌టీఏ ప్రకటించింది.అలా గ్రేస్‌మార్కులుఇచ్చిన 720మార్కులకి గానూ715వచ్చే అవకాశంలేదని విద్యార్థులు చెబుతున్నారు.అయినప్పటికీ 715 మార్కులు వచ్చినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.పేపర్‌లీకైందని పరీక్షను తిరిగి నిర్వహించాలని దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ●

# మళ్లీ 'హోదా' రొద!

బీహార్

ఎన్నికల ముందు రాజకీయం వేరు. అయిన తర్వాత రాజకీయ వేరు. బీహార్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలంటూ జనతాదళ్(యు)జాతీయ కార్యవర్గం తాజాగాచేసిన డిమాండ్ ఎన్నికల అనంతర రాజకీయంలో భాగమే. నిజానికి బీహార్ ఎప్పటి నుంచో ప్రత్యేకహోదా కోసం డిమాండ్ చేస్తోంది. గతంలో అసెంబ్లీలో కూడా తీర్మానం ఆమోదించారు. అటువంటిదే ప్రత్యేక హోదాడిమాండ్ నవ్యాంధ్రనుంచి కూడా రావడంతో మొత్తం అన్ని డిమాండ్లను కేంద్రం పక్కన పెట్టింది.17వ లోక్‌సభలో కేంద్రం ఈ డిమాండ్లపైస్పష్టమైన సమాధానమే ఇచ్చిందికూడా.ప్రత్యేక హోదా అనేది ఒక ముగిసిన అధ్యాయమనీ, ఏ రాష్ట్రానికి కూడా ఇక ప్రత్యేకహోదా ఇచ్చే అవకాశం లేదనీ తెలియచేసింది.దానికి బదులుగా అవసరమైతే ప్రత్యేకప్యాకేజీ ఇస్తామని చెప్పింది. ప్రత్యేకహోదా కింద ఏ రాష్ట్రానికైనా చాలారకాల అదనపు సౌకర్యాలు,రాయితీలే లభిస్తాయి గనుక దానికోసమే ఎక్కువ డిమాండ్లువచ్చేవి. ఆంధ్ర-తెలంగాణ విభజన తర్వాత గత పదేళ్లుగా ఏపి కూడా పలుమార్లు ప్రత్యేకహోదా కోసం డిమాండ్‌చేసింది. కానీ కేంద్రం అంగీకరించకపోవడంతో ఆ డిమాండ్ చాలావరకు తెరమరుగైనట్లే కనిపించింది.అయితే18వ లోక్‌సభలో ఫలితాలు బిజెపి కంటె దాని మిత్రపక్షాలకు ఎక్కువ ఆశాజనకం కావడంతో కొత్తకొత్త డిమాండ్లు మళ్లీ తెరపైకి రావడం ఆరంభించాయి.జెడియు అధినేత అయిన నితీష్‌కుమార్ అలవాటుగా అనేక పార్టీలు మార్చినా, ఈసారి బిజెపికి ఇచ్చిన మద్దతును శాశ్వతంగా కొనసాగిస్తామని ప్రకటించడంతో ఆపార్టీపై బిజెపి అధికంగా ఆధారపడింది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో జెడియుకు వచ్చిన సీట్లు పన్నెండు మాత్రమే. బిజెపి మరో మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి 16సీట్లున్నాయి. జనసేనకు ఉన్న నాలుగుసీట్లతో కలిపి ఏపి నుంచి బిజెపికి 20సీట్ల మద్దతు లభిస్తోంది.అందువల్ల బీహార్‌లో జెడియు,ఏపిలో టిడిపి, జనసేనల మద్దతు బిజెపికి చాలా అవసరమైంది.ఎన్డీయెలోని ఈ రెండు భాగస్వామ్యపక్షాల మద్దతుతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సీట్ల బలాన్ని బిజెపి సాధించగలిగింది.తమ మద్దతుతో బిజెపికేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది గనుక, రాష్ట్రంలో తమ

ఎ.వి.వి ప్రసాద్

పార్టీకి లబ్ధి చేకూరేట్లుగా జెడియు వెంటనే ప్రత్యేకహోదా డిమాండ్‌చేసింది.ఇప్పుడు ఈ డిమాండ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఏదో ఒక ప్రకటన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.టిడిపి అధినేత, ఏపి సిఎం చంద్రబాబు కూడా తాము ఇస్తున్నమద్దతుకు ప్రతిఫలంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్ చేయడంతో కేంద్రంలోని ఎన్డీయె ప్రభుత్వానికి ఇది మరో గడ్డుసమస్యలా మారింది. సంకీర్ణ ప్రభుత్వంలో జెడియుకు రెండు



నితీష్‌కుమార్

మంత్రి పదవులు లభించాయి.అయితే అవి సరిపోవనీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఇవ్వాలనీ గత శనివారం (జూన్,29) జెడియు జాతీయ కార్యవర్గం డిమాండ్ చేసిన తర్వాత రాష్ట్రంలోని మరి కొన్నిపార్టీల నుంచి కూడా అదే డిమాండ్ వినిపించింది.కేంద్రప్రభుత్వంలో పార్టీ భాగస్వామ్యం నేపథ్యంలో తమపార్టీ బాధ్యతతోపాటు ప్రజల అంచనాలు కూడా బాగా పెరిగిపోయాయనీ, ఏ కారణంగానైనా ప్రత్యేక హోదా ఇవ్వలేకపోతే ప్రత్యేక ప్యాకేజీ అయినా ఇవ్వాలనీ జెడియు డిమాండ్ చేస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ గత యేడాది బీహార్ కేబినెట్ తీర్మానాన్ని ఆమోదించింది.అయితేమోడీ ప్రభుత్వానికి జెడియు మద్దతు చాలా అవసరం గనుక ప్రత్యేకహోదా డిమాండ్‌ను పునఃపరిశీలించగలదనే అభిప్రాయం వినిపిస్తోంది. బీహార్‌కు ప్రత్యేకహోదాఇస్తే ఏపికి కూడా ఇవ్వవలసి ఉంటుంది. రెండురాష్ట్రాలకు ఒకేసారి ఇస్తే మరికొన్ని రాష్ట్రాల నుంచి కూడా అటువంటి డిమాండ్లు రావొచ్చు.అది మరింత తలనొప్పికలిగించే విషయం గనుక కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేయడం వెనుక జెడియు ఎంత చిత్తశుద్ధితో ఉన్నదనే అంశంకూడా వినిపిస్తోంది.టిడిపి ఇప్పుడు బలమైన పార్టీగా అవతరించింది గనుక ఆ పార్టీఏపికి ప్రత్యేక హోదా కోరడానికి ముందుగా బీహార్ నుంచి డిమాండ్‌వస్తే దానిని కేంద్రం తిరస్కరించగానే టిడిపి డిమాండ్ చేయడం మానేస్తుందనీ, ఆవిధంగా టిడిపికి కూడా సమాధానం చెప్పినట్లవుతుందనీ బిజెపి భావిస్తోంది. అయితే గత గురువారం (4,జులై) చంద్రబాబు ప్రధాని మోడీని ఢిల్లీలో కలిసి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని అనడంతో వ్యవహారం కొత్తమలుపు తిరిగినట్లుగా కనిపిస్తోంది.నిజానికి తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అటు జెడియు, ఇటు బిజెపి కూడా బీహార్‌లో ఎక్కువే నష్టపోయాయి. 2019నాటి ఎన్నికలకంటె కూడా చాలా తక్కువ ఫలితాలు వచ్చాయి.గతఎన్నికల్లో బిజెపి17సీట్లలో విజయం సాధించగా, ఈ దఫా 12 సీట్లకే పరిమితమైంది. 2014లో బిజెపి 22 ఎంపి సీట్లు గెలుపొందడం గమనించవలసిన అంశం. అదే విధంగా జెడియు 2019లో 16 సీట్లు గెలుపొందగా, తాజాగా 12సీట్లు మాత్రమే సాధించగలిగింది.మరో మిత్రపక్షం 'లోక్ జనశక్తి' పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్)పోటీచేసిన 5 సీట్లలో విజయంసాధించింది.దానితో రాష్ట్రంనుంచిఎన్డీయె ఖాతాలోకి మొత్తం 30సీట్లు చేరాయి.విపక్ష ఇండియా కూటమిలోని ఆర్జేడికి 4,కాంగ్రెస్-3, సిపిఐ ఎంఎల్‌కు 4సీట్లు వచ్చాయి.ఇవి ఎన్డీయె కంటె చాలా తక్కువే అయినా కాంగ్రెస్, ఆర్జేడి కలిస్తే అది బలమైన కూటమిగానే ఏర్పడుతుంది. వాటిలో ఆర్‌జెడి కూడా ఇప్పటికే బీహార్‌కు ప్రత్యేకహోదాను డిమాండ్ చేసింది. అధికార, విపక్ష సభ్యులు ఒకే డిమాండ్ చేయడంతో కేంద్రం ఇక దిగిరాక తప్పదనే అనుకుంటున్నారు. వచ్చే సంవత్సరం బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో, హోదా డిమాండ్ రాబోయే రోజుల్లో కీలకం కాగలదనే భావిస్తున్నారు. ఇటువంటి ఎత్తుగడలు నితీష్‌కు కొన్ని దశాబ్దాలుగా అలవాటేననీ, కేంద్రంలో బలహీనంగా ఉన్న బిజెపి ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో చూడాలనీ పరిశీలకులు భావిస్తున్నారు. ●

# సంస్కరణలవాదికే ఇరాన్ పట్టం

ఇరాన్

ఆంక్షలతో సతమతం అవుతున్న మధ్యప్రాచ్య దేశం ఇరాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అగ్రరాజ్యాలకు ఆసక్తిని రేకెత్తించాయి. ఏడుదేశాలతో సరిహద్దులు కలిగిఉన్న ఆసియా దేశం ఇరాన్‌లో సంస్కరణల వాదిగా ముద్రపడిన మసౌద్ పెజెష్కియాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో తొలివిడత ఓటింగ్ శాతం తగ్గినప్పటికీ రెండో విడత జరిగిన ఎన్నికల్లో పెజెష్కియాన్‌కు 54శాతం ఓట్లు లభించాయి. ప్రత్యర్థిగా నిలిచిన సాంప్రదాయవాది సయీద్‌జలీలీపై విజయం సాధించారు. మొత్తం మూడుకోట్ల ఓట్లు పోల్ కాగా డాక్టర్ పెజెష్కియాన్‌కు అనుకూలంగా 53.3శాతం ఓట్లు వస్తే జలీలీకి 44.3శాతం ఓట్లు లభించాయి. దీనితో హృద్రోగ నిపుణుడు పెజెష్కియాన్ ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే గత నెల 28న జరిగిన తొలి విడతఎన్నికల్లో కేవలం 40శాతం పోలింగ్ మాత్రమే నమోదుకాగా ఏఅభ్యర్థికి సైతం మెజార్టీ రాలేదు. ఇరాన్‌లో మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మేనెలలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అకాలమరణం పాలవడంతో ఈ ఎన్నికలు అనివార్యం అయ్యాయి. సంస్కరణల వాదిగా ముద్రపడిన పెజెష్కియాన్ ఇరాన్‌లో మోరల్ పోలీసింగ్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. దీనికితోడు ఇరాన్‌పై అగ్రరాజ్యాల ఆంక్షలు పెరిగిపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. ఆర్థికవృద్ధి క్షీణించింది. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. ఇరాన్ కరెన్సీ గణనీయంగా పతనం చెందింది. ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చే ప్రణాళికలు అమలుకు రాకపోతుండటంతో ఇరాన్ యువత సాంప్రదాయ వాదులకు చెక్‌పెట్టారు. ఆంక్షలతో ఏకాకిగా మారుతున్న ఇరాన్‌ను మళ్లీ ప్రపంచంతో కలుపుతానని ఎన్నికల్లో ప్రచారంచేసిన పెజెష్కియాన్‌కు భారీస్థాయిలోనే మద్దతు లభించిందని చెప్పాలి. పాశ్చాత్యదేశాలు ప్రకటించిన ఆంక్షలు సడలిస్తే తన అణుకార్యక్రమం అదుపులో ఉంచడానికి అంగీకరిస్తూ 2015లో ఇరాన్‌చేసుకున్న అణు ఒప్పందాన్ని మళ్లీ సవరించుకునే దిశగా అగ్రరాజ్యాలతో చర్చలు జరుపుతామని పెజెష్కియాన్ చేసిన హామీలు ఇరాన్ యువప్రజానీకాన్ని అమితంగా ఆకర్షించాయి. ప్రత్యర్థి జలీలీ పాశ్చాత్య దేశాలకు బద్ధవిరోధి. అణుఒప్పంద

గన్ని మోహన్

పునరుద్ధరణకు తీవ్ర వ్యతిరేకి. మొదటిరౌండ్‌లో ఓటు వేయనివారిని జలీలీ అధ్యక్షుడు కాకుండా చూడటానికే ఈసారి పెజెష్కియాన్‌కు ఓటువేసారని అంచనా. ప్రత్యర్థి కరుడుగట్టిన సాంప్రదాయవాది అయిన జలీలీ విజయం సాధిస్తేబాహ్య ప్రపంచంతో మరింత ఘర్షణ పడేలా ఇరాన్‌ను నడిపిస్తారని, దేశానికి ఆయన తీసుకువచ్చేదిఏమీ లేకపోగా మరిన్ని ఆంక్షలతో ఇరాన్‌ని ఎక్కువ ఏకాకిని చేస్తారని ప్రజలు ముఖ్యంగా యువత భయపడ్డారు. ఇరాన్‌లో



పెజెష్కియాన్


అత్యంశక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్ 12 మంది సభ్యులతో పనిచేస్తుంది. మతపెద్దలు న్యాయనిపుణులు ఉన్న ఈకౌన్సిల్ ఇరాన్ రాజకీయాలపై ఎక్కువ పట్టుతో ఉంటుంది. ఆ కౌన్సిల్ పరిశీలనలోనే 70 మంది పేర్లలో పెజెష్కియాన్, జలీలీ పేర్లుఎంపికయ్యాయి. ఏళ్ల తరబడి ఉన్న అశాంతి ప్రభుత్వ వ్యతిరేకతగా మారి దేశాన్ని రెండేళ్లక్రితం కుదిపేసింది. అనేక మధ్యతరగతి,యువ ఇరాన్‌ప్రజానీకం అపనమ్మకం పెంచుకుని ఓటువేసేందుకే రాలేదు. అయితే రెండోవిడత జరిగిన పోలింగ్‌లోమాత్రం సంస్కరణల వాదానికే ప్రజలు పట్టంకట్టారు. పైగా పెజెష్కియాన్ అభ్యర్థిత్వానికి మాజీఅధ్యక్షులు హసన్ రౌహని, మహ్మద్ ఖ్వాతామిల మద్దతుకూడా ఉంది. అందువల్లనే ఇరాన్‌ప్రజలు సంస్కరణలు రావాలని కోరుకున్నారు. ఆంక్షల చట్రం నుంచి అభివృద్ధి పథంలోకి ఇరాన్‌ను పయనింపచేయాలన్నదే వారి ప్రగాఢ ఆకాంక్షగా నిలిచింది. అందుకే ఈ సంస్కరణల వాది, హృద్రోగ నిపుణుడికి పట్టం కట్టారని స్పష్టం అయింది. పైగా సరిహద్దుల్లో ఉన్నఉద్రిక్తతలను కూడా సడలించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇజ్రాయిల్‌నుంచి తరచూ తమకు ముప్పు ఎదురవుతూనే ఉంది. ఇటీవలి కాలంలోనే ఇరుదేశాలు ఒకరిపై ఒకరు క్షిపణులు, డ్రోన్లు కూడా ప్రయోగించుకున్నారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అగ్రరాజ్యాల జోక్యంతో తాత్కాలికంగా దాడులను ఉపసంహరించుకున్నారు.ఇదేపరిస్థితి ఎదురైతే మళ్లీ అశాంతి తప్పదన్న భావన ప్రజల్లో నెలకొంది. సాంప్రదాయ వాదుల కారణంగా ప్రపంచదేశాల్లో ఇరాన్ మరింతగా ఏకాకి అవుతుందన్న ఆందోళన ప్రజలను సంస్కరణల వాదులవైపు మళ్లించిందని ఈఎన్నికలు రుజువుచేసాయి. గాజా యుద్ధంతో ఘర్షణలు, అణ్వాయుధ కార్యక్రమంపై పశ్చిమ దేశాలతో విభేధాలు, దేశీయంగా ప్రజల్లో పెరిగిపోయిన అసంతృప్తివంటివే మార్పును కోరుకున్నాయి. మొత్తం 6.1కోట్లమంది ఓటర్లకు గానుతొలివిడత 40శాతంమంది మాత్రమే పోలింగ్‌లో పాల్గొన్నారు.1979 ఇరాన్ విప్లవం తర్వాత అతితక్కువ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే మొదటిసారి. అలాగే రెండేళ్లక్రితం హిజాబ్ ధరించలేదన్న కారణంతో అరెస్టు చేసిన మాషాఅమేని అనేయువత పోలీస్ కస్టడీలో చనిపోయిన సంఘటన ఇరాన్‌ను కుదిపేసింది. మోరల్ పోలీసింగ్‌కు వ్యతిరేకంగా యువత దేశవ్యాప్త నిరసనలు నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన ఈ సంఘటన ఇరాన్‌లోని యువతలో నెలకొన్న వ్యతిరేక భావాన్ని రుజువు చేసాయి. 8.28 కోట్ల జనాభా ఉన్న ఈదేశంలో వ్యవసాయం, హైడ్రోకార్బన్, ముడిచమురు, గ్యాస్ నిక్షేపాలు అత్యధికంగా ఉన్న దేశం. అభివృద్ధికి అపారమైన వనరులున్నా సాంప్రదాయ పిడివాదంతో దేశం వెనుకబడిందన్న వాదన ఉంది. ఇప్పుడు కొత్తగా ఎన్నికైన సంస్కరణల వాది నేతృత్వంలో అయినా ఇరాన్ ప్రపంచానికి చేరువ అవుతుందన్న విశ్వాసం అక్కడి యువతలో పెరిగింది. అందుకు అనుగుణంగా దేశాన్ని ప్రగతిపథంలో నడిపించే విధంగా అటు దౌత్యనీతిని, ఇటు ఆర్థిక స్వావలంబనను సాధించగలనన్న నమ్మకాన్ని ఇప్పుడు పెజెష్కియాన్ ఇరాన్ ప్రజలకు కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది. ●

# వ్యవస్థల పటిష్టతే ప్రజాస్వామ్యానికి రక్ష

అటు కేంద్రంలోనూ ఇటు కొన్ని రాష్ట్రాల్లోనూ తాజాగా నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గత అనుభవాల దృష్ట్యా ఇవి అన్నివిధాల ప్రజాస్వామ్యబద్ధంగా స్వచ్ఛమైన ఆదర్శపాలన ఇస్తాయని ఆశాభావంతో ఉండడం సహజం. గత ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో అది కొత్త వారి సానుకూలత కన్నా ఇంతకుముందున్న వారికి ప్రతికూలంగా ఉండటం సర్వసాధారణమైంది. ఎంతో ఆశాభావంతో మార్చిన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ప్రజలకు నిరాశనే మిగల్చడం పరిపాటిగా పరిణమించింది. కనీసం ఇక ముందు అయినా మంచి మార్పురావాలని కోరడం అత్యాశకాదు. ఏది దానంతట అదిరాదు. అందుకు సంబంధితులంతా బాధ్యత వహించాలి. గత దశాబ్దంగా ప్రజాస్వామ్య మూలస్తంభాలైన పార్లమెంటు, ఎన్నికల వ్యవస్థ, న్యాయవ్యవస్థ, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, యంత్రాంగం, మీడియా లాంటివి నిర్వీర్యమై అనేక సందర్భాల్లో పరాధీనమై స్వతంత్ర కోల్పోయినట్లు నిష్పాక్షిక, నిష్కర్ష ఆలోచనాపరుల అంచనా. ఇవన్నీ విడివిడిగాను, సమిష్టిగాను. ఎన్నడూ లేని రీతిలో ఇటీవల సమస్తం ఏకవ్యక్తి చుట్టూ పరిభ్రమించు పరిణామం ప్రపంచానికి అంతా పారదర్శకం. ఇవి ఎవరి కారణాలతో వారికి దేశీయంగా మీడియాలో రాకున్నా అంతర్జాతీయ మీడియాకళ్లు కప్పలేదనటం స్పష్టం. ఇందుకు ఎన్నికల ఫలితాలు అనంతరం ఆయా దేశాల్లో అందునా అమెరికా లాంటి అగ్రరాజ్య పత్రికల్లోని స్పందనలే తార్కాణం. వ్యక్తులెంతటి వారైనా వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కారు,కాలేరు. వారి కోసం కాకపోయినా దేశం, పౌరుల, వర్తమానం, భవిష్యత్తు దృష్ట్యా అయినా తప్పనిసరిగా గత దశాబ్దపు పాలనలో ఆయా మౌలిక రాజ్యాంగ వ్యవస్థల పరిస్థితి పునర్ వివేచన చేసుకుంటే గాని సరిదిద్దడానికి అవకాశం ఉండదు. యావత్తు దేశానికి శాసన నిర్మాణ వ్యవస్థ అయిన పార్లమెంటు పనితీరు ఎంతటి అధమ స్థితిలో ఉందో చెప్పనలవి కాదు. సమావేశాలు జరిగింది అతి తక్కువ కాలం. అందులో ప్రధాని లాంటి వారు హాజరైంది మరీ తక్కువ. ఇక ప్రతి బిల్లు ఇంచుమించుగా ఎలాంటి చర్చలు లేకుండా చట్టాలు అయినాయి. అత్యధిక మెజార్టీ పేరుతో ప్రతిపక్షాన్ని నామవశిష్టం చేసేశారు.ఆఖరికి కీలక నేతలను అనర్హులు గావించడానికి వెనుకాడలేదు. అధమస్థాయి అవహేళనతో ప్రజల ముందు చౌకబారుగా మిగిలారు. గత పదిసంవత్సరాలుగా బిల్లులు చట్టాలుగా రూపొందించాల్సిన ప్రతి విధాన నిర్ణయాల ప్రక్రియ పిఎంఒకే పరిమితమైంది.అనేక విషయాల్లో మంత్రి వర్గాన్ని, పార్లమెంటును పూర్తిగా విస్మరించింది. ప్రత్యర్థులమీద వాచాలతతోదాడులు నిత్యకృత్యాలు అయినాయి. అసమ్మతి స్వరాల్ని నలిపివేశారు. ఆర్థిక నేరస్తులు చెంత చేరగానే పవిత్రులు అయ్యారు. నిశ్శబ్ధంగా దేశాన్ని దాటించారు. ఎన్నోఆశలతో ఆకాంక్షలతో మార్పుకోరి ఎంపిక చేసుకున్నవారి పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు ఉంటే ఇక వారికి దిక్కెవరు?అసంఖ్యాక అట్టడుగు వారి బతుకులు బాగుపడేది ఎప్పుడు? కనీసం ఏనాడైనా ఆలోచిస్తున్నారా ఈ కుబేర ప్రజాప్రతినిధులు. వారి బతుకులని, జీవనాన్ని ఏ కొంతైనా మెరుగుపరచకపోగా భావోద్వేగాలు రెచ్చగొట్టి, పరస్పర విద్వేషాలు రెచ్చగొట్టేది స్వలాభం పంటలు పండించుకోవడానికా?అన్యోన్యంగా ఉండే సభ్య సమాజాన్ని నిట్టనిలువుగా చీల్చడానికా? గతంలో 2016లో డిమానిటైజేషన్, 2017లో జిఎస్టీ, అనంతరం రైతుచట్టాలు లాంటివి ఎన్నో ఎలాంటి సమగ్ర చర్చలు లేకుండానే బిల్లులు చట్టాలైనాయి. మొదటి దానివల్ల నల్లధనం అంతా తెల్లధనం అయింది. రెండో దాని వల్ల రాష్ట్రాల ఆదాయాలు కోల్పోవడంతోపాటు ప్రతిదాని ధరలు ఆకాశాన్నంటాయి. మూడోది ఉద్యమానికి దారితీసి ఉపసంహరణ

బి. లలితానంద ప్రసాద్

తప్పనిసరి అయింది. ఇలాంటి దాఖలాలు అనేకం. లక్షలాది ఓటర్లచే ఎన్నికకాబడిన వారు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చకుంటే ఇక ఆ పౌరులకు దిక్కెవరు? శాసన నిర్మాణ వ్యవస్థ ఇలాఉంటే ఇక మిగతావాటి మాటేమిటి? అన్ని పక్షాలకు చెందినవారు ప్రతి బిల్లువిషయంలో సమగ్ర




చర్చల్లో భాగస్వాములు కావాలి. అధికారపక్షం వారిని భాగస్వాములు చేయాలి. తద్వారా వారి మేధా సంపత్తి ప్రజానీకానికి శ్రేయస్కరం కాగలదు. అందుకు తగిన కృషి, అధ్యయనం, ప్రజల ప్రయోజనం పట్ల పూర్తి నిబద్ధత, అంకితభావం, పరస్పర విరుద్ధ అంశాలలో విధానాల సమన్వయ, సంయమనం దృష్టి ఉంటే గాని సాధ్యపడదు. ఇవి ఉన్నవారు సైతం వాటిని నిరంతరం పెంపొందించుకుంటూనే ఉండాలి. లేనివారు అందుకు ఉపక్రమించాలి.అప్పుడే వారు బాధ్యతల్ని, ప్రజలపట్ల విద్యుక్తధర్మాన్ని, కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించగలరు.ఈ 18వ పార్లమెంటులో ఉన్న 90శాతంపైగా కోటీశ్వరులు ఎంతగా ఈపని చేయగలరనేది రాగలకాలం తెలుపుతుంది. రాజ్యాంగం ప్రసాదించిన మరో అత్యున్నత వ్యవస్థ న్యాయవ్యవస్థ. ఇది అనేక సందర్భాలలో కేంద్రం అధికార కనుసన్నలలో మెలుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఆయా రాష్ట్రాల్లో అందునా గుజరాత్ లాంటిచోట్ల జరిగిన మారణహోమం, మతపర విధ్వంసాల తీర్పులపై వాటి నిష్పాక్షికతపై అనేక వర్గాల్లో పలు విధాల అనుమానాలు ఉన్నాయి.అంతేగాక కొందరు ఉన్నత స్థానాల్లో వారు సైతం అత్యున్నత న్యాయస్థానాల తీర్పులు తప్పుపట్టడం, వాటికి వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం, పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు రాజకీయ పదవుల స్వీకరించడం లాంటివి అనేకం ప్రజల కలవరానికి కారణం అవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్రత, నిష్పాక్షికత, ప్రతిష్ట, పనితీరు మిగతా వ్యవస్థలను సరిచేయడానికి కాక ప్రజాస్వామ్య పరిరక్షణకు, పరిఢవిల్లడానికి కారణమవుతుంది. ఈవ్యవస్థ అలా ఉండాల్సిన, ఉంచాల్సిన నైతిక బాధ్యత కూడా ఎన్నికైన ప్రభుత్వాలపైన, అందులో శాసన నిర్మాణ కేంద్రమైన పార్లమెంటుపైన అత్యధికంగా ఉంది.లేకుంటే దాని దుష్ఫలితాలు దీర్ఘకాలంగా బహురూపాల్లో యావత్తు సమాజం భరింపక తప్పదు. ఇదిఅన్ని వ్యవస్థలకు వర్తిస్తుంది. ఇందుకు సుప్రీంలో, రాష్ట్ర హైకోర్టులోను సంవత్సరాల తరబడి ఉన్న వేలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. వారికి కావాల్సిన సమస్త మౌలికసదుపాయాలు అదనంగా కల్పించాలి. ఉన్నవాటిని మెరుగుపరచాలి. తద్వారానైనా సర్వత్ర పేరుకుపోయి ఉన్న లక్షలాది పెండింగ్ కేసులను పరిష్కరించవచ్చు. గత దశాబ్దంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో గణనీయమైన గుణాత్మక మార్పులు వచ్చాయి. జిఎస్టీతో రాష్ట్రాల ఆదాయాలకు గండిపడింది.ఉమ్మడి జాబితాలో కొన్నింటిని కేంద్రం కబళించింది. ఇలాంటి వాటితో రాష్ట్రాల స్వేచ్ఛను హరించే కేంద్రం గుత్తాధిపత్యం చెలాయించడం ప్రజాస్వామ్యంలో, ఫెడరల్ వ్యవస్థలో సరైంది కాదు. దీని కారణంగా రాష్ట్రాలు తమ స్వతంత్రతను కోల్పోతున్నాయి. పరస్పర ఆరోపణలకు తావిస్తున్నాయి.అనేక అంశాలపై కేంద్రంపై ఆధారపడాల్సివస్తుంది. వీటి పరిధి విస్తరించే కొలదీ సమస్యలు సంక్లిష్టం అవుతున్నాయి.ఇందుకు తాజా ఉదాహరణ 'నీట్' పరీక్షల ఉదంతం.సంక్లిష్టత తగ్గితే సమస్య ఉధృతి విస్తృతి తగ్గుతుంది. ఇవన్నీ ఒకఎత్తయితే గతదశాబ్దంగా దేశవ్యాప్తంగా విపక్షాలు అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో ప్రతిచోట గవర్నర్ వ్యవస్థపాత్ర పరమ జుగుప్సాకరంగా తయారైంది. ఒక రాష్ట్ర రాజ్యాంగ అధినేత ఇంతలా దారుణంగా దయనీయంగా ప్రవర్తిస్తారనినాటి రాజ్యాంగ నిర్మాతలు ఎవరు కనీసంఊహించిఉండరు. ఈ వ్యవస్థలో వారు ఎవరైనా వారి ఆలోచనాసరళి, పనితీరు మార్చుకుని సరైన పంథా అవలంబించకుంటే అదిప్రజల్ని,ప్రజాస్వామ్యాన్ని తమస్థాయిని కించపరుచుకున్నట్లు.రాజ్యాంగరీత్యా ప్రతివ్యవస్థకు దాని హక్కులు,బాధ్యతలు దానికిఉంటాయి. వ్యక్తిలేకుండా వ్యవస్థలుండవు.వ్యవస్థ పటిష్టతకు సక్రమవర్తనకు అందరుపూర్తి బాధ్యులు. వారివ్యక్తిత్వం, విజ్ఞత,వివేకం,వివేచన, నిబద్ధత, సమర్థత,అంకితభావం,లాంటి సమస్త లక్షణాలు వారి పనితీరుపై ప్రతిఫలిస్తాయి. వీటిలో ఏకొంతైనా మార్పువస్తేనే అధికార మార్పిడికి అర్థంపరమార్థం. లేకుంటే ఎప్పటిలా పేరుమార్పు, సంవత్సరాల్లో మార్పు తప్పపరిస్థితులు అన్ని ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్నట్లుఉంటాయి.ఇదివ్యవస్థల పటిష్టత ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ద్వారానే సాధ్యం. ఇందుకు నిజాయితీగా సమిష్టి కృషి అవసరం. ●

# అయోధ్య తరహా ఓటమి బిజెపికి గుజరాత్‌లోనూ తథ్యం

## అహ్మదాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ




**అహ్మదాబాద్, జులై 6:** గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్య తరహా ఓటమి తప్పదని, ఈసారి ఎన్నికల్లో గుజరాత్‌లోని అధికారపక్షానికి అదే ఓటమి ఎదురవుతుందని ఇండియా కూటమి లోక్‌సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ హెచ్చరించారు. గుజరాత్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ పార్టీప్రతి కార్యకర్త కూడా రాష్ట్రంలో బిజెపిని ఓడించేందుకే పని చేస్తారని అన్నారు. సాహసికులయిన బబ్బర్‌షేర్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు ఈసారి బిజెపిని ఓడించి తీరుతారన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు బిజెపి అయోధ్యలో అంటే ఫైజాబాద్ నియోజకవర్గంలో చవిచూసిన ఓటమి ఇపుడు గుజరాత్‌లో కూడా తప్పదని రాహుల్ పేర్కొన్నారు. గుజరాత్‌ప్రజలు నిర్భయంగా ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడితే బిజెపి కచ్చితంగా ఓటమి పాలవుతుందని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్ విజయం సాధించి తీరుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి కార్యకర్తల దాడిపై ఆయన స్పందిస్తూ మా ఆఫీసులోకి దూసుకువచ్చి ధ్వంసంచేసి మాకు సవాల్ విసిరారని, ఇపుడు మేం చెపుతున్నాం ఆపార్టీకి గుజరాత్‌లో ఓటమి తప్పదని అన్నారు. వారి ఇదేవిధంగా మా కార్యాలయాలను ధ్వంసంచేస్తే మేం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసానతమని హెచ్చరించారు. అహ్మదాబాద్‌లోని పాల్డి ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై ఈ నెల ఒకటవ తేదీ విహెచ్‌పి, బజురంగ్‌దళ్ కార్యకర్తలు గాంధీ పోస్టర్లను పాడుచేసారని వాచ్‌మాన్ గర్భిణీ కూతురిపైనా దాడిచేసారని రాహుల్ ఆరోపించారు. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే రాహుల్ అక్కడి సమావేశానికి రావడం జరిగింది. అంతకుముందే బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగాయి. పోలీసుల కథనం ప్రకారం రెండు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయని, ఐదుగురు పోలీసు సిబ్బంది తోపాటు ఒక అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కూడా గాయపడినట్లు తేలింది. మహాత్మాగాంధీ జన్మస్థలం గుజరాత్ అని కాంగ్రెస్ పార్టీ అహింసా విలువలకు కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ కార్యకర్తలు సంయమనంతో ఉండాలని రాహుల్ పిలుపునిచ్చారు. ఎవ్వరికీ భయపడవద్దని వారికి సరైన రీతిలో గుణపాఠం చెబుతామని రాహుల్ ధైర్యం చెప్పారు. అలాగే సమావేశంలో గుజరాత్ కాంగ్రెస్‌లో తలెత్తుతున్న కొన్ని లోపాలను ఎతినతచూపించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో రెండురకాల నాయకులున్నారని, ఒకరు రేసుగుర్రాల్లా దూసుకుపోతుంటే మరోటి పెళ్లిళ్లకు వెళుతున్న గుర్రంలా ఉందని పేర్కొన్నారు. కొన్నిసార్లు కాంగ్రెస్‌పార్టీ ఈ పెళ్లిళ్ల గుర్రాలను కూడా రేసుగుర్రాల్లా మారుస్తుందని అయితే ఈరెండు గుర్రాలను సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారన్నారు. అయోధ్యలో బిజెపి ఓటమి అనివార్యం అయిం దని, ప్రజలనుంచి భూమిని లాక్కున్నారని, వారి షాపులు, ఇళ్లు అన్నీ బుల్‌డోజర్‌తో నేలమట్టం చేసారని, ఇప్పటికీ వారికి పరిహారం చెల్లించలేదని రాహుల్ ఆరోపించారు. అద్వానీజీ ప్రారంభించిన ఈ ఉద్యమం అయోధ్యను కేంద్ర బిందువు చేసిందని, ఇపుడు ఇండియా కూటమి ఓడించిందని గాంధీ అన్నారు. బిజెపి యువజన విభాగం ఇచ్చిన ఫిర్యాదుపై ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసారు. వీరిని కలిసేందుకు రాహుల్ గాంధీ వెళ్లాలనుకుంటే వెంటనే వాస్నా పోలీస్ స్టేషన్‌నుంచి వారిని సబ ర్మతి సెంట్రల్‌జైలుకు తరలించారు. ఐదుగురిని సీజెఎం బిజి రాథోడ్ ఎదుట హాజరుపరిచామని, పోలీస్ రిమాండ్ గడువు నేటితో ముగియడంతో మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచామని వెంటనే జైలుకు తరలించాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేడావాలా మాట్లాడుతూ రిమాండ్ సమయం సాయంత్రం నాలుగు వరకూ ఉంటే పోలీసులు హడావిడిగా కార్య కర్తలను తరలించారని అన్నారు. పార్టీ లీగల్‌సెల్ సబర్మతి సెంట్రల్‌జైలు అధికారులను సంప్రదించి అనుమతి కోరిందని అన్నారు. జైలులో కార్య కర్తలను కలవలేనిపక్షంలో రాహుల్ వారి కుటుంబాలను కలుస్తారని ఖేడావాలా తెలిపారు. పోలీసులు రెండుగ్రూపుల పైనా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసారు.

ఒక ఎఫ్‌ఐఆర్‌లో 450 మంది బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదుచేస్తే మరోటి బిజెపి యూత్‌వింగ్‌చేసిన ఫిర్యాదుపై నమోదుచేసారు. ఈ ఎఫ్‌ఐఆర్‌తోనే ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసారు. రాహుల్ తన పర్యటనలో రాజ్‌కోట్ గేమింగ్ జోన్‌ప్రమాదంలో మృతుల కుటుంబాలను కూడా కలవాల్సి ఉంది, అలాగే వదోదరలో పడవమునిగిన సంఘటనలో బాధితులు, మోర్బి వంతెన కూలిన సంఘటనలో బాధితుల కుటుంబాలను కలుస్తారని పార్టీ కార్యవర్గం వెల్లడించింది.

## కోట్లలో ఆస్తులు.. ఆడి కారు.. విమానంలో చెక్కర్లు!

# గుజరాత్‌లో చిక్కిన అంతర్రాష్ట్ర దొంగ




**గాంధీనగర్, జులై 6:** కాలం కలిసొచ్చినంత సేపు.. మనం ఏం చేసినా చెల్లుతుంది. అదే కాలం కొద్దిగా కలిసి రాకుంటే.. ఎక్కడ పడాలో అక్కడే పడేటట్లు చేస్తుంది. అదే జరిగింది. రోహిత్ కనుబాయి సోలంకి విషయంలో. ఒక ఊరు, ఒక ప్రాంతం, ఒక రాష్ట్రమన్నట్లుగా కాకుండా.. చాలా రాష్ట్రాల్లో తన చోరకళను ప్రదర్శించాడు. అలా అతగాడు ఇటీవల గుజరాత్ పోలీసులకు చిక్కాడు. ఆ క్రమంలో 'అతడిని' ఖాకీలు తమదైన శైలిలో విచారణ చేశారు. దీంతో చోరకళలోని అతడి హస్తప్రావీణ్యాన్ని చూసి కనిపించని నాలుగో సింహం సైతం ఆశ్చర్యపోయింది. దీంతో అతడిని.. అతడిలోని టాలెంట్‌ను చూసి పోలీసులు సైతం ఈ సందర్భంగా ముక్కున వేలేసుకున్నారు.

పోలీసులు విచారణలో.. తనకు ముంబైలో విలాసవంతమైన ప్రాంతంలో ముంబ్రాలో ఒక ఫ్లాట్ ఉందని ఒప్పుకున్నాడు. దాని విలువ రూ. కోటి ఉంటుందని చెప్పాడు. అలాగే ఆడి కారు సైతం తనకుందన్నాడు. అయితే చోరీల కోసం విమానంలో ప్రయాణాలు చేస్తూ.. ఫైవ్‌స్టార్ హోటళ్లలో దిగేవాడినని విచారణలో సోలంకీ అంగీకరించాడు.

ఇక మొత్తం 19 చోరీ కేసుల్లో సోలంకి నిందితుడిగా ఉన్నాడు. వలసద్‌లో మూడు, సూరత్ లో ఒకటి, పోర్‌బందర్‌లో ఒకటి, సెల్వాల్‌లో ఒకటి, తెలంగాణలో రెండు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు, మధ్యప్రదేశ్‌లో రెండు, మహారాష్ట్రలో ఒకటి చొప్పున అతడిపై చోరీ కేసులు నమో దయ్యాయని పోలీసులు వివరిం చారు. ఇక మహా రాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో సైతం పలు చోరీలకు సోలంకి పాల్పడినట్లు అంగీకరిం చాడని పోలీసులు తెలిపారు. ముస్లిం మహిళతో వివాహం కోసం సోలంకి తన పేరును అర్హాన్‌గా మార్చు కున్నాడని పోలీసులు పేర్కొన్నారు.

అయితే సోలంకికి డ్రగ్స్ అలవాటు ఉందన్నారు. ముంబైలోని నైట్‌క్లబ్బులు, డ్యాన్స్ బార్లలో గడుపుతూ.. అతడు జీవితాన్ని ఖుషీ ఖుషీ చేసేవాడని గుజరాత్ పోలీసులు తెలిపారు. ఇక అతడి ఒక నెల ఖర్చు రూ. 1.50 లక్షలు ఉందని సోలంకి చెప్పాడని పోలీసులు వివరించారు.

మొత్తం 64 కళల్లో చోర కళ కూడా ఉంది. ఆ కళకు.. వేష భాషలు, ప్రాంతాలతో పట్టింపు లేదని రోహిత్ కనూబాయి సోలంకి.. తన చర్యల ద్వారా రుజువు చేశాడనే విషయం స్పష్టమవుతుంది. వాపీలో రూ. లక్ష చోరీ జరిగింది. ఈ కేసులో అతడిని గుజరాత్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. అ క్రమంలో అతడు.. తన గత చరిత్రను పోలీసుల ముందు వివరించాడు.

# ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా మసౌద్ పెజెష్కియాన్

## సంస్కరణవాదికే పట్టం..



**టెహరాన్, జులై 6:** ఇబ్రహీం రైసీ (63) హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇరాన్‌లో కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేసేందుకు ఎన్నికలు నిర్వహించారు. వాటిలో మసౌద్ పెజెష్కియాన్ విజయం సాధించారు. పిడివాదిగా పేరు పొందిన సయీద్ జలిలితో పోటీపడి గెలుపొందారని ఆదేశ హోంమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ ఎన్నికల్లో 30 మిలియన్ల మంది ఓటు వేయగా పెజెష్కియాన్‌కు 16 మిలియన్లు.. జలిలికి 13మిలియన్ల ఓట్లు వచ్చాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. సంస్కరణవాదిగా పేరున్న మసౌద్.. హృద్రోగ నిపుణుడు. ఇరాన్‌ను ఆంక్షల చట్రం నుంచి బయటకు తీసుకురావడానికి పాశ్చాత్య దేశాలతో సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తానని తన ప్రచారంలో పేర్కొన్నారు. ఆయన అభ్యర్థిత్వానికి మాజీ అధ్యక్షులు హసన్ రౌహానీ, మహమ్మద్ ఖాటామి మద్దతు ఉంది. ఇదిలా ఉంటే.. జూన్ చివర్లో అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరిగింది. అయితే నాటి పోలింగ్‌లో దాదాపు 60 శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోకపోవడంతో జులై 5న రెండో బ్యాలెట్ (రన్ ఆఫ్ పోలింగ్)ను నిర్వహించారు. గత కొన్నేళ్లుగా ఇరాన్ ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాల నేపథ్యంలో ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈ ఓటింగ్ పట్ల ఆసక్తి చూపలేదు. ఇద్దరు అభ్యర్థులను, వ్యవస్థను తిరస్కరించడానికే వారు ఇలా చేశారని మునుపటి ఓటింగ్ గురించి రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలైన ఓట్లలో 50 శాతంపైగా వచ్చిన వారే విజేతఅవుతారని ఇరాన్ చట్టాలు చెబుతున్నాయి. అలా రానప్పుడు అగ్రస్థానంలో ఉన్న ఇద్దరు అభ్యర్థుల మధ్య వారంరోజుల తర్వాత రన్ ఆఫ్ పోలింగ్ నిర్వహించాలి. ఇలా 2005లో ఒకే ఒక్కసారి జరిగింది. ఇప్పుడు కూడా రన్ ఆఫ్ పోలింగే.



# తొక్కిసలాట బాధ్యులు తప్పించుకోలేరు..

## హత్రాస్ ఘటనపై భోలేబాబా

**న్యూఢిల్లీ, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన హత్రాస్ తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. దాంతో భోలే బాబా పేరు దేశమంతా మారుమోగిపోయింది. ఈ నేపథ్యంలో ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఆ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జులై2 ఘటనతో మేం చాలా వేదనకు గురయ్యాం. ఈ క్లిష్ట సమయంలో ఆ భగవంతుడు బాధను భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. తొక్కిసలాటకు బాధ్యులైన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని నేను నమ్ముతున్నాను. నాకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. మృతులు, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించాను అని మీడియా ముందు మాట్లాడారు. అలీగఢ్‌తో పాటు హత్రస్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సత్సంగ్ పేరుతో బాబా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కొన్నిసార్లు లక్షల్లో జనం వస్తుంటారు. జులై 2న హత్రస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు 80వేల మందికి ఏర్పాట్లు చేయగా రెండున్నర లక్షల మంది హాజరయ్యారు. సేవాదర్ ఆర్మీగా పిలిచే బృందం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఆ రోజు ముఖ్య సేవాదర్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్ పోలీసుల ముందు లొంగిపోయాడు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లో అతడే ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

# కొత్త ప్రధానికి బాధ్యతలు అప్పగించి సైకిల్‌పై సాధారణ పౌరుడిగా మాజీ ప్రధాని నిష్క్రమణం



**హేగ్, జులై 6:** నెదర్లాండ్స్ ప్రధానమంత్రిగా 14 ఏళ్లు సేవలందించిన మార్క్ రుట్టే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. అయితే కొతనత ప్రధానిగా ఎన్నికయిన డిక్‌షూఫ్‌కు అధికారికంగా బాధ్యతలు అప్పగించి రుట్టే సాధారణ పౌరుడిగా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లిపోయారు. అయితే ఇలా చేయడం ఆదేశ ఆచారంగా చెపుతున్నారు. ఎలాగైతే ఖాళీ చేతులతో ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి వచ్చారో అలాగే వెళ్లిపోవడం అక్కడ జరుగుతుందని స్థానికులు చెపుతున్నారు. అలా మాజీ ప్రధాని రుట్టే సైకిల్‌పై వెళ్లిన వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ఆయన సైకిల్‌పై అధ్యక్ష భవననుంచి బయటకు వస్తున్న సమయంలో కొంతమంది రుట్టేను చప్పట్లు కొట్టి ప్రశంసిస్తున్న వీడియోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అయితే రూట్టేకు సైకిల్ రైడ్‌చేయడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు కూడా సభలకు సైకిల్‌పై వచ్చి తన నిరాడంబరతను అంకిత భావాన్ని ప్రజలకు చాటిచెప్పారు. 14 ఏళ్లపాటు నెదర్లాండ్స్ ప్రధానిగా సేవలు అందించిన మార్క్ రుట్టే వచ్చే ఏడాది నాటో కొత్త సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట కేసులో ప్రధాన ముద్దాయిని అరెస్టు చేశాం

## జిల్లా ఎస్‌పి నిపుణ్ అగర్వాల్



**లక్నో, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ క్రమంలో హత్రాస్ జిల్లా ఎస్‌పి నిపుణ్ అగర్వాల్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. 'కేసులో ప్రధాన నిందితుడైన దేవ్ ప్రకాశ్ మధుకర్‌ను అదుపులోకి తీసుసుకున్నాం. అంతకుముందు అతనిపై లక్ష రూపాయల రివార్డు ప్రకటించాం. ఢిల్లీలోని నజఫ్‌గఢ్‌లో నిందితుడు పట్టుబడ్డాడు. అతడిని అరెస్టు చేసి హత్రాస్‌కు తీసుకువచ్చాం. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది. సత్సంగ్ కార్యక్ర మానికి విరాళాలు ఎక్కడి నుంచి వస్తున్నాయనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నాం. కేసును ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంట్ దృష్టికి కూడా తీసుకెళ్తాం. విరాళాల సేకరణలో అవకతవ కలుంటే వాళ్లు వదిలిపెట్టరు' అని ఎస్పీ నిపుణ్ అగర్వాల్ చెప్పారు. కేసుకు సంబంధించి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న ప్రధాన నిందితుడు దేవ్ ప్రకాశ్ మధుకర్.. నారాయణ్ సకార్ హరి అలియాస్ భోలేబాబాకు ప్రధాన సహాయకుడు. తొక్కిసలాటకు కారణమైన సత్సంగ్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసింది మధుకరే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, హత్రాస్ తొక్కిసలాటలో మొత్తం 121 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తుపాకితో కాల్చుకుని అగ్నివీర్ ఆత్మహత్య



**ఆగ్రా, జులై 6:** ఆగ్రాలోని తాజ్‌నగరిలో ఉన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కాంప్లెక్స్‌లో 22 ఏళ్ల అగ్నివీర్ తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం రాత్రి తన ఇన్సాస్ రైఫిల్‌తో కాల్చుకుని చనిపోయాడని కాంప్లెక్స్ అధికారులు వెల్లడించారు. అయితే ఆతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. యుపిలోని బల్లియా జిల్లాకు చెందిన శ్రీకాంత్ కుమార్ చౌదరిగా మృతుడిని గుర్తించారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు వెంటనే విచారణకు ఆదేశించారు. చౌదరి మరణానికి గల కారణాలను వెలికితీయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. తన స్వస్థలం నారాయణ్‌పూర్‌లో గురువారం అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను పూర్తి చేసారు. షాగంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ అమిత్‌కుమార్ మాన్ మాట్లాడుతూ కుటుంబసభ్యులు ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదుచేయలేదని దర్యాప్తు మాత్రం కొనసాగుతున్నట్లు తెలిపారు. 2022 డిసెంబరులో చౌదరి ఐఎఎఫ్‌లో చేరాడు. ఆగ్రాకు ఆరునెలలక్రితమే వచ్చాడు. ఈనెల 3వ తేదీ ఇంటికి వచ్చి పదిరోజుల తర్వాత మళ్లీ విధుల్లోకి వెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# బిభవ్‌కుమార్ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ, జులై 6:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహచరుడు బిభవ్‌కుమార్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. ఆయన జ్యుడిషియల్ కస్టడీని జులై 16వ తేదీ వరకూ ఢిల్లీ తీస్ హజరే కోర్టు శనివారం పొడిగించింది. ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతిమలివాల్‌పై దాడి కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసింది. దాంతో ఢిల్లీ పోలీసులు ఆయనను తీస్ హాజరీ కోర్టులో హాజరుపర్చారు. తదుపరి విచారణ కోసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరారు. దీంతో కోర్టు బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 16 వరకు పొడిగించింది. కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన తనపై బిభవ్ కుమార్ భౌతిక దాడికి పాల్పడ్డాడని స్వాతి మలివాల్ ఈ ఏడాది మే 16న పోలీసులకు ఫిర్యాదు చేసింది. మే 13న తనపై దాడి జరిగిందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. మే 18న పోలీసులు బిభవ్‌ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆయను ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారు. కాగా, స్వాతి మలివాల్‌పై తాను ఎలాంటి భౌతిక దాడికి పాల్పడలేదని, తనపై ఆమె తప్పుడు కేసుపెట్టారని బిభవ్ కుమార్ చెబుతున్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సహా ఆప్ నాయకులంతా కూడా బిభవ్ నిర్దోషి అని నమ్ముతున్నారు. స్వాతిమాలివాల్ బీజేపీ ట్రాప్‌లో పడి తప్పుడు కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. ఆ మేరకు మే 13న స్వాతిమలివాల్ కేజ్రీవాల్ నివాసం దగ్గర సిబ్బందికి వార్నింగ్ ఇస్తున్న దృశ్యాలను ఆప్ షేర్ చేసింది.



# 15వరకూ సిసోడియా కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,జులై 6:** ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ కేసులో జైలు పాలయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జ్యుడిషియల్‌కస్టడీని మరోసారి పొడిగించారు. సిసోడియా కస్టడీ నేటితో ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఆయన్ను హాజరుపరిచారు. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉన్నందున సిసోడియాకు మరికొన్ని జ్యుడిషియల్‌కస్టడీని పొడిగించాలని దర్యాప్తు అధికారులు కోర్టును కోరారు. దాంతో సిసోడియా కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో పదిరోజులు పొడిగించింది. ఈపొడిగింపుతో సిసోడియా ఈనెల 15వరకూ జ్యుడిషియల్ కస్టడీలోనే కొనసాగుతారు. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కూడా జైల్లో ఉంటూ విచారణ ఎదుర్కొంటున్నారు. అంతకుముందు సిసోడియా కస్టడీని ఈడీకేసులో కోర్టుజులై 25వరకూ పొడిగించింది. 2023 మార్చిలో సిబిఐ, ఈడీ అధికారులు సిసోడియాను అరెస్టు చేసారు. సిబిఐ తన దర్యాప్తును ముగించినరా కోర్టులో తప్పుడు ప్రకటనలు చేస్తోందని సిసోడియా న్యాయవాదులు ఆరోపించారు. దీనిపై సిబిఐ స్పందిస్తూ తమ నివేదికలను తప్పుగా చూపిస్తున్నారరని అన్నారు. కేసులో అందరు నిందితుల విచారణ పూర్తి చేసామని అయితే ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను మాత్రం చేయలేదని, ఇదే కేసులో ఆయన జులై 12 వరకూ తీహార్‌జైలులో ఉన్నారని ఆయన్ను కూడా విచారణ చేయాల్సి ఉందని వివరించింది.

# పేపర్ లీక్ ఆరోపణలతో ప్రిన్సిపల్‌ను కుర్చీతో సహా బయటకు తోసేసిన సిబ్బంది



**లక్నో, జులై 6:** పేపర్ లీక్ కుంభకోణంలో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో ఒక ప్రిన్సిపల్‌ను సిబ్బంది అంతా కలిసి బయటకు తోసేశారు. ఆమెఫోన్ లాగేసుకుని, కుర్చీ నుంచి లేపి, బలవంతంగా బయటకు పంపారు. విద్యాసంస్థ ఛైర్మన్ కూడా సిబ్బందితో జతకలిశారు. ఫిబ్రవరిలో జరిగిన యుపిపిఎస్‌సి రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయా గరాజ్‌కు చెందిన బిషప్ జాన్సన్ గర్ల్స్ స్కూల్‌పై ఆరోపణలు వచ్చాయి. పరీక్ష ప్రారంభం కావడానికి ముందు పేపర్ లీక్ జరిగిందని అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఆ విద్యాసంస్థకు చెందిన ఉద్యోగి వినీత్ జస్వంత్‌ను అదుపులోకి తీసు కుంది. ఆ వ్యవహారంలో ప్రిన్సిపల్ పారుల్ పాత్ర కూడా ఉందని వెలుగులోకి వచ్చిందని యాజమాన్యం ఆరోపించింది. దాంతో ఆమె స్థానంలో కొత్త ప్రిన్సిపల్‌గా షిర్లే మాస్సేను నియమించింది. షిర్లే రావడం చూసి, పారుల్ ప్రిన్సిపల్ గదికి వెళ్లి గడియపెట్టుకున్నట్లు తెలుస్తోంది. తర్వాత మిగతా సిబ్బంది తలుపు తెరిచి, ఆ గది నుంచి ఆమెను బయటకు పంపారు. ఆ క్రమంలో ఆమె ఫోన్ బలవంతంగా తీసేసుకున్నారు. కుర్చీ నుంచి పైకి లేపేశారు. తర్వాత షిర్లే వచ్చి బాధ్యతలు చేపట్టగా సిబ్బంది అంతా కొత్త హెడ్‌కు అభినందనలు తెలిపారు. అయితే ఈ ఘటనపై పారుల్ పోలీస్ కేసు పెట్టారు. తనను లైంగికంగా వేధించారంటూ ఫిర్యాదు చేశారు. సిసిటివి దృశ్యాల్లో ఎక్కడా కూడా ఆమెను భౌతికంగా తాకినట్లుగా లేదని యాజమాన్యం వాదించింది. తమ విద్యాసంస్థ నుంచి ఆమె రూ.2.40 కోట్ల అక్రమ లబ్ధి పొందిందని ఆరోపించింది. మరోపక్క ఆమె చేసిన ఫిర్యాదుతో పోలీసులు పలువురు సిబ్బందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నారు. ఈ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవు తున్నాయి. ఒక విద్యాసంస్థలో ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తుల వ్యవహారశైలికి నెటిజన్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.


# బీహార్‌లో పిడుగుల వర్షం.. 24 గంటల్లో 9 మంది మృతి



**పాట్నా,జులై 6 :** ఓ వైపు వరుస వంతెనలు కుప్ప కూలుతుండటం బీహార్ ప్రభుత్వానికి తల నొప్పిగా మారుతుండగా మరోవైపు గత 24 గంటల్లో పిడుగుపాటుకు 9 మంది దుర్మరణం పాలయ్యారు. ఆరు జిల్లాలో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు.

ఆరు జిల్లాల్లో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. జెహ్నాబాద్, మాథేపుర, ఈస్ట్ చంప రాన్, రోహ్టాస్, శరణ్, సుపౌల్ జిల్లాల్లో పిడు గుల భీభత్సం సంభవించినట్టు చెప్పారు. జహానాబాద్ జిల్లాలో ముగ్గురు, మదేపుర జిల్లాలో ఇద్దరు, ఈస్ట్ చంపారస్, రోహ్‌తాస్, సరాన్,సుపౌల్ జిల్లాలలో నుంచి ఒక్కొర్కరు చొప్పున పిడుగు పాట్లకు బలయ్యారు. ఘటనపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు. ప్రజలు విపత్తు నిర్వహణ విభాగం అధికారుల సూచనలు పాటించాలి సీఎం సూచించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# అగ్నివీరుల వయోపరిమితిని పెంచాలి: కేంద్రాన్ని కోరిన సైన్యం



**న్యూఢిల్లీ, జులై 6:** అగ్నిపథ్‌లో చేరేవారి వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని, నాలుగేళ్ల తర్వాత కనీసం 50శాతం మంది అగ్నివీర్‌లను కొనసాగించాలని కేంద్రాన్ని సైన్యం కోరనున్నట్లు తెలుస్తోంది. సైనికుల నియామకం కోసం అగ్నిపథ్ పథకం రెండు సంవత్సరాల క్రితం అమల్లోకి వచ్చింది. అయితే ప్రతిపక్షాలు, ఆర్మీ అభ్యర్థులు దీనిని వ్యతిరేకించారు. అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దుచేసి, పాత పద్ధతిలోనే సైన్యం నియామకం చేపట్టాలని దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. నిరసనల మధ్య రెండేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. 17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువతీయువకులు మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రం పేర్కొంది. నాలుగేళ్లు ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకున్న అగ్నివీర్‌లకు ఎటువంటి ఆర్థిక సాయం, పెన్షన్ సౌకర్యాలు ఉండవు. వారిలో 25 శాతం మందిని మరో 15 సంవత్సరాల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. అగ్నివీర్‌లుగా నియమించిన వారిలో కేవలం 25 శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరికొంత మందిని కూడా తిరిగి సర్వీస్‌లో చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తి మొత్తంలో ఉపయోగించుకోవాలి అని నేవీ విశ్రాంత అధికారి కెబిసింగ్ తెలిపారు. ఇటీవల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్‌లోని నౌషేరాలో జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో మరణించిన అగ్నివీర్ తండ్రికి ఎటువంటి పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. అగ్నివీర్ తండ్రి వీడియోను విడుదల చేశారు. అగ్నివీరులకు అమరవీరుల హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. అయితే సైన్యం దీనిపై వివరణ ఇచ్చింది. పరిహారంలో కొంత భాగాన్ని అగ్నివీర్ అజయ్‌కుమార్ బంధువులకు చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని త్వరలో పంపిణీ చేస్తామని పేర్కొంది.

## విద్యుత్ వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం

### ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూస్తామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇవి వాహనాల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్ర అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేస్తామని అన్నారు. శనివారం గోల్డ్‌స్టోన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈటో ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల సంస్థ ప్రతినిధులకు హామి ఇచ్చారు. యేటా పదివేల యూనిట్ల తయారీ సామర్థ్యంతో ఈటో ఆటో ఎలక్ట్రిక్ సంస్థ జడ్చర్ల వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమను మరింత విస్తరించాలని మంత్రి సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతు న్నందున విదేశీ పెట్టుబడులను తీసుకురావాలని మంత్రి సూచించారు. దీనికి ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. మహిళా ఆటోడ్రైవర్లను ప్రోత్సహించేందుకు ఈటో సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని శ్రీధర్‌బాబు ప్రశంసించారు. హైదరాబాద్ జిల్లా కేంద్రంలో మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు సొంతంగా ఉపాధి పొందేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వానికి తగిన సూచనలు చేస్తే ప్రోత్సాహకాలపై విధాన నిర్ణయం ప్రకటిస్తామన్నారు.

## ఘనంగా డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

### దేశ సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తుడు:ఎంపి డా.కె.లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** దేశ సమైక్యత కోసంనప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశ భక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని రాజ్యసభ సభ్యులు, బిజెపి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాయలంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ ఏపి, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటి అవ్వడంపై మంచిపరిణామం అన్నారు. రెండు రాష్ట్రాల సిఎంలు విభజన సమస్యలను సానుకూల వాతావరణంలో పరిష్కరించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోడి కట్టుబడి ఉన్నారన్నారు. టిటిడి పవిత్రతను కాపాడాలన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు, మహోన్నత దేశ భక్తులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకుంటూ బిజెపి దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఆర్టికల్ 370రద్దు తరువాత ప్రధాని మోడి తొలిసారిగా కశ్మీర్‌లో దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేశారన్నారు. భారతీయ జనతాపార్టీ కేవలం మతపరమైన రిజర్వేషన్లు వ్యతిరేకిస్తుందన్నారు. డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా పర్యావరణాన్ని పరిరక్షించుకుని, భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేలా బిజెపికి చెందిన ప్రతి కార్యకర్త తమ తల్లిపేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొంటున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొండాదేవయ్యపటేల్, రాజు, వెంకన్న తదితరులు

## మున్నూరుకాపులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:**రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపు నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ కోరారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24శాతం జనాభా ఉన్న మున్నూరుకాపులకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి వర్గ విస్తరణలో రెండు మంత్రిపదవులను తమ సామాజిక వర్గానికి కేటాయించాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మున్నూరుకాపు కార్పొరేషన్‌కు 2వేలకోట్లు కేటాయించాలన్నారు. అంతేకాకుండా కోకాపేట్ ఆత్మగౌరవ భవనానికి మరో 20కోట్లు మంజూరు చేయాలన్నారు. మున్నూరుకాపు బాలబాలికల కోసం ప్రతిజిల్లా కేంద్రంలో రెండెకరాల భూమి, భవన నిర్మాణం కోసం 3కోట్లు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈమేరకు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, శ్రీధర్‌బాబు, సీతక్కలను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రాజు, కార్యదర్శి వాసాల వెంకన్న, గ్రేటర్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలకు 87 శాతం హాజరు

### 16 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈ నెల 16 వరకు కొనసాగనున్నాయి. మొదటి రోజు పరీక్షలకి 87.17 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు పరీక్షలకి 7416 మందికి కేటాయించగా వారిలో 6465 మంది హాజరయ్యారు. కేటాయించిన వారిలో 87.17 శాతం మంది పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, రెండో సెషన్ మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు.. మూడో సెషన్ సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు మూడు సెషన్‌లలో నిర్వహిస్తారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీపడితే ఊరుకోం

### తెలుగు రాష్ట్రాల సిఎంల భేటీని స్వాగతిస్తున్నాం

### బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడితే ఊరుకోమని బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. విభజన పరిష్కారం కోసంనరెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటిని స్వాగతిస్తున్నామన్నారు. విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్రం సానుకూలంగా ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడితే చూసు ఊరుకోమన్నారు.
ఎమ్మెల్యే దానం సభ్య త్వాన్ని రద్దు చేయకపోతే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం పోతుందని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో పిటిషన్ తీసుకోకుండా స్పీకర్ వ్యవహరిస్తున్నాడన్నారు. అసెంబ్లీ కార్యాలయానికి ఎన్ని సార్లు వెళ్లినా కనిపించడం లేదన్నారు. స్పీకర్‌కు రిజిస్టర్ పోస్టులో పంపిస్తే, ఆ లేఖలు తిరిగి వస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే హైకోర్టు కేసులు ఉందని, అవసరం అయితే సుప్రింకోర్టును ఆశ్రయిస్తామన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్ల వైఫల్యం చెందిందన్నారు. సర్కారు పెద్దలు, వివిధ టాక్సుల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడితే వాస్తవాలతో సహా బయటా ఎట్టామని, ప్రధానంగా సివిల్ సప్లై శాఖలో జరిగిన అవినీతిపై కేంద్రానికి నివేదిక ఇచ్చినట్లు త్వరలోనే విచారణ జరుగుతుందన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలు నిర్వహించేందుకు వెనకాడుతుందన్నారు. పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధ అన్నారు. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి తమది ప్రజాపాలన అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. ప్రత్యక్ష ప్రజాసామ్యానికి ప్రతీకలైన పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు.
ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలో ఏడు నెలలుగా పంచాయతీలకు నిధులు లేవు, పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు అన్నారు. గత్యంతరం లేక వారు కుటుంబం జీవనం కోసం కూలీ పనులకు వెళ్తున్నారన్నారు. దీంతో గ్రామాలలో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలలో పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. ఔట్‌సోర్సింగ్ గ్రామ కార్యదర్శులకు ఆరు నెలలుగా జీతాలు లేవు అన్నారు. బి టాక్సు ఇస్తలేరని సర్పంచ్‌ల బిల్లులు ఆపుతున్నారా అంటూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.
గ్రామపంచాయతీలలో సర్కారు రూ.3లక్షల నుంచి రూ.కోటి రూపాయల వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. పదిశాతం కమిషన్ ఇవ్వడం లేదనే కారణంగా బిల్లులు ఆపారా అంటూ ప్రశ్నించారు. సర్కారు పెద్దలకు ఆర్ టాక్సు, బి టాక్సు మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజల మీద లేదన్నారు. మంత్రులకు వందల కోట్లు ఇవ్వడానికి నిధులు ఉంటాయే తప్పితే కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి చేతులు రావడం లేదా అన్నారు.
మరోవైపు సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## జ్ఞానపీఠమంత కవి ఆచార్య కొలకలూరి

### 'సాహితీ సప్తాహం'లో డా. కోయి కోటేశ్వరరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 6, ప్రభాతవార్త:** జ్ఞానపీఠమంత కవి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని సిటీ కళాశాల ఆంధ్రాచార్యులు, శాఖాధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన ఐదవ రోజు ఆచార్య ఇనాక్ 'సాహిత్య విమర్శనం'పై కోయికోటేశ్వరరావు కీలక ప్రసంగం చేశారు. ఆచార్య ఇనాక్ సాహిత్యం బహుముఖీన సాహిత్యం అని, ప్రతి ఒక్కరు ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలన్నారు. ఏ తెలుగు కవికి దక్కని అరుదైన గౌరవం ఆచార్య ఇనాక్‌కు దక్కడం గర్వకారణమని, ఆయన రచించిన ముని వాహనుడు, తలలేనినోడు రచనలు చరిత్రలో ఉన్నంతకాలం నిలిచి ఉంటాయన్నారు. ఆచార్య ఇనాక్‌ను సత్కరించడమంటే తెలుగు సాహిత్యాన్ని గౌరవించడమేనని అన్నారు. పద్మశ్రీ, మూర్తిదేవి, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవడంతో పాటు ఇంకా రచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విమలసాహితీ సమితి అధినేత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జల్ది విద్యాధరరావు, ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న సిటీ కళాశాల ఆంధ్రాచార్యులు, శాఖాధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, చిత్రంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, కళావిఎస్.జనార్దనమూర్తి, జల్ది విద్యాధరరావు

# విదేశీ ఉద్యోగాల పేరిట నకిలీ వీసాలు, తప్పుడు పత్రాలు తయారుచేసే సంస్థలపై జాగ్రత్త

### నిరుద్యోగులకు సిసిఎస్ డిసిపి శ్వేత హెచ్చరిక

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** అమెరికా సహా పలు విదేశాలో ఉన్నత ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడతామని భావించే నిరుద్యోగుల విషయంలో నగరానికి చెందిన పలు కన్సల్టెన్సీ సంస్థలు అనేక అక్రమాలకు పాల్పడుతున్నాయని, ఈ విషయంలో నిరుద్యోగులు మరింత జాగ్రత్తగా వుండాలని సిసిఎస్ డిసిపి (సిట్ అండ్ క్రైం) శ్వేత కోరారు. ఇప్పటికే అనేక మంది నిరుద్యోగులు కోట్లాది రూపాయలను పోగొట్టుకోవడంతో పాటు విలువైన తమ సమయాన్ని వృధా చేసుకున్నారని, ఈ తరహా ఘటనలపై అనేక కేసులను నమోదు చేసుకున్న సిటీ పోలీసులు పలువురు నిందితులను అరెస్టు చేశారని ఆమె తెలిపారు. ఈ మేరకు శనివారం డిసిపి శ్వేత ఒక ప్రకట న విడుదల చేశారు. నగరంలో పలు కన్సల్టెన్సీలు నిరుద్యోగులను మోసం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. విదేశాల్లో జాబ్ వీసాలు ఇప్పిస్తామ ని, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మిస్తూ మంచి నైపుణ్యం కలిగిన యువకులను నియమించుకుంటున్న కన్సల్టెన్సీలు నిరుద్యోగులను తెలివిగా మోసం చేస్తున్నాయని ఆమె తెలిపారు.
ఈ క్రమంలోనే నకిలీ జాబ్ ఆఫర్ లెటర్లతో పాటు స్కాలర్ షిప్ లెటర్లు, స్పాన్సర్‌షిప్ లెటర్లు తయారు చేసుకుంటూ నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయలను దండుకుంటున్నాయని డిసిపి శ్వేత తెలిపారు. ఇందుకోసం డిజిటల్ అడ్వర్‌టైజ్‌మెంట్ ప్లాట్‌ఫారంలను వాడుకుంటున్నాయని, విదేశాల్లో తమకు కార్యాలయాలు వున్నాయని నమ్మిస్తున్నాయని ఆమె వెల్లడించారు. ఇలాంటి ఓ గోల్‌మాల్ సంస్థ రియాన్ వీసాస్ అండ్ ఇమ్మిగ్రేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగం చేసిన మాదాసు కుమార్ ఉదంతాన్ని డిసిపి ఉదహరించారు. యుకె, మాల్టా, కెనడా దేశాలలో జాబ్ వీసాలు ఇప్పిస్తానని వంద మందిని నమ్మించి 7.60 కోట్ల రూపాయలను వసూలు చేసి, వారిని నిండా ముంచాడని తెలిపారు. వారికి నకిలీ పత్రాలు ఇచ్చి విదేశాలకు పంపాడని, వారు ఇవి నిజమని నమ్మి ఆయా దేశాలకు వెళ్లి తాము మోసపోయామని తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారని డిసిపి తెలిపారు. దీనిపై రియాస్ వీసాస్ సంస్థపై కేసు నమోదు చేసి మాదాసు కుమార్ సహా ఇతరులను అరెస్టు చేశామని ఆమె తెలిపారు. ఇలాంటిదే సోమాజిగూడ లో గల హెక్సన్ మైగ్రేషన్ కన్సల్టన్సీ, హిమాయత్‌నగర్‌లోని కెరీర్ సొల్యూషన్స్, రే సెవెన్ ఎడ్యుకేషన్ అండ్ ఇమిగ్రేషన్, హోస్ట్ స్టోన్ కెరీర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ వీసా హెల్ప్ ప్రైవేట్ లిమిటెడ్, సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలపైనా కేసులు నమోదు చేశామని, ఈ రెండు కంపెనీలు కూడా అనేక మందిని మోసం చేశాయని, వీటి ప్రతినిధులను కూడా అరెస్టు చేశామని ఆమె తెలిపారు. విదేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లాలనుకునే వారు అన్ని విషయాలను ముందుగానే తెలుసుకోవాలని, కన్సల్టన్సీలను గుడ్డిగా నమ్మవద్దని ఆమె కోరారు. కన్సల్టన్సీలు ఇచ్చే హామీలు, లేఖలు, జాబ్ లెటర్లు, వీసాలు ఇలా అన్నింటిని ఒకటికి పదిమార్లు పరిశీలన చేసుకున్నాకే డబ్బులు చెల్లించాలని, ఆయా దేశాలకు వెళ్లాలని ఆమె కోరారు.

## నేటి నుంచి గోల్కొండ బోనాలు జాతర

### ఆగస్టు 4 దాకా ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** నగరంలోని గోల్కొండ కోటలో గల ప్రసిద్ధ జగదాంబ అమ్మవారి బోనాల వేడుకలు ఆదివారం నుంచి మొదలుకానున్నాయి. ఈ సందర్భంగా గోల్కొండ పరిధిలో గల పలు మార్గాలలో ఆదివారం నుంచి వచ్చే ఆగస్టు నెల నాలుగవ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. గోల్కొండ కోటలో అమ్మవారి దేవాలయంలో మొదటి పూజ ఆదివారం జ రగనుండగా రెండవ పూజ ఈ నెల 11వ తేదీన, మూడవ పూజ ఈనె 14వ తేదీన, నాలుగవ పూజ ఇదే నెల 18వ తేదీన, ఐదవ పూజ ఇదే నెల 21వ తేదీన, ఆర వ పూజ ఈనెల 25వ తేదీన, ఏడవ పూజ ఈనెల 28వ తేదీన ఎనిమిదవ పూజ ఆగస్టు ఒకటవ తేదీన, తొమ్మిదవ పూజ ఆగస్టు నాలుగవ తేదీన జరగనున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాందేవ్‌గూడ నుంచి మక్కయ్ దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు, లంగర్ హౌజ్ నుంచి ఫతే దర్వాజ మీదుగా గోల్కొండ కో ట వరకు, షేక్‌పేట్ నాలా నుంచి బంజారా దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు గల మార్గాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు భక్తుల రద్దీ ఎక్కువగా వుంటాయని, ఈ నేపథ్యంలో ఆ సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమయంలో ఈ మార్గాలలో ప్రయాణించే సాధారణ వాహనదారులు వేరే మార్గాలను ఎంచుకోవాలని ఆయన కోరారు.

### భక్తులు, సందర్శకుల కోసం పార్కింగ్ కేంద్రాలు

ఇదిలావుండగా గోల్కొండ కోటలో గల జగదాంబ అమ్మవారి బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులు, సందర్శకుల కోసం సిటీ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి వివరాలు ఇలావున్నాయి. రాందేవ్‌గూడ నుంచి మక్కయ్ దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎటిసి కేంద్రం (మిలటరీ గ్రౌండ్) వద్ద నిలపాల్సి వుంటుంది. లంగర్ హౌజ్ నుంచి ఫతే దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు వచ్చే భక్తులు తమ వాహనాలను రా ందేవ్‌గూడ వద్ద గల ఎటిసి కేంద్రం (మిలటరీ గ్రౌండ్) వద్ద నిలపాల్సి వుంటుంది.
ఈ మార్గంలో వచ్చే టూ, త్రి వీలర్లను అనుమతిస్తారు. షేక్‌పేట్ నాలా నుంచి బంజారా దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు భక్తులు తమ టూ వీలర్లను వాహనాలను ఇదే ప్రాంతంలోని గోల్ఫ్ కోర్టులో, త్రి, ఫోర్ వీలర్లను డెక్కన్ పార్క్‌లో నిల పాల్సి వుంటుంది. కాగా భక్తులతో పాటు వేడు కలు చూసేందుకు వచ్చే వారు తమ వాహనాలను పోలీసులు సూచించిన ప్రాంతాలలోనే నిలపాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ కోరారు. ఇష్టానుసారం వాహనాలను పార్కింగ్ చేసి వాహనదారులతో పాటు భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన కోరారు. ట్రాఫిక్‌కు సంబంధించి సమస్యలు తలెత్తితే 9010203626 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## నారాయణలో అధ్యాపకులుగా ఐఐటీయన్లు




**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** విద్యా రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులకి అనుగుణంగా రేపటితరం విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించేందుకు నారాయణ విద్యా సంస్థలు నడుంకట్టింది. విద్యార్థులకి అర్థవంతంగా విశ్లేషణాత్మకంగా బోధించే ఉపాధ్యాయులను, అధ్యాపకుల కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రఖ్యాత విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీల్లో బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ పూర్తి చేసిన 180 మంది ప్రతిభావంతులైన అభ్యర్థులను క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎంపిక చేసింది నారాయణ. నారాయణాస్ నవతరం పేరు మీద ప్రత్యేకంగా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను చేపట్టింది. విద్యార్థులను తమ లక్ష్యాల వైపు నడిపించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమైనది.
అలాగే ప్రతి అంశంపై విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక మరియు జీవితకాల అభ్యాసాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైంది. వివిధదశల్లో వివిధ ప్రక్రియల ద్వారా రేపటితరం అధ్యాపకులను తయారు చేయడం నారాయణలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతోంది. అన్ని ఎంట్రన్స్ లలో అత్యంత కీలకమైన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు బయాలజీ సబ్జెక్టులకి సంబంధించిన 180కి పైగా ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులను నారాయణ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా నియమించుకుంది. ప్రతిభావంతులైన నవతరం అభ్యర్థులను ప్రోత్సహించేందుకు నారాయణ విద్యా సంస్థ చొరవ తీసుకుందని నారాయణ విద్యా సంస్థ సీఈవో పునీత్ కొత్తప పేర్కొన్నారు. వీరి కోసం ప్రత్యేకంగా ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్టు తెలిపారు. ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అభ్యర్థుల్లో సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు మరియు స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం పెంపొందిస్తాయి అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అలాగే నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విజన్‌కి ఈ కార్యక్రమం అద్దంపడుతోందన్నారు. రాబోయే కాలంలోని అవసరాలను ముందే గుర్తించి నేటి నుంచే వనరులను సమకూర్చుకోవడం నారాయణ ముందు చూపుకు నిదర్శనమన్నారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు తప్పనిసరిగా కలిగి ఉండవలసిన ముఖ్య లక్షణాలను గురించి వివరించారు. నారాయణ పని వాతావరణంలో ఉండే వివిధ అంతర్భాగాలను గురించి తెలిపారు. అలాగే జైపూర్‌లోని కోచింగ్ సెంటర్‌ల చీఫ్ అకడమిక్ ఆఫీసర్ ఆశిష్ అరోరా మాట్లాడుతూ రాబోయే తరాలను విజయంవైపు నడిపించాల్సిన బాధ్యత సెలక్ట్ అయిన అభ్యర్థులపై ఉందన్నారు. చీఫ్ అకడమిక్ హెడ్ ప్రమీల మాట్లాడుతూ 180 మంది ట్రైనీలను నియమించుకున్నందుకు హెచ్‌ఆర్ బృందాన్ని అభినందించారు. అలాగే నారాయణ గ్రూప్ విజయాల గురించి ప్రసంగించారు. వేదవతి సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ మరియు సైకాలజీ గురించి ప్రసంగించారు. హెచ్‌ఆర్ విభాగాధిపతి రమేష్ హెచ్‌ఆర్ విధానాలపై విలువైన సమాచారాన్ని పంచుకున్నారు. రాబోయే 90 రోజుల్లో ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులను తరగతి గది శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వబోతున్నట్టు ఈ ట్రైనింగ్‌లో నారాయణ రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లకు అనుగుణంగా బోధన, మైక్రోషెడ్యూల్ రూపకల్పన, స్టడీ మెటీరియల్ తయారు చేయడం, ప్రశ్నాపత్రాల రూపకల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు సమర్థవంతమైన శిక్షణ అందించే అధ్యాపకుడిగా మార్చడమే నారాయణ విద్యా సంస్థల ధ్యేయమన్నారు. అనంతరం నారాయణ బ్రాంచీల్లో క్లాస్‌రూమ్ శిక్షణపై అవగాహన కల్పించడానికి 6 నెలలపాటు బ్రాంచీలకు పంపుతామని తెలిపారు. ఇది నారాయణలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుద్యోగుల డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డి చర్చించాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** నిరుద్యోగ డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిమాండ్ల పరిష్కారానికి నిరుద్యగులు చేస్తున్న ఉద్యమాన్ని వక్రీకరించి ఎదురుదాడి దిగడం సమంజసం కాదన్నారు. ప్రజాసమస్యలపై ఉద్యమం చేసే హక్కు ప్రతిరాజకీయ పార్టీకి, ప్రజాసంఘానికి ఉందని, రాజకీయ పార్టీలు -ప్రజాసంఘాలు ప్రజలన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాడికి ఉన్నాయని తప్పా ప్రభుత్వానికి బాకా కట్టడానికి కాదన్నారు. ముఖ్యంగా గ్రూప్1 సర్వీస్ కింద 503 పోస్టులను ప్రకటించారని కానీ డైరెక్ట్ రిక్రూట్‌కోటా పోస్టులు కరెక్ట్‌గా లెక్కిస్తే 1600వరకు పోస్టులు ఉంటాయన్నారు. అలాగే గ్రూప్2లో 2200లకుపైగా పోస్టులకు ఖాళీగా ఉంటే కేవలం 783 పోస్టులనే భర్తీచేస్తున్నట్లు ప్రకటించారన్నారు. అలాగే గ్రూప్3లో 3వేలకు పైగా ఖాళీలు ఉంటే 1389 ప్రకటించారన్నారు. అంతేకాకుండా గ్రూప్4లో 25వేలకు పైగా ఉన్న ఖాళీలల్లో కేవలం 8500 పోస్టులను ప్రకటించారన్నారు. అలాగే పిఆర్‌సి రిపోర్టు ప్రకారం టీచర్‌పోస్టులు 25వేల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కావున నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లు న్యాయమైనవని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులు, నిరుద్యోగులతో చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, అంజి, గొరిగే మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ, రేగుల మధుసూధన్ రావు, అనంతయ్య, రాజేందర్, సతీష్‌కుమార్, బలరామ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుంది

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం శుభసూచకం అన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చ జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఇరు రాష్ట్రాల్లో సిఎంలు మాట్లాడుతుంటే దీనికి రాజకీయంగా ఉపయోగించుకుని బురద జల్లాలని బిఆర్ఎస్ చూస్తున్నారన్నారు. కెసిఆర్, ఆయన పరివారానికి మనసున పట్టడం లేదన్నారు. కెసిఆర్, జగన్ పదేళ్ల స్వార్థ రాజకీయాలు కోసం సమస్యల పరిష్కారం కోసం చర్చ చేయలేదన్నారు. సిఎంగా కెసిఆర్‌గా ఉన్నప్పుడే ఏడు మండలాలు ఆంధ్రలో కలిపారు కదా అన్నారు. హంతకులే సంతాపం తెలిపినట్లు చేస్తున్నారన్నారు. పార్టీలు వేరు, ప్రభుత్వాలు వేరు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేస్తుందన్నారు. ఇరు రాష్ట్రాల సిఎంల భేటిని వివాదం చేయాలని చూస్తున్నారన్నారు.

## విద్యుత్ కోసం రూ.60 వేల కోట్ల పెట్టుబడి

### థర్మల్ విద్యుత్ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ వెల్లడి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగంలోని థర్మల్ పవర్ కంపెనీ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ విద్యుత్ కోసం దాదాపు 50 నుండి 60 వేల కోట్ల రూపాయల వరకూ పెట్టుబడి పెట్ట నుంది. ఇందులో సోలార్ పవర్ నిమిత్తం 20 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు నిర్ణయించింది. ఈ మొత్తాన్ని వచ్చే ఆరేళ్లలో అంటే 2030 సంవత్సరం నాటికి పెట్టుబడి పెట్టనుంది. ఈ మొత్తంతో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ 4 వేల మెగావాట్ల సోలర్ కెపాసిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఈ మేరకు ఒక ప్రకటనలో వెల్లడించింది. మొత్తంగా థర్మల్, పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, సోలార్ కరెంటు ఉత్పత్తికి 2030 నాటికి 50 వేల కోట్ల రూపాయల నుండి 60 వేల కోట్ల రూపాయల వరకూ నిధులు వ్యయం చేయనుంది. థర్మల్, గ్రీన్ ఎనర్జీ కెపాసిటీని అదనంగా 10 వేల మెగా వాట్లు పెంచుకోవాలని ఆలోచన చేస్తోంది.

# పూర్తి బడ్జెట్లో రైతులకు రూ.40 వేల కోట్లు

ఒక్కో రుణ మాఫీకే రూ.30 వేల కోట్లు

రైతు బీమాకు రూ.1,500 కోట్లు

భరోసాకు రూ.4.800 కోట్లు

2024-25 పూర్తి అంచనా బడ్జెట్‌పై ఆర్థిక శాఖ కసరత్తు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రైతు పథకాల నిమిత్తం 2024-25 పూర్తి స్థాయి అంచనా బడ్జెట్లో దాదాపు 40 వేల కోట్ల రూపాయల మేర కేటాయించేందుకు ఆర్థిక శాఖ ఆలోచన చేస్తోంది. ఇప్పటికే పూర్తి స్థాయి బడ్జెట్‌పై కసరత్తు చేస్తున్న అధికారులు ప్రత్యేకించి రైతు సంక్షేమ పథకాలపై దృష్టిసారించారు. ప్రధానంగా రుణ మాఫీ, రైతు బీమా, రైతు భరోసా, పంటల బీమా పథకాలకు సంబంధించి దాదాపు 40 వేల కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇందులో ఒక్క రుణ మాఫీకే దాదాపు 30 వేల కోటన రూపాయల వరకూ అవసరం అవుతాయని లెక్కకడుతున్నారు. అసలు, వడ్డీ కలిపి ఏక మొత్తంగా 2 లక్షల రూపాయల వరకూ రుణాలను ఆగస్టు 15వ తేదీ లోగా మాఫీ చేయనున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ సర్కార్ ప్రకటించింది. అలాగే రైతు భరోసా కింద ఎకరానికి 7,500 రూపాయలు చొప్పున ఈ పథకానికి దాదాపు 4,800 కోట్ల రూపాయల వరకూ అవసరం అవుతాయని అంచనా. అలాగే రైతు బీమా పథకానికి జీవిత బీమా సంస్థకు చెల్లించాల్సిన రైతుల ప్రీమియం కింద సుమారు 1,400 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటుంది. అంతేకాకుండా పంటల బీమా నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా వానాకాలం, యాసంగి సీజన్లకు సుమారు 3,000 కోట్ల రూపాయల మేర భరించాల్సి ఉండే అవకాశాలు ఉన్నాయి. ఫసల్ బీమా యోజన కింద హెక్టారుకు పంటలను బట్టి రైతు వాటా కింద దాదాపు 1,000 రూపాయల నుండి 1,600 రూపాయల వరకూ ఉంటుంది. బీమా మొత్తంలో వానాకాలం పంటలకు 2 శాతం, యాసంగి పంటలకు 1.5 శాతం, వాణిజ్య పంటలకు 5 శాతం ప్రీమియంను రైతు చెల్లించాల్సి ఉండగా, దీన్ని రాష్ట్ర సర్కారే భరించనుంది. ఇందుకు అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు జరపాలని నిర్ణయించారు. కాగా ఇందుకు అవసరమైన నిధుల సేకరణ విషయంలోనూ అధికారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. బాండ్ల వేలం ద్వారా అప్పులు చేయడం, భూముల తాకట్టు, భూముల విలువ పెంపు, పన్నుల వసూళ్లలో లీకేజీలు అరికట్టడం తదితర వాటి ద్వారా నిధులను పెద్ద ఎత్తున నిధులను సేకరించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా గతంలో జరిపిన కేటాయింపులను సవరించే పనిలో ఆర్థిక శాఖ నిమగ్నమైంది. ఓట్ ఆన్ అకౌంట్‌లో ఆరు గ్యారంటీలకు 53,196 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఇందులో ప్రధానంగా రుణ మాఫీకి 10 వేల కోట్ల రూపాయలు, రైతు భరోసాకు 15 వేల కోట్ల రూపాయలు కేటాయింపులు చేసింది. అయితే తాజాగా పూర్తి స్థాయి బడ్జెట్‌లో రైతు పథకాలకు కేటాయింపులు సవరించనున్నట్లు ఆర్థికశాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతరాష్ట్ర స్మగ్లర్లు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 6.960 కిలోల గంజాయిని జప్తు చేశారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర దీనికి సంబంధించిన వివరాలను శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. ఒడిషా గజపతి ప్రాంతానికి చెందిన ఎవతేరియ పరిచ్చ (40), బుద్ధదేవ్ నాయక్ (44), చందన్‌కుమార్ స్వేల్ సింగ్ (27)లు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లు. ఈ ముగ్గురు ఒడిషా నుంచి తరచూ గంజాయిని రైలులో హైదరాబాద్‌కు తరలిస్తూ ఇక్కడ అమ్ముతుంటారు. ఇంతకు ముందు పలుమార్లు ఇలాగే గంజాయి స్మగ్లింగ్ చేసిన ఈ ముగ్గురు తాజాగా మరోమారు 6.960 కిలోల గంజాయిని ఒడిషా నుంచి రైల్లో సికింద్రాబాద్‌కు తరలించారు. దీనిని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పక్కనే గల జీ హోటల్‌లో వుంచి కొనేవారి కోసం వేచివుండగా దీనిపై సమాచారం అందుకున్న సౌత్, వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద వున్న గంజాయితో పాటు మూడు సెల్ ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం గోపాలపురం పోలీసులకు అప్పగించారు.



## ఎటూతేలని పంచాయితీని చిటికెలో పరిష్కరించిన గేదె

**ప్రతాప్‌గఢ్(యుపి),జులై 6:** పోలీసుల సమక్షంలో ఎటూ తేలని ఒక పంచాయతీని ఒక గేదె చిటికలోనే పరిష్కరించింది. దీనితో ఆ గేదెవల్ల తలెత్తిన వివాదం చివరకు గేదెద్వారానే సద్దుమణిగింది. జిల్లాలోని రాయ్ అస్కరాన్‌పూర్ గ్రామానికి చెందిన నంద్‌లాల్ సరోజ్‌కు చెందిన ఒక గేదె మూడు రోజుల కిందట దారితప్పింది. మేతకోసం బయటకువెళ్లి తిరిగి ఇంటికి చేరుకోకుండా కొంత దూరంలో ఉన్న పురే హరికేష్ గ్రామంలో సంచరించింది. దీన్ని గమనించిన హనుమాన్‌సరోజ్ అనే గ్రామస్తుడు దాన్ని పట్టుకుని ఇంట్లో కట్టేసుకున్నాడు. మూడురోజుల పాటు గేదె కోసం గాలించిన నంద్‌లాల్ ఎట్టకేలకు తన గేదె హనుమాన్ సరోజ్‌వద్ద ఉందని గుర్తించాడు. గేదెను తిరిగి ఇవ్వాలని కోరగా ఆతడు నిరాకరించి ఆగేదె తనదేనని బుకాయించాడు. దీనితో నంద్‌లాల్ సమీపంలోని మహేష్‌గంజ్‌పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు. గేదెతోపాటు హనుమాన్ సరోజ్‌ను స్టేషన్‌కు పిలిపించగా అక్కడ కూడా ఆ గేదె తనదేనంటూ చెప్పాడు. కొన్ని గంటలపాటు ఈ తతంగం నడిచినా పంచాయతీ తెగలేదు. చివరకు పోలీసులు గేదెను రోడ్డుపై వదిలేయాలని సూచించారు. ఎవరి ఇంటికి గేదె వెళితే వారే దాని అసలైన యజమానిగా ప్రకటిస్తామన్నారు. ఇందుకు నంద్‌లాల్, హనుమాన్‌తోపాటు గ్రామస్తులు కూడా అంగీకరించారు. దీనితో వాళ్లిద్దరినీ పోలీసులు వారి గ్రామాలకు వెళ్లే మార్గాలకు వ్యతిరేక దిశలో నిలబడాలని సూచించారు. అనంతరం గేదెను స్టేషన్ నుంచి విడిచి పెట్టగా నేరుగా రాయ్ అస్కరాన్‌పూర్ గ్రామం వైపు నంద్‌లాల్‌ను అనుసరిస్తూ వెళ్లింది. దీనితో గేదెను నంద్‌లాల్‌కు పోలీసులు అప్పగించారు. గేదె తనదంటూ బుకాయించిన హనుమాన్ సరోజ్‌ను పోలీసుల తోపాటు గ్రామస్తులు కూడా మందలించారు.

# న్యాయవిద్యలో 'నల్సార్' అగ్రశ్రేణి

## తెలంగాణ హైకోర్టు భవనాలకు, నల్సార్‌కు ప్రభుత్వసాయం అందిస్తాం:మంత్రి ఉత్తమ్

### ప్రముఖులకు అవార్డుల ప్రదానం: పాల్గొన్న హైకోర్టు సిజె జస్టిస్ అలోక్ అరాధే

**శామీర్‌పేట, జూలై 6, ప్రభాతవార్త:** న్యాయవిద్యను అందించటంలో దేశంలోనే నల్సార్ ముందంజలో ఉంటూ మంచి గుర్తింపును పొందిందని, నల్సార్‌కు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని, అదే విధంగ రాజేంద్ర నగర్‌లో తెలంగాణ హైకోర్టు నూతనభవన నిర్మాణంకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని రాష్ట్ర ఇరిగేషన్,సివిల్‌సప్లయి శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో క్యాపిటల్ ఫౌండేషన్ వార్షిక ఉపన్యాసం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. అదే విధంగ నల్సార్‌లో తొలిసారిగ తెలుగులో రాజ్యాంగంపై అవగాహన కోసం అందుబాటులో ఉండే విధంగ కోర్సును ఆరంభిస్తున్నందున రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అదే విధంగ క్యాపిటల్ పౌండేషన్ వారు ప్రముఖులకు అందజేసిన అవార్డులను, ప్రశంప పత్రాలను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే,రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అటార్నీజనరల్ ఆఫ్ ఇండియా వెంకటరమణి, క్యాపిటల్ ఫౌండేషన్ చైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎకె పట్నాయక్‌లు ప్రముఖులకు అవార్డులను అందజేశారు. ఆ తరువాత పుస్తకాలను ఆవిష్కరించారు. నల్సార్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ వార్షిక ఉపన్యాసం, అవార్డులు 2024 కార్యక్రమం చైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎకె పట్నాయక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ నల్సార్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నల్సార్‌లో స్థానికులకు 20శాతం రిజర్వేషన్లుఅందిస్తుందని అభినందనీయమని, ప్రభుత్వ సహకారం ఉంటుందని ఆయన అన్నారు. అదే విధంగ తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని, రాజేంద్రనగర్‌లో సుమారు 100ఎకరాల్లో హైకోర్టు నిర్మించుకోవటానికి స్థలం కేటాయించటం జరిగిందన్నారు. జస్టిస్ ఎకె పట్నాయక్, అటార్నీజనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఆర్.వెంకటరమణిలు టెక్నాలజీ లా, హ్యూమానిటి అనే అంశంపై క్యాపిటల్ ఫౌండేషన్ వార్షిక ఉపన్యాసాన్ని అందించారు.ప్రముఖులకు అవార్డులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పది మంది గ్రహీతలకు క్యాపిటల్ ఫౌండేషన్ అవార్డులను అందజేశారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే జస్టిస్ జెఎస్ వర్మ జాతీయ అవార్డును పొందారు. అదే విధంగా పలువురు న్యాయమూర్తులు, సామాజిక వక్తలు, ప్రముఖులు అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్సార్ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు పాల్గొని ప్రముఖుల సేవలను పొందిన గుర్తింపు లను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొ. పురుషోత్తంరెడ్డి, పలువురు న్యాయ మూర్తులు, మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రముఖులు, సామాజిక వక్తలు, పలువురు నల్సార్ రిజిస్ట్రార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం శామీర్‌పేటలోని నల్సార్ లాయూనివర్సిటీ జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రముఖులకు అవార్డులను అందజేసిన తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాదే, మంత్రి ఉత్తమ్, జస్టిస్ ఎకె పట్నాయక్, అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా వెంకటరమణి తదితరులు

## ఫతేమైదాన్ గేటు వద్ద బెంజ్ కారు దగ్ధం



**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 6 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో ఒక వైపు వర్షాలు, మరొక వైపు సిజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో నగర నడిబోడ్డున పట్టపగలు ఒక కారు దగ్ధమైన సంఘటన సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎల్‌బి స్టేడియం ఫతేమై దాన్ గేటు వద్ద ఒక్కసారిగా బెంజ్ కారులో భారీగా చెలరేగిన మంటలతో స్థానికులుతీవ్రమైన భయాందోళనలకు గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన ఎల్‌బి స్టేడియం సిబ్బంది పోలీసులకు, అగ్నిమాపక దళంకు సమాచారమందించారు.దీంతో వారు హుటాహుటిన అక్కడకు చేరుకుని ఫైర్ ఇంజన్ సహా యంతో మంటలను ఆర్పివేశారు. అదృష్టవ శాత్తు ఏలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఊపిరి పిల్చుకున్నారు.



## అర్థాంతరంగా ముగిసిన జిహెచ్‌ఎంసి కౌన్సిల్ సమావేశం

### ప్రజాసమస్యలపై చర్చించకుండానే సభ వాయిదా

**హైదరాబాద్, జులై 6,ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి తొమ్మిదవ కౌన్సిల్ సమావేశం అర్థాంతరంగా ముగిసింది.మేయర్ విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి బిఆర్‌ఎస్, బిజెపి, ఎంఐఎం, కార్పొరేటర్లతోపాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా మాజీ మంత్రి తలసాని, మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌లతోపాటు గ్రేటర్‌పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కమిషనర్ ఆమ్రపాలి తోపాటు ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమిషనర్లు హాజరయ్యారు. సభ ప్రారంభమైన 5నిమిషాలకే మేయర్ ప్రసంగిస్తుండగా బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పార్టీ ఫిరాయించిన మేయర్, డిప్యూటీ మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పోడియం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.దీంతో మేయర్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. ఆ తరువాత కౌన్సిల్ ఎజెండా వారీగా చర్చను ప్రారంభించగా బిఆర్‌ఎస్, బిజెపి కార్పొరేటర్లు మరోమారు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7నెలలు గడిచినా డివిజన్లలో సమస్యలు పరిష్కారం కావడం లేదని ,బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు నిధులు కేటాయించకుండా ఆపేశారని ,అధికారుల చుట్టూ తిరిగితే మంత్రి పొన్నం ప్రభాకర్ నుంచి లేఖ తీసుకురావాలని కోరుతున్నట్లు బిఆర్‌ఎస్ కార్పొరేటర్ మన్నెకవిత మాట్లాడంతో బిఆర్‌ఎస్ కాంగ్రెస్ మధ్య వాగ్వాదం జరిగింది. అలాగే జలమండలి ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వల్ల నగరంలోని చాలాప్రాంతాల్లో తాగునీరు కలుషితం అవుతుందని, సమ్యను పరిష్కరించాల్సిన అధికారులు కౌన్సిల్ సమావేశానికి ఎలా గైర్హాజరవుతూరని కార్పొరేటర్లు మేయర్‌ను నిలదీశారు. అలాగే బిజెపి నేతల ప్లకార్డుల్లో తమనేత ఫోటోను తీసే యాలంటూ ఎంఐఎంనేతలు బాహాబాహీకి దిగారు. దీంతో అటు కాంగ్రెస్ -బిఆర్‌ఎస్, ఇటు బిజెపి -ఎంఐఎంల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో మేయర్ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## బోనస్ పొందే సన్న రకం వరి వంగడాల జాబితా సిద్ధం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తామని తెలంగాణ సర్కార్ ప్రకటించిన నేపథ్యంలో అందులోకి ఏ రకాల వంగడాలు వస్తాయనేది ఒక కొలిక్కి వచ్చింది. వ్యవసాయ శాఖ ఏర్పాటున చేసిన నిపుణుల కమిటీ దీనిపై కసరత్తు చేసి సర్కార్ బోనస్ అందించే సన్న రకం వరి వంగడాల జాబితాను సిద్ధం చేసింది. ఈ సన్నాల్లో 40 పబ్లిక్ వెరైటీలతో పాటు, మరికొన్ని ప్రైవేటు రకాల వంగడాలు కూడా ఉన్నాయి. కాగా ఈ వానాకాలం మార్కెటింగ్ సీజను నుండే బోనస్ అమల్లోకి రానుంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మాత్రమే క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వనుంది. ఈ పంట కాలానికి సంబంధించి ఎ గ్రేడ్‌కు క్వింటాలుకు 2,329 రూపాయలు, సాధారణ రకానికి 2,300 రూపాయలు చొప్పున కేంద్రం వరికి కనీస మద్దతు ధరలు ప్రకటించింది. అయితే తెలంగాణలో ఈ మద్దతు ధరను కలిపితే క్వింటాలు 2,829 రూపాయలకు చేరుకోనుంది. దీన్ని త్వరలో ప్రభుత్వం ప్రకటించనుంది.

## ధాన్యం సొమ్ము రూ.12 లక్షలు స్వాహా

### తిరిగి రైతులకు చెల్లించిన సహకార సంఘం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రైతుల ధాన్యం అమ్మకం సొమ్ములను కాజేసిన సంఘటనలో అధికారుల ఆదేశాలతో తిరిగి చెల్లించిన సంఘటన జరిగింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోని పొనకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని బాదంపల్లి గ్రామంలో యాసంగిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కొందరు రైతులు అమ్మిన ధాన్యం సొమ్ము 12లక్షల రూపాయల మేర గోల్‌మాల్ జరిగింది. ఈవిషయమై ఫిర్యాదులు రావడంతో సహకార శాఖ అధికారులు రంగంలోకి దిగి విచారణ చేశారు. రైతులు, సహకార సంఘం కార్యదర్శి, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జిలను వేర్వేరుగా విచారించారు. దీంతో 14 మంది రైతులకు చెందిన 11 లక్షల 85 వేల రూపాయల మేర ధాన్యం సొమ్మును ఇతర రైతుల బ్యాంకు ఖాతాల్లోకి మార్చి కేంద్రం ఇంచార్జి కాజేశాడని నిర్ధారించారు. చివరకు కాజేసిన 11లక్షల 85 వేల రూపాయలను రైతులకు ఇచ్చేందుకు కేంద్రం ఇన్‌ఛార్జి ఒప్పుకున్నాడు. ఈ నేపథ్యంలో రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో సహకార సంఘం పాలకవర్గం జోక్యం చేసుకుని కేంద్రం ఇన్‌చార్జి ప్రైవేటు వ్యక్తి కావడంతో అతని సంతకాలతో స్వాహా చేసిన మొత్తానికి చెక్కులను రాయించుకుని భద్రపరిచారు. తదుపరి సొసైటీ కార్యదర్శిని ఒప్పించి 14మంది రైతులకు ఎవరికి ఎంత ఇవ్వాలో ఆ చెక్కులపై రాసి ఈ నెల 20వ తేదీన డ్రాచేసుకునే విధంగా ఇచ్చారు. ఇదే సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# సూరత్‌లో కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

### శిథిలాల కింద చిక్కుకున్న 15 మంది



**సూరత్, జులై 6:** గుజరాత్‌లోని సూరత్‌సమీపంలోని సచిన్‌పాలి గ్రామంలో ఆరంతస్తుల భవనం కుప్పకూలింది. శిథిలాల కింద చిక్కుకున్న 15 మందిని బయటికి తీసారు. వీరికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గడచిన కొన్ని రోజులుగా కుంభవృష్టి వర్షాలు కురుస్తుండటంతో పురాతనభవనాలకు ప్రమాదాలు నెలకొన్నాయి. అయితే కూలినభవనం కేవలం ఎనిమిదేళ్లక్రితమే నిర్మించారు. కూలిపోయిన శిథిలాలపై భవనం పైకప్పు పడింది. కూలుతున్న సమయంలో భవనంలో ఐదు కుటుంబాలు ఉన్నాయని తేలింది. దీనితో ఈ శిథిలాల కింద మరి కొందరు ఉండి ఉండవచ్చని అధికారులు అనుమా నిస్తున్నారు. పోలీసులు, అగ్నిపమాపకశాఖ అధికారులు స్పాట్‌కు హుటాహుటిన తరలివెళ్లారు. ముందు శిథిలాలకింద చిక్కుకుపోయిన వారిని వెలికితీసి గాయాలపాలయినవారిని ఆసుపత్రుల్లోచేర్పించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం కూడా ప్రమాదస్థలానికిచేరుకుని చర్యలు చేపట్టింది. పాతభవనంకాకపోయినా శిథిలా వస్థలో ఉందని, ఎక్కువ ఫ్లాట్లు భవనంలో ఖాళీగానే ఉన్నాయని పోలీసులు చెపుతున్నారు. సూరత్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ సౌరభ్ పార్గి మాట్లాడుతూ ఆరంతస్తుల భవనం కుప్పకూలిందని, ఒకమహిళను వెలికి తీసి చికిత్సకోసం తరలించామని చెప్పారు.

ఆమె వివరాల ప్రకారం ఐదా రుగురు భవనం శిథిలాలకింద ఉండి ఉంటారని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్,ఎస్టీఆర్ఎఫ్‌బృందాలు రంగంలోకి దిగి ముందు శిథిలాలను తొలగిస్తున్నాయి. సూరత్ కమిషనర్ అనుపమ్‌సింగ్ గెహ్లోత్ మాట్లాడుతూ ఈ రాత్రికే శిథిలాలకింద చిక్కుకున్నవారిని వెలికి తీస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఇప్పటికీ శిథిలాల కిందనుంచి అరుపులు వినపడుతున్నాయని గంట రెం డుగంటల్లోపు వారిని వెలికి తీసుకురాగలమని చెప్పారు. కూలి పోవడానికి గల కారణాలపై అధికారయంత్రాంగం విచారణ చేపట్టింది.

# ములుగు జిల్లాలో నిలిచిపోయిన సిఎంఆర్ మిల్లింగ్?

### లోప భూయిష్టంగా మిక్స్‌డ్ ఇండికేషన్ కలర్ పరీక్ష

**ములుగు, జూలై 6, ప్రభాతవార్త :** బియ్యం పాసింగ్‌లో ఎఫ్‌సిఐ కొర్రీలతో ములుగు జిల్లాలో సిఎంఆర్ మిల్లింగ్ నిలిచిపోయింది. 34 మంది రైస్ మిల్లర్లు సిఎంఆర్ చేయలేమని అంటున్నారు. సిఎంఆర్ మిల్లింగ్ చేయలేమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు వాసుదేవ రెడ్డి, కోశాధికారి ఆరె విజేందర్ లతో పాటు అసోసియేషన్ సభ్యులు ఇటీవల ములుగు అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీని కలిసి వినతి పత్రం అంజేశారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైస్ మిల్లర్లు జిల్లాకు 129698.920 ఎంటీఎస్ (2996 ఏసికె) ధాన్యంను దిగుమతి చేసుకున్నారు. మిల్లింగ్‌ను జనవరి 2న ప్రారంభించుట వలన మిల్లింగ్ జరిగి జూన్ నెలకి 80 శాతం పూర్తి అయినది. రా రైస్ మిల్లింగ్‌కు డిసెంబర్ నుండి మార్చి వరకు అనువైనది. అలాంటిది ఎఫ్‌సిఐ సంవత్సరం కాలం వృథా చేశారు. మార్చి మొదటి వారంలో మిల్లింగ్‌కు అనుమతిస్తే హమాలీ అంతా బీహార్ నుండి రావాల్సి ఉంటుంది. మార్చి నెలాఖరుకు వచ్చే హోలీ పండుగ తర్వాత వస్తామని చెప్పి దాదాపు 2 నెలల కాలయాపన జరిగిందని వినతి పత్రంలో వెల్లడించారు. మే నెల నుండి మిల్లింగ్ మొదలు పెడితే అప్పటికే ధాన్యం సేకరించి 5 నెలలు కావస్తున్నందున అధిక ఉష్ణోగ్రతలకు సరిగా పాలిష్ రాక, మిల్లింగ్ ఆలస్యమైంది. ఈ సంవత్సరం ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉండటం డిస్ కలర్, డ్యామేజ్ కలర్ బియ్యం ఎఫ్‌సిఐ నాణ్యతా ప్రమాణాలకు మించి రావడంతో బియ్యం లారీలు అధిక సంఖ్యలో రిజెక్ట్ అయినవి. దీనిని నివారించుటకు అధిక పాలిష్ కోసం ప్రయత్నిస్తే నూక శాతం బాగా పెరిగి 1 ఏసికేకు 40 క్వింటాల నుండి 50 క్వింటాల నూకలు వచ్చి, తీవ్రంగా నష్టపోతు న్నామని తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో నత్తనడక నడుస్తున్న ఇండస్ట్రీకి ఎఫ్‌సిఐ నిర్వహించే మిక్స్‌డు ఇండికేషన్ కలర్ టెస్ట్ (ఎంఐటి పరీక్ష) లో సిఎంఆర్ విఫలం కావడం వలన రైస్ మిల్లర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నెల 29న ములుగు జిల్లాకు చెందిన 5 మిల్లులకు సంబంధించిన సిఎంఆర్ ఎంఐటి పరీక్షలో విఫలం కావడంతో రిజెక్ట్ అయ్యాయి. ఒకసారి ఒక సిఎంఆర్ బండి రిజెక్ట్ అయితే ఆ రైస్ మిల్లర్ సుమారు రూ. 89 వేలు నష్టపోవాల్సి వస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.ఎఫ్‌సిఐ చేపట్టే మిక్స్‌డు ఇండికేషన్ కలర్ టెస్ట్ లోప భూయిష్టంగా ఉందని రైస్ మిల్లర్స్ పేర్కొంటున్నారు. ఎఫ్‌సిఐ ప్రకారం ఫ్రెష్ మిల్లింగ్ చేసి పంపితేనే ఆకు పచ్చ రంగు వస్తుందని, కొద్దిగా ఆలస్యమైతే అవకాడో రంగు వస్తుందని, వీటిని మాత్రమే ఎఫ్‌సిఐ అంగికరిస్తుందని తెలిపారు. ఎఫ్‌సిఐ మిట్ పరీక్షలో పసుపు రంగు వస్తే అవి పూర్తిగా పాత బియ్యంగా నిర్ధారించి, పీడీఎఫ్ బియ్యంగా భావించి వాటిని పాస్ చెయ్యమని అంటున్నారని మిల్లర్లు చెబుతున్నారు. జిల్లాలో ఫ్రెష్ మిల్లింగ్ చేసి పంపినా పసుపు రంగు వస్తుందని, ఈ సంవత్సరం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సుమారు 60 శాతం సిఎంఆర్ మాత్రమే చేయగలిగామని ఇంకా 40 శాతం ధాన్యం మిల్లుల్లో నిలువ ఉందని ఇప్పుడున్న పరిస్థితిలో సిఎంఆర్ చేయలేమని మిల్లర్స్ అసోసియేషన్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న ధాన్యం మొత్తాన్ని సివిల్ సప్లై కార్పొరేషన్‌కు కేటాయించాలని లేదా ఎంఐటి పరీక్షతో సంబందం లేకుండా ఎఫ్‌సిఐ లో బండ్లు పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో వర్షాల కారణంగా ధాన్యం మరింత డ్యామేజి అయి మిల్లర్స్ నష్టపోయి, డిఫాల్టర్‌లుగా మిగిలిపోతారని తెలిపారు.



## బదలీల్లో 40% టార్గెట్: ఆందోళనలో ఉద్యోగులు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణలో చేయతలపెట్టిన సాధారణ బదిలీల్లో ట్విట్ చోటు చేసుకుంది. కేవలం 40 శాతం మించి ఉద్యోగులను బదిలీ చేయవద్దని నిబంధన తెరముందుకు వచ్చింది. తాజాగా ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల్లో ఈ లక్ష్యానిన నిర్ధేశించడంతో సుదీర్ఘకాలంగా బదిలీలకై ఎదురు చూస్తున్న ఉద్యోగులకు అనిశపాతమైంది. ఒక ఉద్యోగి గరిష్టంగా నాలుగేళ్ల దాటితే బదిలీ తప్పనిసరి అనే కండిషన్ పెట్టింది. అయితే తాజాగా 40 శాతం మించి ట్రాన్సర్ చేయవద్దని స్పష్టం చేయడంతో తప్పనిసరి బదిలీ కేటగిరిలో ఉన్న పలువురు ఉద్యోగులకు స్థాన చలనం కలిగే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఈ నిబంధన పట్ల ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నాలుగేళ్ల దాటి ఒకే చోట పనిచేస్తున్న జిల్లా కేడర్ ఉద్యోగులు 10 మంది ఉంటే వీరిలో కేవలం 4గురికి మాత్రమే బదిలీకి అవకాశం ఉంటుంది. మరో పక్క రాష్ట్రంలో సాధారణ బదిలీలు జరిగి దాదాపు 6 సంవత్సరాలు అవుతున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. దీంతో నాలుగేళ్ల సర్వీసు దాటిన ఉద్యోగులకు బదిలీ అవకాశం కల్పించడంతో వారిలో మెజార్టీ శాతం తప్పనిసరి బదిలీ కేటగిరిలో అర్హత సాధించే వీలుంది. కానీ 40 శాతం మందికి మాత్రమే అవకాశం కల్పిస్తే కేవలం కొందరు సీనియర్లకు మాత్రమే స్థానచలనం కలుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కాగా సాధారణ బదిలీ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర, మల్టీ జోనల్, జోనల్, జిల్లా కేడర్ బదిలీలు జరగనున్నాయి. దీనికి సంబంధించి విభాగాల వారీగా కేడర్ యూనిట్ ప్రకారం బదిలీలకు అర్హులైన ఉద్యోగుల జాబితాను రూపొందించే పనిలో సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బండిసంజయ్ చిత్రంలో ఎమ్మెల్యే తలసాని

## ఎమ్మెల్యే తలసానిని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ (అడ్డగుట్ట), జులై 6 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. ఇటీవల తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షులు శంకర్ యాదవ్ మరణించిన నేపథ్యంలో బండి సంజయ్ వెస్ట్‌మారెడ్‌పల్లిలోని శంకర్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తలసానితో పాటు శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీజేపీ కార్పోరేటర్లు దీపిక, చీర సుచిత్ర, బీఆర్‌ఎస్ నాయకులు తలసాని సాయికిరణ్ యాదవ్, శంకర్ యాదవ్ సోదరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ బెయిల్ నిలిపివేతపై 150 మంది లాయర్ల నిరసన

### చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌కు లేఖ

**న్యూఢిల్లీ,జులై 6:** లిక్కర్‌పాలసీ కుంభకోణంకేసులో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు ట్రయల్‌కోర్టుమంజూరుచేసిన బెయిల్ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు నిలిపివేయడంపై 150 మంది న్యాయవాదులు ఆందోళన వ్యక్తంచేసారు. కోర్టులు ఆచరిస్తున్న అసాధారణ పద్ధతులపై జోక్యం చేసుకోవాలనికోరుతూ భారతప్రధాన న్యాయ మూర్తి డివై చంద్రచూడ్‌కు లేఖరాసారు. లిక్కర్‌కేసులో కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూకోర్టు మంజూరుచేసిన బెయిల్ ఆర్డర్ ఉత్తర్వులు అప్‌లోడ్ చేయడానికి ముందే ఢిల్లీ హైకోర్టులో ఈడీ ఎలా సవాల్‌చేసిందని హైకోర్టు న్యాయమూర్తిజస్టిస్ సుధీర్‌కుమార్‌జైన్ ఈడీ సవాల్‌పై ఎలావిచారణచేపట్టి ఆర్డర్‌ను హోల్డ్‌లో ఉంచారు బెయిల్ అమలును ఎలా నిలిపివేసారని న్యాయవా దులు ప్రశ్నించారు. భారత న్యాయవ్యవస్థ చరిత్రలో ఇలాంటివి ఎప్పుడూ చూడలేదని ఇది న్యాయవాదుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించిందని తొమినమది పేజీల లేఖను రాసారు. అలాగే న్యాయవాదుల సమర్పణలను న్యాయ మూర్తులు తమ ఆదేశాలలో రికార్డుచేయడం లేదని న్యాయవాదులు ఆరోపించారు. ఇది కోర్టు చరిత్రలో మొదటిసారి అని ఇది చాలా అసాధారణ మైన దని పేర్కొన్నారు. దీనిని సరిదిద్దాలన్నారు.

విచారణ సమయంలో చేసిన సమర్పణలను న్యాయవాదుల ముందు కేసు వాయిదా వేయడానికి ముందు రికార్డు చేయాలని ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించారు. బెయిల్‌మంజూరులో జాప్యంగురించి ప్రస్తావిస్తూ ముఖ్యంగా ఈడీ, సిబిఐకి సంబంధిం చిన కేసుల్లో న్యాయమూర్తులు ఎక్కువ వ్యవధిలో విచారణ తేదీలు ఇస్తారని, బెయిల్ విషయాలను త్వరగా పరిష్కరిం చరని, న్యాయసూత్రాలకు రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ హామీకి ఇది విరుద్ధం అన్నారు. దేశంలోని ప్రజలు ఎంతో ఆశ, విశ్వాసంతో న్యాయస్థానాలను ఆశ్రయి స్తున్నారని ఈ నమ్మకాన్ని న్యాయవ్యవస్థ న్యాయ సం ఘం సమర్థించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమం లోనే మా ఆందోళనలను మీతో పంచుకుంటున్నామని, వీటిని సత్వరమే సరిదిద్దుతారని ఆశిస్తున్నట్లు న్యాయ వాదులు ఆలేఖలో ప్రస్తావించారు.

# 'ఎన్‌కెఆర్21' ఫెరోషియస్ పోస్టర్



నందమూరి కళ్యాణ్ రామ్ ఎన్‌కెఆర్21 మేకర్స్ ఆయన పుట్టిన రోజు సందర్భంగా బ్రాండ్ న్యూపోస్టర్‌ను లాంచ్ చేయడంతో స్పెషల్ ట్రీట్‌ను అందించారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్‌రామ్ ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. తన పిడికిలి ఫైర్‌తో కుర్చీపై కూర్చున్న కళ్యాణ్‌రామ్ తన చుట్టూ గుండాలని ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు పోస్టర్ పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేస్తోంది. స్టైలిష్ మేకోవర్ అయిన కళ్యాణ్ రామ్ వెరీ వైలెంట్‌గా కనిపిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఎన్‌కెఆర్21 చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కొన్ని డేర్ డెవిల్ స్టంట్స్ చేయనున్నారు. నందమూరి హీరో పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్‌ఆర్ట్స్ బ్యానర్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమా నిర్మిస్తున్నాను. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా డైనమిక్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవీపీగా పని చేస్తుండగా, అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ అందిస్తు న్నారు. శ్రీకాంత్ విస్సాస్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్,సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్‌ముప్పా, సునీల్ బలుసు సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్ బ్యానర్స్: అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా మార్కెటింగ్: ఫస్ట్‌షో తదితరులు.

# 'కల్కి 2898 ఎడి' గ్రేట్ సక్సెస్ ఇచ్చిన ఆడియన్‌కి థ్యాంక్స్

**విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్**

విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సైన్స్‌ఫిక్షన్ ఎపిక్ మాగ్నం ఓపెన్ 'కల్కి 2898 ఎడి' ఈ విజువల్ వండర్‌లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె లీడ్ రోల్స్‌లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత సి.అశ్వనీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మైథాలజీ - ఇన్స్‌స్పైర్డ్ సైన్స్‌ఫిక్షన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఎడి' జూన్ 27న గ్రాండ్‌గా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులని మహా అద్భుతంగా అలరించి, ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ని అందుకొని, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ శంకరపల్లిలోని కల్కిసెట్స్‌లో గ్రాండ్‌గా జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో 'కల్కి 2898ఎడి' విశేషాలని పంచుకున్నారు. మీడియా ఇంటరాక్షన్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడూ, అందరూ మూవీ చూస్తున్నందుకు ఎంకరేజ్ చేస్తున్నందుకు, ఇంత గొప్ప సక్సెస్‌ని ఇచ్చినందుకు మా టీం, వైజయంతీ మూవీస్ తరపున థాంక్స్. ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెగా భావిస్తున్నాను. ఎన్నో ప్రొడక్షన్స్, యాక్టర్స్, రైటర్స్, అప్ కమింగ్ డైరెక్టర్స్‌కి ఒక డోర్ ఓపెన్ అయ్యింది. అనంతరం ప్రశ్న జవాబుల సేషన్‌లో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు సమాధానం ఇచ్చారు. నాగ్ అశ్విన్ ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ఇండియాన్ సినిమాకి ఇచ్చినందుకు ముందుగా కంగ్రాంట్స్.థాంక్ యూ సో మచ్.

**భారతం, భాగవతంలోని ఇన్సిడెంట్స్‌లో కల్కిలో అడాప్ట్ చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

తెలుగు సినిమా అంటే మనకి గుర్తుకొచ్చేది మాయాబజార్. మాయాబజార్ మహాభారతానికి ఒక అడాప్టేషన్. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్స్ మహాభారతంలో ఎక్కడా లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. అక్కడి నుంచే ఇన్స్పిరేషన్ వచ్చింది.

**ఇందులో శంభల ప్రజల టార్గెట్ ఏమిటి?** కాంప్లెక్స్, వరల్డ్‌లో ఒక బ్యాలెన్స్ తీసేసింది. శంభల టార్గెట్ మళ్లీ వరల్డ్‌లో ఒక బ్యాలెన్స్ తీసుకురావడం.

**రెండు పార్ట్స్‌గా చేయాలనే ఆలోచన ఎప్పుడు వచ్చింది? పార్ట్2 కోసం ఎంత టైం వెయిట్ చేయాలి?** ముందుగా ఒక్క సినిమాగానే ఈ కథను తెరకెక్కించాలనుకున్నా. కొన్నిషెడ్యూల్స్ షూటింగ్ పూర్తయిన తర్వాత ఇంత పెద్ద స్టోరీని ఒక్క భాగంలో చెప్పడం ఛాలెంజ్‌గా అనిపించింది. అప్పుడే పార్ట్‌లుగా చూపించాలనుకున్నా.



**మూడో సినిమాకే ఇంత పెద్ద హెవీ సబ్జెక్ట్ తీసుకోవడం రిస్క్ అనిపించలేదా?** మా ప్రొడ్యూసర్స్ రిస్క్ తీసుకున్నారు. పార్ట్1లో ప్రభాస్ స్క్రీన్ టైం తక్కువుందనే అభిప్రాయాలు వచ్చాయి.

**పార్ట్2లో ఎలా వుండబోతుంది?** కల్కి మ్యాసివ్ సబ్జెక్ట్, వరల్డ్ బిల్డింగ్, చాలా క్యారెక్టర్స్ వుంటాయి. ఇవన్నీ చూపించాలి.

**ప్రభాస్‌ని క్లైమాక్స్‌లో కర్ణుడిగా రివీల్ చేశారు. పార్ట్ 2 నెగిటివ్‌గా చూపిస్తారా లేదా పాజిటివ్ గానా?** కర్ణుడి పాత్ర పాజిటివ్‌గానే వుంటుంది. ఇండియాలో ఎక్కడ చూసిన ఆ క్యారెక్టర్‌ని లవ్ చేస్తారు. ఆయనకి కథకి క్యారెక్టర్‌కి జస్టిస్ చేయాలనే వుంటుంది.

**కల్కి పిల్లల్ని ఎక్కువ ఆ కట్టుకునేలా రూపొందించారనే భావన కలుగుతుంది?** పిల్లలు మహాభారతం, మన ఒరిజినల్ హీరోస్‌కి సంబంధించిన విషయాలు తెలుసుకుంటారనే ఒక ఉద్దేశం అయితే వుంది. మనకి అద్భుతమైన స్టోరీలు ఉన్నాయి.

**ఈ సినిమా ప్రయాణంలో మీకు ఛాలెంజ్‌గా అనిపించిన అంశం ఏమిటి?** ఒక సినిమా నాలుగున్నరేళ్లు దాక పట్టుకొని ఉండాలంటే జడ్జ్మెంట్‌వుండాలి, 2019లో రాసిన సీన్ 2024లో ఎడిట్ చేస్తున్నప్పుడు అదేజడ్జెంట్ పెట్టుకోవడం కష్టమైన విషయం.

# స్ట్రీమింగ్‌కు 'ఆరంభం'

మోహన్ భగత్ లీడ్ రోల్‌లో నటించిన మైండ్ బెండింగ్ టైమ్ ట్రావెల్ థ్రిల్లర్ 'ఆరంభం' అజయ్ నాగ్వి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. టైమ్ ట్రావెల్, డెజా పై అంశాలను అద్భుతంగా బ్లెండ్ చేసిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తోంది. భవానీ మీడియా ద్వారా అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ యూనిక్ ఎంటర్‌టైనర్ విడుదలైయింది. 'ఆరంభం' కథలోకి వస్తే, ఖైదీ నంబర్ 299 కాలా ఘటి జైలు నుండి ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పించుకుంటాడు. ఈ మిస్టీరియస్ ఎస్కేప్ అధికారులను అయోమయానికి గురి చేస్తుంది. ఈ కేసును ఛేదించడానికి ఇద్దరు డిటెక్టివ్‌లు వస్తారు. వారి పరిశోధనలో ఆశ్చర్యపరిచే అంశాలు వెలుగులోకి వస్తాయి. టైమ్ ట్రావెల్, డెజావు కాన్సెప్ట్ బ్లెండ్ చేసి మైండ్ బెండింగ్ ఎలిమెంట్స్ థ్రిల్లర్ చేసే ఈ సినిమా ఆడియన్స్ మునుపెన్నడూ లేని అనుభూతిని ఇస్తోంది,



అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మైండ్ బెండింగ్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌ని మిస్ అవ్వకండి. తారాగణం: మోహన్‌భగత్, సుప్రీత్ సత్యనారాయణ, భూషణ్, రవీంద్రవిజయ్, లక్ష్మణ్‌మీసాల, బొడ్డెపల్లి అభిషేక్, సురభి ప్రభావతి, సిబ్బంది: దర్శకుడు: అజయ్ నాగ్వి, నిర్మాత: అభిషేక్ వి తిరుమలేష్, ప్రొడక్షన్ హౌస్: ఎవిటి ఎంటర్టైన్మెంట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వినయ్ రెడ్డి మామిడి, సీఈవో: ఉజ్వల్ బీఎం, డీవోపీ: దేవదీప్ గాంధీ కుందు, లైటింగ్ చీఫ్: రజత్ మన్వానీ, ఎడిటర్: ఆదిత్య తివారీ, ప్రీతం గాయత్రి, సంగీతదర్శకుడు: సింజిత్ యర్రమిల్లి, సౌండ్‌డిజైనర్, మాణిక్క ప్రభు సిఎస్, థీమ్ సాంగ్ కంపోజర్: బి ప్రదీప్ దత్తా, కాస్ట్యూమ్ డిజైనర్: హారికపొట్ట, విప్లవ్ నిషాదమ్(విప్లవ్ ఎడిట్ వర్క్స్) ప్రోమోలు, టీజర్ ట్రైలర్, డైలాగ్స్: సందీప్ అంగడి, సాహిత్యం: స్వరూప్ గోలి, శ్రీకాంత్ అల్లపు, కిట్టు విస్సాప్రగడ, అభిజ్ఞరావు, మ్యూజిక్ సూపర్ వైజర్: కల్మీ,

# 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ పూర్తి



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ఇండిపెండెన్స్ డే కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా మేకర్స్ మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ స్టెప్పా మార్‌తో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. ఇది ఆడియో ప్రమోషలకు చార్ట్‌బస్టర్ స్టార్ట్, మేకర్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను అందజేయడం ద్వారా పబ్లీసిటీ దూకుడు పెంచారు. 'డబుల్ ఇస్మార్ట్' హైలీ యాంటిసిపేటెడ్ పాన్ - ఇండియన్ ప్రాజెక్ట్, మచ్ ఎవైటెడ్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీకౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సామ్ కె నాయుడు, జియాని గియాన్నెలి సినిమాటోగ్రఫర్స్ కాగా, మణిశర్మ మ్యూజిక్ అందించారు. నటీనటులు: రామ్‌పోతినేని, సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ, గెటప్‌శ్రీను, తదితరులు. సినిమా షూటింగ్ మొత్తం పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్ నిర్మాతలు: పూరి జగన్నాథ్ ఛార్మికౌర్ బ్యానర్: పూరి కనెక్ట్స్ సిఈవో: విష్ సంగీతం: మణిశర్మ సినిమాటోగ్రఫీ: సామ్‌కె నాయుడు, జియాని జియోన్నెలి స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్ పీఆర్వో: వంశీ - శేఖర్ మార్కెటింగ్: హ్యాష్ ట్యాగ్ మీడియా.

# జులై 12న 'సారంగదరియా'

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాను జులై 12న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, లెజెండ్రీ సింగర్ కె.ఎస్ చిత్ర పాడిన 'అందుకోవా', 'నా కన్నులే', 'ఈ జీవితమంటే' అనే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో నిఖిల్ చేతులు మీదుగా విడుదల చేయించారు. 'కులం అంటే రక్తం కాదు.. పుట్టుకతో రావడానికి మనం చేసే పనే కులం..' మందు, సిగరేట్, పేకాట, బెట్టింగ్‌ల కంటే పెద్ద వ్యసనం ఫెయిల్యూర్.. అది మనకు తెలియకుండానే మనం రాజీ పడి బతికేలా చేస్తుంది. నువ్వింతే.. ఇంతకు మించి ఏం చేయలేవని చెప్పి బాస్ అయి కూర్చుంటుంది'.. 'ఇక్కడ చెప్పిన పాఠాలకే పరీక్షలు పెడతాం.. కానీ జీవితం పరీక్షలు పెట్టి గుణపాఠాలు చెబుతుంది' అనే డైలాగ్స్ సినిమాలోని కథ, పాత్రల లోతుని చూపిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే ఫ్యామిలీ ఎమోషన్స్, మిడిల్ క్లాస్ కష్టాలను చూపించినట్టుగా అనిపిస్తోంది.

ఈ ట్రైలర్ రాజా రవీంద్ర నటనను చూస్తే అందరినీ కదిలించేలా ఉంది. ఓ మిడిల్ క్లాస్ ఫాదర్, గొప్ప ఉపాధ్యాయుడిగా కనిపించినట్టు అనిపిస్తోంది. ఈ ట్రైలర్‌లో బ్యాక్ గ్రౌండ్‌లో వినిపించే పాటలు, ఆర్‌ఆర్ చక్కగా ఉన్నాయి. వినయ్ కొట్టి రాసిన డైలాగ్స్ ఆలోచింపజేసేలా ఉన్నాయి. జులై 12న ఈ చిత్రం థియేటర్లోకి రానుంది.





జాన్వి కపూర్ నయా లుక్

# 'గల్లీ గ్యాంగ్ స్టార్స్' 26న రిలీజ్

'క్లూ', 'మంచి కాఫీ లాంటి కథ' లాంటి షార్ట్ ఫిలిమ్స్‌లో నటించిన సంజయ్ శ్రీరాజ్‌ను హీరోగా పరిచయం చేస్తూ ప్రియ శ్రీనివాస్ హీరోయిన్‌గా పరిచయం చేస్తున్న సినిమా 'గల్లీ గ్యాంగ్‌స్టార్స్'. 'మే 16' అనే ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మించిన సంస్థ 'ఏబిడి ప్రొడక్షన్స్' మరో అడుగు ముందుకు



వేస్తూ 'గల్లీ గ్యాంగ్ స్టార్స్' అనే సినిమాతో ప్రజల మందుకు వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని పాటలు 'ఆపిల్ మ్యూజిక్' 'స్పోటిఫై' 'ఆమెజాన్ మ్యూజిక్' 'స్పోటిఫై' 'ఆమెజాన్‌మ్యూజిక్' 'రిసోప్లేయర్' 'హంగమ' 'జియో సావన్' 'గాన' 'యుట్యూబ్ మ్యూజిక్' తదితర మాధ్యమాల్లో అందరిని అలరిస్తున్నాయి. ఈ చిత్రంలోని 'భోలో శంకరా' పాటకి విశేష ఆదరణ లభించింది. దర్శకులు ధర్మ మాట్లాడుతూ 'గల్లి గ్యాంగ్ స్టార్స్' అనే సినిమాని నెల్లూరులో షూట్ చెయ్యటం జరిగింది అని, ఈ సినిమా ఒక గల్లీలో నివసించే అనాధలు వాళ్లు ఎదుర్కొనే సంఘటనలు సమూహాం అని వివరించారు. ప్రొడ్యూసర్. డా. ఆరవేటి యశోవర్ధన్ మాట్లాడుతూ, ఈ సినిమా క్రైమ్ సినిమా క్రైమ్ డ్రామా చుట్టూ జరుగుతుంది. అని ఇందులోనాలుగు ముఖ్య పాత్రలు అనాధలు అని వాళ్ల జీవితాలు ఎలా ఎవరివల్ల మలుపు తిరుగుతుందో తెలుసుకోవాలి అంటే ఈ సినిమాచూడాలన్నారు.

# 'పైలం పిలగా' సోడు సోడు సాంగ్

టైటిల్‌తోనే అందరినీ ఆకర్షిస్తోన్న సెటెరికల్ ఫన్నీ ఎంటర్‌టైనర్ 'పైలం పిలగా'. వ్యవసాయం చేస్తే కడుపు నిండుతుంది కానీ కోట్లు కూడబెట్టలేమని బలంగా నమ్మిన ఓ యువకుడికి అనుకోకుండా సొంతూళ్లోనే కోట్ల రూపాయల బిజినెస్ చేసుకునే అవకాశం దొరుకుతుంది. కానీ పద్మవ్యూహం లాంటి మన బ్యూరోక్రసీ వలలో చిక్కుకొని ఎలాంటి అవస్థలు పడ్డాడు? చివరకు ఏం చేసాడు? తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ హాస్యభరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా. 'పిల్లా పిలగాడు' వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ కల్వకోట, పుష్పా సినిమా ఫేమ్ పావని కరణం జంటగా నటించారు. నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్ వంటి టాలీవుడ్, బాలీవుడ్ అగ్రనటులతో సహా వందకుపైగా యాడ్ ఫిలిమ్స్‌కి దర్శకత్వం వహించిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో వస్తోన్న మొదటి చిత్రం పైలం పిలగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలోని సోడు సోడు నొక్కమే నీ సోకు అనే పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఎన్నో సెన్సెషనల్ సాంగ్స్ అందించిన యశ్వంత్ నాగ్, రామ్ మిర్యాల, ఆనంద్ గుర్రం కాంబినేషన్‌లో వస్తోన్న ఈ పాట గురించి డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లా డుతూ, మంచి సాహిత్యానికి మంచి ట్యూన్, మంచి ట్యూన్‌కి మంచి సాహిత్యం తోడైతే ఆ పాటలు ఎవర్‌గ్రీన్‌గా నిలిచిపోతాయి. అలాంటి మంచి పాటల్లో ఈ సోడు సోడు పాట కచ్చితంగా



ఉంటుందని ఆశిస్తున్నాను. పాటతో పాటు సినిమా కూడా విజయ వంతం కావాలని కోరుకుంటున్నా అని అన్నారు. ప్రొడ్యూసర్ రామకృష్ణ బొదుల మాట్లాడుతూ చిన్న సినిమాలు, కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు, ఫీల్ గుడ్ సినిమాలు కూడా పెద్ద సక్సెస్ అవుతాయని నిరూపించిన డైరెక్టర్ శేఖర్‌కమ్ముల. వారిని చూసి ఇన్స్పైర్‌అయి ఎంతో మంది కొత్త ప్రొడ్యూసర్స్ విజయాన్ని అందుకున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్ వచ్చిన మమ్మల్ని ప్రోత్సహిస్తున్న శేఖర్ కమ్ముల గారికి మా మొత్తం పైలం పిలగా టీం తరపున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అనితెలిపారు. హ్యాపీహార్స్ ఫిలిమ్స్ బ్యానర్‌పై రామకృష్ణ బొద్దుల, ఎస్‌కె శ్రీనివాస్ నిర్మించిన ఈ చిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు.

# 'కుబేర' ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్ విడుదల

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ శేఖర్ కమ్ముల మోస్ట్ ఎవైటెడ్ మెథలాజికల్ పాన్ ఇండియన్ మూవీ 'కుబేర' ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వుంది. మేకర్స్ ఇప్పటికే ఈ ఇద్దరి సూపర్‌స్టార్‌ల క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్‌లకు ట్రెమం డస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న కీలక పాత్ర పోషిస్తోంది. మేకర్స్ రష్మిక ఫస్ట్‌లుక్, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌ని రిలీవ్ చేశారు. ఆమె ఎక్స్‌ట్రార్డినరీ, డిఫరెంట్ అవతార్‌లో కనిపించి ప్రేక్షకులలో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్‌లుక్ థ్రిల్లింగ్‌గా, ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఆకట్టుకునే విజువల్స్‌తో, శేఖర్ కమ్ముల ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సోషల్ డ్రామాలో డిఫరెంట్ క్యారెక్టర్‌ని డిజైన్ చేశారు. గ్లింప్స్ వీడియోలో డబ్బుని తవ్వి తీసున్న రష్మిక క్యారెక్టర్‌ని ప్రజెంట్ చేసి క్యురియాసిటీని పెంచారు. దేవి శ్రీ ప్రసాద్ రాకింగ్ మ్యూజిక్ కట్టిపడేసింది. శేఖర్ కమ్ముల కుబేర నేషనల్ అవార్డ్ విన్నింగ్ స్టార్‌కాస్ట్‌తో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియన్ చిత్రాలతో ఒకటి. జిమ్ సర్బ్ మరో ప్రముఖ పాత్రలో కనిపించనున్న ఈ హై బడ్జెట్ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కుబేరపాన్ - ఇండియా మల్టీ లాంగ్వేజ్ మూవీ. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతుంది.



# ప్రధాని చేతులమీదుగా అవార్డు



పట్టుమని పది నిమిషాల్లో సంప్రదాయ వంటల్నీ, క్షణాల్లో స్ట్రీట్ చాట్స్‌నీ వండి వడించేయగలదు. అతి తక్కువ దినుసులతో ఈమె చేసే వంటకాలకు కోట్లమంది ఫిదా అవుతున్నారు. అందుకే ఈ ఏడాది బెస్ట్ క్రియేటర్‌గా ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డునీ అందుకుంది. తాజాగా ఫోర్బ్స్ పట్టికలోనూ స్థానం సంపాదించింది 41 ఏళ్ల కబితాసింగ్.

ఉత్తర, దక్షిణాది వంటకాలన్నీ సులువుగా చేయడం అమ్మ నుంచి నేర్చుకున్నాను అని చెప్పే కబితాసింగ్‌ది పుణె. చిన్నప్పటి నుంచి వంటపై ఆసక్తి. తల్లికి వంటగదిలో సాయాన్ని అందించేది. ఆ తర్వాత చదువు, ఉద్యోగంతో బిజీ అయ్యింది. 2009లో పెళ్లై భర్తతో లండన్ వెళ్లడంతో కబితాసింగ్‌కు ఉద్యోగంలో విరామం దొరికింది. కొత్త వంటకాలను నేర్చుకోవడం మొదలుపెట్టా. అయిదేళ్ల తర్వాత ఇండియాకు తిరిగొచ్చాం. మా అబ్బాయి స్కూల్‌కెళ్లిన తర్వాత నాకు మళ్లీ సమయం దొరికింది. తిరిగి ఉద్యోగానికి వెళ్లడమంటే బాబు సంరక్షణ చూసుకోవాలి. దాంతో నా చిన్నప్పటి అభిరుచికి పెద్దపీట వేసి వంట వీడియోలు చేయాలనుకున్నా. 2014లో 'కబితాస్‌కిచెన్' పేరుతో యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించా. వంట పరిచయం లేనివాళ్లకు అర్థమయ్యేలా వంట చేసి చూపించడంతోపాటు, వాళ్లడిగే సందేహాలూ తీర్చేదాన్ని. ఆ తర్వాత వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్, సలహాలు తీసుకుంటూనే, వాళ్లు కోరిన వంటకాలు చేసిచూపించేదాన్ని. సీజన్‌కు తగిన, పండగలకు సంబంధించిన వాటినీ వీడియోల్లో జత చేస్తుంటా. అలాగే ట్రెండింగ్‌లో ఉన్నవాటితోపాటు కొన్ని ప్రత్యేక వంటకాలు చేసి వారానికి మూడు వీడియోలు పోస్ట్ చేసేలా ప్రణాళిక వేసుకున్నా. అలా మా వంటింట్లోనే మొదట ఫోన్ కెమెరాలో నేను తీసిన వీడియోలకు అభిమానులు పెరిగారని గురుతచేసుకుంటుందీమె.

**స్థానాన్ని దక్కించుకుని....** కబితాసింగ్ తన వంటకాలతోపాటు సబ్జీ, చికెన్, పావ్‌బాజీ మసాలాలను తయారుచేసి ప్రచారమైన చేస్తోంది. దీనికి దేశవ్యాప్తంగా మార్కెట్‌లో మంచి స్పందన వచ్చింది. అంతేకాదు, వంటింట్లో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వంటి చిట్కాలు, ప్రతి పదార్థాన్ని వృథా కాకుండా నిల్వ చేయడమెలాగో కూడా చెబుతోందీమె. మొదట్లో వ్యాపారవేత్తగా ఉన్నా క్రమేపీ నయా ఆలోచనలతో కంటెంట్ క్రియేటర్‌గా మారిన కబితాసింగ్ ఈ ఏడాది ఫుడ్ క్యాటగిరిలో 'బెస్ట్' క్రియేటర్ అవార్డును ప్రధాని మోదీ చేతులమీదుగా అందుకుంది. తాజాగా ఫోర్బ్స్ క్రియేటర్స్ పట్టికలో స్థానాన్నీ దక్కించుకుంది. ప్రస్తుతం ఈమె వంట వీడియోలకు యూట్యూబ్‌లో 1.39 కోట్లమంది సబ్‌స్క్రైబర్లు, ఇన్‌స్టాలో కోటి మంది ఫాలోయర్లున్నారు. మనసుకు నచ్చింది చేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అప్పుడు ఏ రంగంలోనైనా విజయం దరిచేరుతుంది. అంతేకాదు, అది మరికొందరికి మనల్ని స్ఫూర్తిగా నిలబెడుతుందని చెబుతుందీమె. □

# గాజు వ్యర్థాలతో అందమైన కళారూపాలు




భూమిపై పెరిగిపోతోన్న వ్యర్థాల్లో.. ప్లాస్టిక్కే కాదు.. గాజు శాతమూ ఎక్కువే. పైగా ఇవి మట్టిలో కలవడానికీ వేల ఏళ్ల పడుతుందట. ఈ విషయమే నోయిడాకు చెందిన మాధురీ బాలోడీని ఆలోచింపచేసింది. దీంతో పెద్దఎత్తున పోగవుతోన్న ఈ సీసాలను సేకరించి అప్‌సైక్లింగ్ ఆర్ట్ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నారు. వాటిని దేశవిదేశాలకు ఎగుమతి చేస్తూ ఆదాయం అందుకుంటున్నారు. మరెంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

మాధురి బాలోడీది నోయిడా. అక్కడే పుట్టిపెరిగారామె. స్కూలు, కాలేజీ రోజుల్లో తను సాధారణ వద్యార్థే అయినా.. భవిష్యత్తుని వ్యాపార రంగంలో నిర్మించుకోవాలన్న తపనే తనని ఐఐఎమ్ బిజినెస్ స్కూల్లో పాఠాలు వినేలా చేశాయి అంటారామె. మనదేశంలోనే ఏటా మూడు విలియన్ టన్నుల గాజు వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటిల్లో 40 శాతం మాత్రమే రీసైక్లింగ్ అవుతున్నాయి. మిలిగినవి వ్యర్థాలుగా మారిపోతున్నాయి. ఈ విషయం తెలిశాక.. గాజుని పునర్వినియోగించే మార్గాలను వెతికా. ఇందుకోసం అప్పటికే మీడియా రంగంలో పనిచేస్తున్న నేను ఉద్యోగాన్నీ వదిలేశా అని చెబుతారు మాధురి. స్నేహితుడు అమిత్ సింగ్‌తో కలిసి 2012లో ఆవిడ పొయెట్రీ ఆర్ట్ ప్రాజెక్ట్‌ని ఆరంభించారు. కాస్త సృజన, అభిరుచి ఉండాలే కానీ, ఏవస్తువునైనా అద్భుతమైన కళాఖండంగా మార్చేయొచ్చు. ఇందుకోసం చెత్త సేకరించే వ్యక్తులూ, డీలర్లను సంప్రదించారు. బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, కేరళ వంటి అనేక రాష్ట్రాల నుంచి వీటిని సేకరిస్తున్నారు. ఆపై వాటిని శుభ్రం చేసి చూడముచ్చటైన ఆర్ట్‌పీస్‌లుగా, కిచెన్ ఐటెమ్స్‌గా తీర్చిదిద్దుతున్నారు. వాటిల్లో ల్యాంప్‌లు, క్రాఫ్ట్ క్లాక్‌లు, వాల్ ఆర్ట్ బ్యాగులు, ప్లాంటర్లు వంటివెన్నో ఉన్నాయి. అంతేనా, 140 టనునల వ్యర్థాలను వినియోగవస్తువులుగా మార్చినందుకు 'లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించుకున్నారు. ఈ ప్రొడక్ట్స్‌ని కస్టమైజ్డ్ గిఫ్ట్‌లుగా, కార్పొరేట్ కానుకలుగానూ అందిస్తున్నారు. టాటా, బాంబే సాఫైర్, ఫెర్నాడ్ రిచర్డ్, డిఎల్ఎఫ్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా, అమెజాన్, గ్రాండ్ హయత్‌వంటి వెయ్యికిపైగా ప్రముఖ సంస్థలెన్నో కవి ప్రాజెక్టుకి క్లయింట్లుగా ఉన్నాయి. మార్పు కోసం ఆలోచిస్తే సరిపోదు. ముందు మనమే మారాలి అనే మాధిరి ప్రస్తుతం దేశంలోని యూఎన్‌డిపి సస్టైనబుల్ స్టార్టప్స్‌కి మెంటార్‌గానూ వ్యవహరిస్తున్నారు. □





# చిన్నారుల స్నేహం ..



కొంతమంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరితోనూ కలవకుండా ముభావంగా ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి. తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది. క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి. కొత్త స్నేహితులు పరిచయం అవుతుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయత్నించమని చెప్పాలి. చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది. □

# ఎప్పుడు కావాలన్నా కమ్మని కాఫీ

ముక్కుపుటాలని హాయిగా పలకరించే కాఫీ



పరిమళం ఒక్కసారి అలవాటైందా.. ఇక అంతే! వదల్లేం. మంచి కాఫీ కలపడం ఒక ఆర్ట్ అంటారు. ఆ కెమిస్ట్రీ కుదరడం అందరికీ సాధ్యం కాదు. కానీ ఎక్కడైనా ఏ సమయంలో అయినా ఒకేలా ఉండే కాఫీని అందించాలనుకున్నారు కొమిటీర్ సంస్థను స్థాపించిన మాథ్యూరాబర్ట్స్. ఇందుకోసం తొమ్మిదేళ్ల కష్టపడి ఫ్రీజింగ్ కాఫీని తయారుచేశారు. ఈ కాఫీని కలపడానికి ఎక్కువ సమయం పట్టదు. బరిస్తా కాఫీ రుచిని ఇంట్లోనే పక్కాగా అందించేందుకు ఆధునిక బ్రూయింగ్ టెక్నిక్ నైపుణ్యాలని పాటించి ఈ కాఫీని తయారుచేసింది కొమిటీర్ సంస్థ. ఈ ఆలోచన నచ్చడంతో ఇన్వెస్టర్లు కోట రూపాయలని పెట్టుబడిగా అందించారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎనిమిది రకాల కాఫీ గింజలతో తయారుచేసిన ఈ ఫ్రీజింగ్ కాఫీ.. మనికి బిళ్లల రూపంలో దొరుకుతుంది. కాఫీ కావాలనుకున్నప్పుడు పాలల్లో కలిపితే సరి. అన్నట్టు ఈ ఏడాది ప్రపంచ ఉత్తమ ఆవిష్కరణల్లో దీన్ని ఒకటిగా టైమ్ పత్రిక పేర్కొంది. □

# రుచికరమైన చింతాకు రుచులు

మాంసం, చేపలు, రొయ్యలు.. ఇలా ఏవైనా సరే చింత చిగురురుచి ముందు దిగదుడుపే. అందుకే ఏ కూరతో అయినా సరే ఇది జట్టు కట్టేస్తుంది. చిరు పులుపుతో నోరూరిస్తుంది. మరి మీరేం వండాలని ఆలోచిస్తున్నారా? మీ కోసమే ఇవి.



## పులిహోర ..



**కావలసినవి :** చింతచిగురు-కప్పు, పొడి అన్నం- రెండు కప్పులు, వేరు సెనగ పప్పు-మూడు పెద్ద చెంచాలు, సెనగపప్పు-రెండు పెద్ద చెంచాలు, ఆవాలు-అర టీ స్పూను, మినపప్పు-పెద్ద చెంచా, పసుపు-కొద్దిగా, కరివేపాకు-నాలుగు రెబ్బలు, ఎండు మిర్చి-మూడు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, ఇంగువ-చిటికెడు.

**తయారీ :** అన్నం (ఉడుకుతున్నప్పుడే ఒక చెంచా నూనె, చిటికెడు ఉప్పు కలిపి) పొడిగా వండి చల్లార్చాలి. అర టీ స్పూను నూనెలో చింత చిగురును పచ్చివాసన పోయేవరకు చిన్నమంటపై వేయించి పక్కనుంచాలి. అదే కడాయిలో నూనె వేసి ఎండుమిర్చి వేరుసెనగ గింజలు, సెనగపప్పు, మినపప్పు, ఆవాలు, కరివేపాకు పసుపు, ఇంగువ ఒక్కొకనకటిగా వేగనిచ్చిత తాలింపుని చిగురుతో పాటు అన్నంలో కలిపితే సరి.

## కొబ్బరి పచ్చడి..



**కావలసినవి :** చింతచిగురు- కప్పు, తాజా కొబ్బరి ముక్కలు-కప్పు, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినత, పచ్చిమిర్చి-అయిదు, ఎండుమిర్చి-ఏడు, ఆవాలు-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతులు-కొద్దిగా, ఇంగువ- చిటికెడు, నూనె- మూడు చెంచాలు. **తాలింపు కోసం:** ఆవాలు, జీలకర్ర, మినపప్పు- చెంచా చొప్పున, కరివేపాకు- రెండు రెమ్మలు, ఎండుమిర్చి- ఒకటి.

**తయారీ :** బాణలిలో నూనె పోసి కాగాక చింత చిగురు, కొబ్బరి ముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి తప్ప మిగిలినవన్నీ వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. అవి చల్లారాక మిక్సీలో వేసి ఓసారి తిప్పాలి. ఈ మిశ్రమానికి మిగిలిన పదార్థాలు కూడా చేర్చి మెత్తగా రుబ్బుకోవాలి. దీనికి చివరగా తాలింపు వేస్తే పచ్చడి తయారవుతుంది. అన్నంలోకి ఈ పచ్చడి చాలా బాగుంటుంది.

## చిన్న చేపలతో ..



**కావలసినవి :** చిన్న చేపలు-అరకిలో, చింత చిగురు-పావు కప్పు, ఉప్పు-రుచికి సరిపడా, ధనియాలపొడి-చెంచా, పసుపు కొద్దిగా, కారం-మూడు చెంచాలు, టొమాటో- చిన్నది, ఉల్లి పాయలు-మూడు, పచ్చి మిర్చి-నాలుగు, కరివేపాకు-రెండు రెబ్బలు.

**తయారీ :** ముందుగా చేపల్ని శుభ్రంగా కడిగి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు చింతాకుని చేత్తో పొడిలా నలిపి అందులోకి వేసుకోవాలి. ఆపై సన్నగా కోసి పెట్టుకున్న ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కల్ని, ధనియాల పొడి, కారం, ఉప్పు, పసుపు అన్నీ సగం చొప్పున అందులో వేసి కలిపి మూత పెట్టి ఓ గంట పక్కనుంచాలి. ఈలోగా పొయ్యి వెలిగించి బాణలీలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేయించాలి. అవి రంగు మారాక మిగిలిన ఉప్పు, పసుపు, కారం, ధనియాలపొడి వేసి మూతపెట్టేయాలి. కాస్త నూనె పైకి తేలాక కలిపి పెట్టుకున్న చేపల్ని కూడా వేసి గరిటె పెట్టకుండా గిన్నె పైకి ఎతినత కదపాలి. ఇలా చిన్న మంటమీద కాసూపు మగ్గనిచ్చాక నీళ్లు పోసుకోవాలి. అవన్నీ ఆవిరై కూర దగ్గర పడ్డాక కొంచెం కొత్తిమీర చల్లుకకుంటే సరి.

## మటన్ ..



**కావలసినవి :** చింత చిగురు-కప్పు, మటన్-అర కేజీ, ఉల్లిపాయలు-నాలుగు, పచ్చిమర్చి-ఐదు, ఉప్పు, కారం-రుచికి తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్-పెద్ద చెంచా, పసుపు-చిటికెడు, ధనియాల పొడి, గరం మసాలా-రెండు పెద్ద చెంచాల చొప్పున, నూనె-కొద్దిగా, జీలకర్ర-చెంచా, బిర్యానీ ఆకులు-మూడు.

**తయారీ :** మటన్‌ని కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చింత చిగురును శుభ్రం చేసుకుని చేతులతో నలిపి పొడి చేసుకోవాలి. ఇప్పుడు, ఉల్లి, పచ్చిమిర్చిలను సన్నగా కోసి పెట్టుకోవాలి. కుక్కర్‌లో కొద్దిగా నూనెపోసి కాగాక.. జీలకర్ర, బిర్యానీ ఆకులు, ఉల్లి, పచ్చిమర్చి ముక్కలు వేసి రంగు మారే వరకూ మగనగనివ్వాలి. ఆపై వెల్లుల్లి పేస్తుని చేర్చి పచినచవాసన పోయే వరకూ ఉంచి, తర్వాత మటన్ వేసి మూత పెట్టాలి. ఇది మగ్గాక ఉప్పు, కారం, పసుపుతో పాటు రెండు నిమిషాలాగి ధనియాలపొడి, గరం మసాలా, కొత్తిమీర తరుగు కూడా చల్లి మూత పెట్టాలి. ఇందులో నీళ్లు పోసి నూనె పైకి తేలే వరకూ మంట మధ్యస్థంగా ఉంచి అడుగంటకుండా తిప్పాలి. అప్పుడు కొన్ని నీళ్లు పోసి మూతకు విజిల్ పెట్టి ఆరు కూతలు వచ్చే వరకూ ఉడికించాలి. చల్లారాక ముక్క ఉడికిందో లేదో చూసిచ ఇంత చిగురు కలిపి మరో ఆరేడు నిమిషాలు సిమ్‌లో ఉంచి ఉడకనివ్వాలి. ఈ కూరను వేడి వేడి అన్నంలోకి తింటే భలే రుచిగా ఉంటుంది.


## చికెన్ ఫ్రై ..



**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్-అరకేజీ, చింతచిగురు-ఒకటింపావు కప్పు, కొబ్బరి తురుము-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమర్చి-మూడు, పసుపు-పావుచెంచా, కారం-రెండు చెంచాలు, ధనియాలపొడి-చెంచా, గరంమసాలా-అరచెంచా, ఉప్పు-తగినంత, నూనె-అరకప్పు, దాల్చినచెక్క-రెండు ముక్కలు, అవంగాలు-మూడు.

**తయారీ :** చింత చిగురును శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె పోయాలి. అదికాగాక దాల్చినచెక్క, లవంగాలు వేసి వేయించుకోవాలి. అందులోనే ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి తరుగు వేయాలి. అవి బాగా వేగాక అల్లం వెల్లుల్లి ముద్ద, చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టేయాలి. అయిదు నిమిషాల య్యాక పసుపు, కారం, తగినంత ఉప్పు, ధనియాలపొడి, కొబ్బరి తురుము, గరంమసాలా వేసి బాగా కలిపి మూత పెట్టాలి. చికెన్ పూర్తిగా ఉడికాక చింతచిగురు వేసి బాగా కలపాలి. ఇప్పుడు స్టౌవ్ సిమ్‌లో పెట్టి మధ్య మధ్య కలుపుతూ ఉంటే కాసేపటికి కూర పొడిపొడిగా అవుతుంది. అప్పుడు దింపేయాలి. □

# దేవుడి రెక్కల కింద జీవిద్దాం



'ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును' (కీర్తన 91:4), 'ఆయన రెక్కలు ఆరోగ్యము కలుగజేయును' (మలాకీ 4:2). 'యెహోవా నామము బలమైన దుర్గము, నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును (సామెతలు 18:10). దేవుడి రెక్కల చాటున ఎవరైతే జీవిస్తుంటారో వారందరూ ధన్యులే. ఆయన రెక్కలు మనకు భద్రతనిస్తుంది. దేవుడి రెక్కల కిందమనం ఉంటే అపాయాలు, రోగాలు, కష్టాలు, బాధలు ఏవైనాసరే ఆయనే వాటిని పరిష్కరిస్తాడు. నీతిమంతుడే దేవుడిని ఆశ్రయించగలడు. అలాగని మనసొంత బలం, శక్తి వలన నీతిమంతులముగా తీర్చబడలేదుకానీ, ప్రభువైన యేసుక్రీస్తు కృపచేత రక్షించబడి, ఆయన మహాకనికరం బట్టి మనల్ని నీతిమంతులుగా చేసాడు. దేవుడు ప్రతివారినీ ఏదోఒకవిధంగా దర్శిస్తూనే ఉంటాడు. ప్రస్తుతం సోషల్‌మీడియా విపరీతంగా మనకు అందుబాటులో ఉంది. మనం ఇష్టమైన వాటిని చూసేందుకు సముద్రంలాంటి 'యూట్యూబ్' మనకళ్లముందే ప్రత్యక్షమవుతుంటుంది. ఏదో ఒకవిధంగా తన వాక్యాన్ని, తన ప్రేమను వెల్లడిపరుస్తూనే ఉంటాడు. అయితే కొందరు ప్రభువును దేవుళ్లలో ఒకరుగా భావిస్తారు. మరికొందరు ఆయన క్రైస్తవుల దేవుడని అనుకుంటారు. అయితే అతికొద్దిమంది మాత్రమే 'యేసుక్రీస్తు' యెహోవా మాత్రమే దేవుడు, మరొక దేవుడు, సృష్టికర్త, రక్షకుడు లేడని గ్రహిస్తారు. ఆయన కోసమే జీవించేందుకు తీర్మానించుకుంటారు. యేసుప్రభువును ఎందరైతే తమ సొంతరక్షకుడిగా అంగీకరిస్తారో వారు మాత్రమే పరలోకరాజ్యానికి చేరుకుని, సదా దేవుడిని స్తుతిస్తారు. సరే దేవుడి రెక్కలు అంటే ఆయన నీడలో జీవించడం. ఇంకా చెప్పాలంటే దేవుడి ఆజ్ఞానుసారంగా, ఆయన చిత్తంలో జీవించడమే. మనకంటూ సొంత ప్రణాళికలు, విధానాలు ఉండకూడదు. ఏది చేయాలనుకున్నా అది దేవుడి చిత్తానుసారంగా ఉండాలి. చేసే పరిచర్య ఏదైనా దేవుడికే మహిమకరంగా ఉండాలి. ఇదే దేవుడి రెక్కల కింద జీవించడం అనేదానికి భావం, అర్థం. అంటే మనల్నిమనం సంపూర్ణంగా దేవుడికి సమర్పించుకుని జీవించడమే. ఇలాంటి జీవితం ఎంతో ధన్యకరమైనది. ఎందుకంటే దేవుడు నిత్యం మనతో సహవాసం కలిగి ఉండాలని కోరుకుంటాడు. పరలోకంలో కోట్లాది దేవదూతలు సదా ఆయనను 'పరిశుద్ధుడు..పరిశుద్ధుడు..పరిశుద్ధుడు' అని కీర్తిస్తుంటారు. అయితే దేవుడు ఒక పాపి మారుమనసు పొంది, దేవుడిని స్తుతించాలని ఎంతో కోరుకుంటాడు. అలాంటివారి ఆరాధన కోసం దేవుడు ఎదురుచూస్తుంటాడు. ఆయనను ఆరాధించేవారు ఇతరులకు తప్పకుండా సువార్తను ప్రకటిస్తారు. నిత్యం ఆయన సన్నిధికోసం తపిస్తుంటారు. ఏదిఏమైనా ఇంకా దేవుడి రెక్కలకింద రానివారు ఎవరైనా ఇప్పటికైనా మించిపోయింది లేదు, ప్రభువు మనందరికోసం సిలువలో మరణించాడు. మూడవరోజు తిరిగి లేచాడు. దీన్ని అంగీకరించేవారే నిత్యరాజ్యానికి వారసులు అవుతారు. లేకపోతే నిత్యనరకం తప్పదు. □

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## గ్లాసుల కోసం..



వంట చేసిన పాత్రలన్నింటినీ సింకులో వేసి, డిష్ వాషర్‌తో తోమి శుభ్రం చేస్తాం. గ్లాసులు, బాటిళ్ల విషయానికొస్తే వాటిని తోమాల్సిన అవసరం ఉండదు. కేవలం నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. అందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన పరికరమే గ్లాస్ రిన్సర్ పరికరం. దీన్ని సింకు పక్కనే అమర్చుకోవచ్చు. గుండ్రంగా, వెడల్పుగా ఉండే ఈ పరికరంపై గ్లాసును ఉంచి ఒత్తితే చాలు. నీళ్లు వేగంగా వచ్చి గ్లాసు లోపలి భాగాల్ని శుభ్రం చేస్తాయి. ఇది కేవలం గ్లాసుల కోసమే కాదు.. బాటిళ్లు, సీసాల మూతలు శుభ్రం చేయడానికీ ఉపయోగపడుతుంది. □

# టి20లో జింబాబ్వే విజయం



## 13 పరుగుల తేడాతో తొలి మ్యాచ్ కైవసం
## స్వల్ప ఛేదనలో టీమిండియా ఘోర విఫలం

**న్యూ ఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన తొలి టీ 20 సిరీస్‌లో టీమిండియా ఘోరంగా విఫలమైంది. జింబాబ్వే నిర్ధేశించిన స్వల్ప 116 పరుగుల లక్ష్యానిన ఛేదించడంలో భారత్ యువ టీమ్ చేతులెత్తేసింది. శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన వారంతా అలా వచ్చి ఇలా ఔటయ్యారు. దీంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 9 పరుగులు నష్టానికి 13 పరుగుల తేడాతో టీమిండియాపై ఘన విజయం సాధించింది. టీ 20, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జింబాబ్వేలోని హరారే స్పోర్ట్ క్లబ్‌లో తొలి మ్యాచ్ శనివారం ప్రారంభమైంది. బౌలింగ్‌లో జింబాబ్వేను కట్టడి చేసినా, బ్యాటింగ్‌లో మాత్రం టీమిండియా వైఫల్యం చెందింది. యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ 4/13తో కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయగా, ఆతిథ్య జింబాబ్వే జట్టు 115 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత 116 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 29 బంతుల్లో 31 పరుగులు, 5 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత వరుసగా అందరూ పేలవ ప్రదర్శనతో విఫలమయ్యారు. అభిషేక్ శర్మ 4 బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయకుండా తొలుత ఔటయ్యాడు. ఇక రుతురాజ్ గైక్వాడ్ 9 బంతుల్లో 7 పరుగులు, రియాన్ పరాగ్ 3 బంతుల్లో 2 పరుగులు, రింకూ సింగ్ 2 బంతులోన ఒక్క పరుగు కూడా చేయలేకపోయాడు. అలాగే జూరెల్ 14 బంతుల్లో 6 పరుగులు, రవి బిష్ణోయ్ 8 బంతుల్లో 9 పరుగులు, అవిష్ ఖాన్ 12 బంతుల్లో 16 పరుగులు, ముఖేష్ కుమార్ 3బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయకపోగా, ఖలీల్ అహమ్మద్ కూడా అదే దారిలో 1 బంతికే ఔటయ్యాడు. చివర్లో విషింగ్టన్ సుందర్ 27 పరుగులతో రాణించడంతో నిర్ణీత 19.5 ఓవర్లలో జింబాబ్వే బౌలర్లలో సికిందర్ రాజా, టెండాయ్ చటారా తలో 3 వికెట్లు పడగొట్టగా, బ్రియన్ బెన్నెట్, వెల్లింగ్‌టన్ తలో ఒక వికెట్ తీశారు. కాగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జింబాబ్వే 90 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

ఆదిలోనే ముఖేశ్ కుమార్ షాకిచ్చాడు. ఓపెనరల్ ఇన్నోసెంట్ కియాను ఒక్క పరుగు కూడా చేయ కుండా డకౌట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికాడు. రెండో ఓవర్ నుంచే తడబడిని జింబాబ్వే టాపార్డర్‌ను బిష్ణోయ్ డగౌట్ పంపి ఒత్తిడిలోకి నెట్టాడు. ఇక వాషింగ్టన్ సుందర్ 2/11 సైతం ఓ చేయి వేయడంతో జింబాబ్వే ప్రధాన ఆటగాళ్లంతా చేతులెత్తేశారు. 23 పరుగలు చేసిన డియాన్ మైర్స్ సుందర్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔట్ కాగా, ఆ తర్వాత బంతికే మస్‌కజ్డా స్టంపౌటయ్యాడు. జింబాబ్వే వరుస క్రమంలో రెండు వికెట్లు కోల్పుయింది. 12వ ఓవర్ వేసిన ఆవేష్ ఖాన్ బౌలింగ్‌లో ఐదో బంతికి సికిందర్ రాజా ఔట్ కాగా, 6వ బంతికి క్యాంప్‌బెల్ రనౌటయ్యాడు. 21 పరుగులు చేసిన మాధవరే రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. క్రీజులోకి మైర్స్ వచ్చాడు. 10 ఓవర్లు ముగిసే సరికి జింబాబ్వే 3 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. 40 పరుగుల వద్ద జింబాబ్వే రెండో వికెట్ పడిపోయింది. 13 ఓవర్లు ముగిసే సరికి జింబాబ్వే 5 వికెట్లు నష్టానికి 77 పరుగులు చేసింది. ఒక దశలో 90 పరుగులకే ఆలౌట్ అంచున నిలిచిన జట్టును క్లైవ్ మదందే 29 పరుగులతో నాటౌట్‌గా ఆదుకున్నాడు. ఆఖరిఓవర్లలో మెరుపు బ్యాటింగ్‌తో జింబాబ్వేకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. దీంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది.




## సెలక్టర్లకు కనిపించని స్టార్ మిస్సింగ్స్

**న్యూ ఢిల్లీ:** టీమిండియాలోని పలువురు స్టార్ ప్లేయర్లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్టర్లు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024, టీమిండియాకు కొందరు కీలక ఆటగాళ్లను సెలక్టర్లు పక్కనపెట్టారు. ఆ తర్వాత శనివారం నుండి ప్రారంభమైన జింబాబ్వే టూర్‌కు కూడా వారిని ఎంపిక చేయ లేదు. ఈ టూర్‌లో భారత్ జట్టులోని చాలా మంది స్టార్లను క్రికెట్‌కు దూరం పెట్టారు. తదుపరి ఈ ఆటగాళ్లకు ఇక టీ 20 సిరీస్‌ల్లోనూ ఛాన్స్ ఉంటుదా లేదా అనేది అనుమానమే అవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్ టీ 20 సిరీస్‌లో భారత్ జట్టుకు తిరిగి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్న 5 గురు ఆటగాళ్లను గూర్చి తెలుసుకుంటే ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి. భారత్ జట్టు అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ కెఎల్ రాహుల్ దేశం కోసం మూడు ఫార్మాట్లలో రెగ్యులర్ భాగమయ్యాడు. అయితే టీ 20 వరల్డ్‌కప్‌జట్టులో చోటు దక్కించుకో లేకపోయాడు. ప్రపంచ కప్‌తో పాటు, జింబాబ్వే పర్యటనకు కూడా రాహుల్‌ను ఎంపిక చేయ లేదు. సెలక్టర్లు నిరంతరం నిర్లక్ష్యం చేయడంతో ఇక అతడు భారత్ జట్టు కోసం టీ 20 సిరీస్‌లు ఆడటం కష్టమేనని అంచనా వేస్తున్నారు. టీమిండియాకు నమ్మకమైన మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మెన్ శ్రేయస్ అయ్యర్ కొన్ని నెలలుగా భారత్ జట్టుకు దూరమయ్యాడు. అయ్యర్ టీ 20 ప్రపంచ కప్ జట్టులో పోటీదారుగా పరిగణించినా అతనిని ఎంపిక చేయలేదు.అయ్యర్ టీ 20 ఫార్మాట్లలోకి పునరాగమనంపై ఆశలు బాగా తగ్గాయి. కాగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ చాలా ఏళ్లుగా భారత్ జట్టుకు దూరంగా ఉంచుతున్నారు. అతను చివరి సారిగా 2015లో జింబాబ్వే పర్యటనలో టీ 20 అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అయితే అప్పటి నుండి అతడు టీమిండియాలోకి తిరిగి తీసుకోలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో ఆడిన సందీప్ అందులో మంచి ప్రదర్శన చేశాడు. ఆ తర్వాత టీ 20 వరల్డ్ కప్‌లో స్థానం దొరుకుతుందని ఆశించినా అది నెరవేర లేదు. తదుపరి జింబాబ్వే టూరుకు అయినా ఎంపిక చేస్తారని భావించినా అదీ జరగలేదు. ఇక భారత్ టీ 20 సిరీస్‌ల్లోకి సందీప్ తిరిగివస్తాడనే ఆశ కనుచూపు మేర కనిపించడం లేదు. ఇక భారత్ మిస్టరీ స్పిన్నర్, రైట్ హాండ్ బౌలర్, ఆల్ రౌండర్ వరుణ చక్రవర్తి కూడా చాలా కాలంగా భారత్ జట్టుకు దూరంగా ఉంటున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల్లో నిరంతరం బంతితో మ్యాజిక్‌ను ప్రదర్శించిన వరుణ్, ప్రపంచ కప్‌లోనూ పక్కనపెట్టారు. జింబాబ్వే టూరుకు కూడా ఎంపిక చేయలేదు. ఈ పరిస్థితుల్లో అతను టీ 20 సిరీస్‌ల్లో భారత్‌కు ఆడే అవకాశం కనిపించడం లేదు. ఇక గత కొంత కాలంగా ఇషాన్ కిషన్‌కు భారత జట్టులో చోటు దక్కడం లేదు టీ 20 వరల్డ్ కప్‌కు కూడా ఎంపిక కాలేదు. ఇషాన్ ప్రతిభ చూస్తుంటే కనీసం జింబాబ్వేతో టీ 20 సిరీస్‌లో ఆడతాడని అంచనా వేసినా సెలక్టర్లు అతడిని పట్టించుకోలేదు. సెలక్టర్లు పక్కన పెట్టడంతో ఇషాన్ తిరిగి టీ 20 ఫార్మాట్ లోకి వచ్చే అవకాశాలు అరుదుగా ఉన్నాయని భావిస్తున్నారు.

## వింబుల్డన్‌లో ఎట్టకేలకు ప్రిక్వార్టర్స్‌కు అలక్‌రాజ్

**న్యూ ఢిల్లీ:** డిపెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్క రాజ్ వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఓటమి అంచుల నుండి గట్టెక్కి ప్రికార్వ ర్టర్ ఫైనల్స్‌కు చేరాడు. లండన్‌లో జరుగుతున్న పురుషుల సింగిల్స్ మూడో రౌండ్ దాటేందుకే ప్రస్తుత ఫ్రెంచ్ ఓపెన్ ఛాంప్ అష్టకష్టాలు పడ్డాడు. ఐదు సెట్ల పాటు సాగిన సుదీర్ఘ పోరాటంలో ఎట్టకేలకు కార్లోస్ అల్‌కరాజ్‌న 5-7, 6-2, 4-6,7-6 (7/2), 6-2తో అమెరికాకు చెందిన ఫ్రాన్సెస్ టియాఫక్ష పై చెమటోడ్చి గెలిచాడు. ఈ మ్యాచ్‌లో 29వ సీడ్ టియాఫక్ష స్పెయిన్ స్టార్‌కు చుక్కలు చూపించాడు. దాదాపు ఓడించినంత పని చేశాడు. అలకరాజ్ 1-2 సెట్లతో వెనుకబడిన దశలో నాలుగో సెట్ హోరాహోరీగా సాగింది. స్కోరు 6-6 వద్ద సమయం కాగా, ట్రైబేక్ నిర్వహించారు. ఇందులో పుంజుకున్న అతడు తర్వాత ఆఖరి ఐదో సెట్‌ను సులువగా గెలుచుకుని ఊపిరి పీల్చుకున్నాడు.

# యూరో కప్ నుండి పోర్చుగల్ ఔట్



**న్యూ ఢిల్లీ:** యూరో కప్-2024 ఫుట్‌బాల్ టోర్నీలో మాజీ ఛాంపియన్, పోర్చుగల్‌కు చేదు అనుభవం ఎదురైంది. కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ చేతిలో ఓటమిపాలయింది. తద్వారా రిక్తహస్తాలతో టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. ఈ క్రమంలో ప్రతిష్టాత్మక యూరో కప్ టోర్నీలో పోర్చుగల్ లెజెండరీ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రోనాల్డో శకం ముగిసినట్లయింది. కాగా జర్మనీ వేదికగా జరుగుతున్న యూరో కప్-2024 ఎడిషన్‌లో స్లోవేనియాను ఓడించి క్వార్టర్స్‌లో అడుగుపెట్టిన పోర్చుగల్ తాజాగా ఫ్రాన్స్‌తో తలపడింది. 120 నిముషాల పాటు సాగిన ఈ కీలక మ్యాచ్‌లో పోర్చుగల్, ఫ్రాన్స్ జట్లు ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి.

ఈ నేపధ్యంలో పెనాల్టి షూటౌట్‌లో బాగంగా ఫ్రాన్స్ 5-3తో పోర్చుగల్‌పై పై చేయి సాధించింది. ఈ క్రమంలో కెలియన్ ఎంబాపే బృందం సెమీస్‌కు దూసుకెళ్లింది. మరోవైపు భారీ అంచనాలతో టోర్నీలో అడుగుపెట్టిన పోర్చుగల్ ఇంటిబాట పట్టింది. కాగా 39 ఏళ్ల రోనాల్డోకు జాతీయ జుట్టు తరపున ఇదే చివరి మ్యాచ్ కానుంది. ఇందుకు సంబంధించి ఈ పోర్చుగల్ ఆటగాడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చాడు. ఇక ఆరోసారి యూరో కప్‌లో భాగమ ఐన రోనాల్డో ఈ టోర్నీలో రికార్డు స్థాయిలో 14 గోల్స్ సాధించాడు. అయితే ఈ సారి మాత్రం షూటౌట్‌లో మినహా గోల్స్ స్కోర్ చేయలేకపోయాడు. ఇక అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలో క్రిస్టియానో రోనాల్డ్ అత్యదిక గోల్స్ వీరుడిగా కొనసాగుతున్నాడు. పోర్చుగల్ తరపున అతడు 130 గోల్స్ కొట్లాడు. మరోవైపు అర్జెంటీనా దిగ్గజం లియోనల్ మెస్సీ108 గోల్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మెస్సీ ఖాతాలో వరల్డ్ కప్ ఉండగా, రోనాల్డోకు మాత్రం ఆ లోటు అలాగే ఉండిపోయింది. కాగా యూరో కప్-2024లో ఫ్రాన్స్ సెమీ ఫైనల్లో స్పెయిన్‌తో తలపడనుంది.

## సూపర్ బెట్ క్లాసిక్‌లో ప్రజ్ఞానంద ఓటమి




**న్యూ ఢిల్లీ:** సూపర్ బెట్ క్లాసిక్ కాంపిటేషన్‌లో ప్రపంచ నెంబరు 2 చెస్ ప్లేయర్ ఫాబియానో కరువానా గెలుపొందాడు. రోమానియాలో శనివారం జరిగిన ఈ కాంపిటేషన్‌లో కరువానా ఆఖరి రోజు ప్లేఆఫ్స్‌లో 3-0 తేడాతో నెగ్గాడు. అయితే ఆఖరి రౌండ్ తర్వాత కరువానా, అలీరెజా, ఆర్ ప్రజ్ఞానంద, డీ గుకేశ్ ఈ నలుగురు ఆటగాళ్లు 5 పాయింట్లతో టాప్‌లో ఉన్నారు. దీంతో ఫలితం కోసం టై బ్రేకర్ ఆడాల్సి వచ్చింది. రౌండ్ రాబిన్ పద్ధతిలో కరువానా 3 ర్యాపిడ్ గేమ్‌లు నెగ్గి ఛాంపియన్‌గా నిలిచి 68500 డాలర్ల (57,18,177రూపాయలు) ప్రైజ్‌మనీ దక్కించుకున్నాడు.

# వాణిజ్యం

# టెక్కీలు జాబ్స్ కోల్పోవడానికి ఏఐ కారణం కాదు!

## ఇన్ఫోసిస్ చైర్మన్

**ముంబై, జులై 6:** చాలా కాలంగా దేశీయ ఐటి రంగంలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. దీనికి అసలు కారణం ఏఐ వినియోగం పెరుగుదలే కారణంగానే ప్రచారం జరుగుతోంది. మరోపక్క టెక్ కంపెనీలు సైలెంట్‌గా ఉద్యోగులను తొలగించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం ఐటి పరిశ్రమలో పెద్ద గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. వాస్తవానికి అందరిలో ఉన్న భయంతో ఏఐ సాంకేతికత కారణంగా అనేక మంది టెక్కీలు ఉద్యోగాలను కోల్పోతారని భావిస్తున్నారు. అయితే ఐటి రంగంలో ఉద్యోగుల సంఖ్య తగ్గడానికి వాస్తవంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణం కాదని ఇన్ఫోసిస్ చైర్మన్ నందర్ నీలేకని అన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎకనామిక్ రీసెర్చ్ అండ్ ఇన్ఫోసిస్ చైర్మన్‌గా పనిచేస్తున్న నందన్ నీలేకని ఈ విషయంపై స్పందించారు. టెక్కీలు ఉద్యోగాలు కోల్పోవడానికి ఏఐ ఒక్కటే కారణం కాదని అన్నారు. ఐటి రంగంలో ఉద్యోగ అవకాశాల తగ్గింపుకు ప్రధాన కారణం గత కొన్నిసంవత్సరాలుగా కార్పొరేట్ కంపెనీల విచక్షణ వ్యయం తగ్గుముఖం పట్టిందన్నారు. దీనికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకిఎలాంటి సంబంధం లేదని నీలేకని స్పష్టం చేసింది. అయితే కొత్త టెక్నాలజీ వల్ల ఉద్యోగ నష్టాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొన్ని ఉద్యోగాలు పోతాయని, దీర్ఘకాలంలో చూస్తే అవి కొత్త ఉద్యోగాల సృష్టికి దారి తీస్తుందని అన్నారు. అయితే ప్రస్తుతం ఏఐపై ఉన్న కొన్ని అనుమానాలు నిజమేనని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన మార్గంలో సేవలు అందించవచ్చని తెలిపారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో దేశం చాలా లాభపడిందని పేర్కొన్న నందన్ నీలేకని ఆధార్, యుపిఐ మన జీవన విధానాన్ని మార్చాయన్నారు. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా సానుకూల మార్పులు తీసుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




## మైక్రోసాఫ్ట్‌లో మరోసారి లేఆఫ్స్..

**ముంబై, జులై 6:** దాదాపు మూడేళ్లుగా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే దిగ్గజ సంస్థలు కూడా ఎప్పుడు లేఆఫ్స్ ప్రకటిస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఒక్కసారితో సరిపెట్టకుండా పలు రౌండ్స్‌లో ఉద్యోగాల కోతను నిర్వహిస్తున్నాయి. తాజాగా ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ మైక్రోసాఫ్ట్ సిబ్బందికి బ్యాడ్ న్యూస్ చెప్పింది. సంఖ్య తెలియనప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని వివిధ టీమ్స్ ప్రభావితం అయినట్లు తెలుస్తోంది. తొలగించబడిన వారు లింక్డ్‌ఇన్‌లో పోస్టులు పెడుతున్నట్లు నివేదించింది. శ్రామిక శక్తి సర్దుబాట్లు అనేవి వ్యాపార నిర్వహణలో అవసరమైన, క్రమమైన భాగమని మైక్రోసాఫ్ట్ ప్రతినిధి వివరించారు. ఉద్యోగుల తొలగింపులు ఉన్నప్పటికీ, కంపెనీ భవిష్యత్ వృద్ధితో పాటు కస్టమర్లు, భాగస్వాములకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తామని తెలిపారు. అందుకు అనుగుణంగా అవసరమైన చోట్ల పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ యేడాది పలు రౌండ్ల లేఆఫ్స్ ప్రకటించింది. జనవరిలో తన గేమింగ్ విభాగం నుంచి దాదాపు 2వేల మందికి ఉద్వాసన పలికింది. గత నెలలో అజూర్ క్లౌడ్ యూనిట్, హోలోలెన్స్ మిక్స్‌- రియాలిటీ టీమ్‌తో సహా వివిధ విభాగాలలో సుమారు వెయ్యి ఉద్యోగాల్లో కోత విధించింది. కంపెనీ తన వర్క్‌ఫోర్స్‌ను క్రమబద్ధీకరించడానికి కొనసాగుతున్న ప్రయత్నంలో భాగంగా మైక్రోసాఫ్ట్ మరో రౌండ్ తొలగింపులను ప్రారంభించింది. బాధిత ఉద్యోగుల కచ్చితమైన చరిత్రలో అతిపెద్ద కొనుగోలు అయిన యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను 69 బిలియన్ డాలర్లు వెచ్చింది కొనుగోలు చేసిన అనంతరం ఈ తొలగింపులు జరిగినట్లు తెలుస్తోంది.




## పిఎన్‌బికి ఆర్‌బిఐ పెనాల్టీ..

**ముంబై, జులై 6:** దేశంలోని బ్యాంకింగ్ రంగాన్ని రిజర్వ్ బ్యాంకు కనిపెట్టుకుని ఉంటుంది. ఎందుకంటే బ్యాంకింగ్ రంగం నేరుగా ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ క్రమంలో నిబంధనలు పాటించని కంపెనీలపై కఠినంగా వ్యవహరించిన తీరు మనం ఎల్లప్పుడూ గమనిస్తూనే ఉన్నాం. వివరాల్లోకి వెళితే, తాజాగా ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పెనాల్టీ విధిస్తున్నట్లు ప్రకటించింది. నిబంధనలు పాటించనందుకు గాను రూ1.31 కోట్ల భారీ జరిమానాను విధించింది. రాయితీలు, రీఫండ్‌లు, రీయింబర్స్‌మెంట్‌ల ద్వారా ప్రభుత్వం నుంచి స్వీకరించదగిన మొత్తాలకు వ్యతిరేకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్‌లకు బ్యాంకు వర్కింగ్ కేపిటల్ డిమాండ్ రుణాలను మంజూరు చేసినందుకు గాను పెనాల్టీ విధించబడిందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. అంతేకాకుండా కొన్ని ఖాతాల్లో వ్యాపార సంబంధాల సమయంలో పొందిన కస్టమర్ల గుర్తింపు, వారి చిరునామాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంలో కూడా ప్రభుత్వ బ్యాంకు విఫలమైందని రిజర్వ్ బ్యాంకు తన ప్రకటనలో స్పష్టంచేసింది. సెంట్రల్ బ్యాంకు ఆర్‌బిఐ మార్చి 31, 2022 నాటికిబ్యాంకు ఆర్థికస్థితికి సంబంధించిన పర్యవేక్షక మూల్యాంకనం కోసం చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ క్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆర్‌బిఐ ఆదేశాలను, దానికి సంబంధించిన సంబంధిత కరస్పాండెన్స్‌లను పాటించడం లేదని పర్యవేక్షక నిర్ధారణల ఆధారంగా నోటీసు పంపబడింది.





## ఎఫ్‌ఎంసిజి సంస్థలపై నిపుణుల సలహాలు..

**ముంబై, జులై 6:** బలహీనమైన బేస్ డిమాండ్, ద్రవ్యోల్బణం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ వ్యవసాయ-ఉత్పత్తి వృద్ధి కారణంగా ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్‌ఎంసిజి) స్టాక్‌లు 2024లో ఇప్పటి వరకు రాణించలేదు. గ్రామీణ డిమాండ్‌లో పునరుద్ధరణ, వాల్యూమ్, మార్జిన్ ప్రింట్‌లో కనిపించే గ్రీన్ షూట్‌లతో ఎఫ్‌ఎంసిజి రంగం ఇప్పుడు క్రమంగా పుంజుకునే మార్గంలో ఉందని డి-స్ట్రీట్ నిపుణులు, బ్రోకరేజీలు అంచనా వేస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో చాలా కంపెనీలకు వినియోగదారు ప్రధాన వస్తువుల వృద్ధిపథం మెరుగుపడిందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. 'అధిక అమ్మకాలు, రాబడి పెరుగుదల డిఫెన్సివ్ స్టాక్‌లకు కొనుగోలు అవకాశాలను పెంచుతాయి. ఇది బద్దలుకొట్టే అంచున ఉన్నాయి. నిపుణులు సానుకూల దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా ఎఫ్‌ఎంసిజి రంగం భవిష్యత్తు వృద్ధికి అవకాశం ఉంది' అని చెప్పారు. స్టాక్‌ల స్వల్ప కాలిక కదలికలను అంచనా వేయడం కష్టంగా ఉన్నప్పటికీ, ఎఫ్‌ఎంసిజి ప్యాక్, మొత్తంగా, మధ్యస్థం నుంచి దీర్ఘకాలిక ప్రాతిపదికన ట్రాక్షన్‌ను పొందే అవకాశం కనిపిస్తోంది. సాధారణ రుతుపవనాల అంచనాలు గ్రామీణ డిమాండ్‌కు సహాయపడతాయి. ఇది రంగానికి వెన్నెముకగా ఉంటుంది అని నిపుణులు అన్నారు. దేశీయ మార్కెట్లలో తయారు చేసిన లేదా దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలపై ఆధారపడిన రంగానికి వస్తువుల ధరలపై ద్రవ్యోల్బణం చూపిందని వివరించారు. గత మూడు నెలల్లో, ద్రవ్యోల్బణం తగ్గుదలతో గృహ, వ్యక్తిగత సంరక్షణ కేటగిరీలు, ఎంపిక చేసిన ఆహారం, పానీయాల కేటగిరీలు, ఎంపిక చేసిన ఆహారం, పానీయాల కేటగిరీలలో ఎఫ్‌ఎంసిజి సీనియర్ తెలిపారు.



## క్రెడిట్ కార్డుల ఖాతాదారులకు అలర్ట్..

**న్యూఢిల్లీ, జులై 6:** 2024లో ఇప్పటికే రెండు త్రైమాసికాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో క్రెడిట్ కార్డుల చెల్లింపు విషంలో జులై 1 నుంచి కీలక నిబంధనలు అమల్లోకి వచ్చాయి. జులై 1 నుంచి హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్‌బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకుల క్రెడిట్ కార్డులు ఉన్న కస్టమర్‌లు ఇకపై తమ క్రెడిట్ కార్డ్ బిల్లులను సెటిల్ చేయడానికి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఉపయోగించలేరు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌తో ఈ యాప్‌ల అనుసంధానం లేకపోవడం వల్ల ఆర్‌బిఐ ఈ తాజా నియమాలను అమల్లోకి తీసుకొచ్చింది. కస్టమర్‌లు తమ క్రెడిట్‌కార్డుబిల్లు చెల్లింపులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లేదా నేరుగా బ్యాంకులు సొంత ప్లాట్ ఫారమ్‌ల ద్వారా చేయాల్సి ఉంటుంది. ఇది భారతదేశంలో ప్రాసెస్ చేసిన క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. క్రెడ్, ఫోన్‌పే, బిల్‌డెస్క్ వంటి ఫిన్‌టెక్ వ్యాపారాలు ఈ నిర్ణయంగా గణనీయంగా పడిపోయే అవకాశంఉందని నిపుణులు చెబుతున్నారు. 20 మిలియన్ క్రెడిట్ కార్డులను కలిగి ఉన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, 14 మిలియన్లను కలిగిఉన్న యాక్సిస్ బ్యాంకు ఇంకా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌ని ప్రారంభించలేదు. అందువల్ల క్రెడ్, ఫోన్ పే వంటి నాన్-కంప్లైంట్ రుణదాతలు ఇకపై వారికి లేదా ఏదైనా ఇతర బిబిపిఎస్ సభ్యుల ప్లాట్‌ఫారమ్‌కు కార్డు బకాయిలను నిర్వహించడానికి అనుమతి ఉండదు. లావాదేవీ వాల్యూమ్‌లలో గణనీయమైన క్షీణత గురించి ఫిన్‌టెక్‌లు ఆందోళన చెందుతున్నాయని నిపుణు లు పేర్కొంటున్నారు. అయితే క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లకు వారి నెల వారీ బిల్లులను చెల్లించడానికి మూడు ఎంపికలు ఉన్నాయి. ఆటో-డెబిట్‌చ నెట్‌బ్యాంకింగ్, థర్డ్ పార్టీ అప్లికేషన్లు, థర్డ్ పార్టీ దరఖాస్తు ప్రక్రియ జూన్ 30న ముగుస్తుంది. ఈ సమయంలో మొదటి రెండు ఆపరేషన్ మోడ్‌లు కొనసాగుతాయి. బిబిపిఎస్ వెబ్‌సైట్ ప్రకారం కేటగిరీ క్రెడిట్ కార్డు కింద భారత్ బిల్ చెల్లింపులపై ప్రత్యక్షంగా ఉన్న బ్యాంకులుగా ఏయూ స్మాల్ ఫైనాన్స్‌బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, కెనరాబ్యాంకు, ఫెడరల్‌బ్యాంకు, ఐసిఐసిఐ, ఐడిబిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, సరస్వత్ బ్యాంకు ప్రారంభించలేదు.




## ప్రావిడెంట్ ఫండ్‌లో కీలక మార్పులు..

**ముంబై, జులై 6:** కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అతి త్వరలో ఈ ఆర్థిక యేడాదికిగాను పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు నిబంధనలు మారుస్తూ ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రావిడెండ్ ఫండ్ నుంచి ఎన్‌పిఎస్ వరకు కీలక రూల్స్ ఛేంజ్ చేసింది. కాగా ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్‌పై తాజాగా దృష్టిపెడుతున్నట్లు ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. దశాబ్దం పాటు స్తబ్దుగా ఉన్న ప్రావిడెండ్ పరిమితిని పెంచేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 15 వేలుగా ఉన్న ఈ లిమిట్‌ను 25వేలకు పెంచవచ్చని కూడా నివేదికలు వెలువడుతున్నాయి. ఈ సవరణతో సామాజిక భద్రత పథకం పరిధిని విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం చివరిగా 2014 లో ఉద్యోగుల భవిష్యనిధి కింద విరాళాల పరిమితిని సవరించింది. 1 సెప్టెంబర్, 2015 నుంచి పిఎఫ్ మొత్తాన్ని 6వేల500 నుంచి 15వేలకి పెంచింది. కాగా ఇప్పటివరకు దాదాపు 9 సార్లు ఈవిధంగా లిమిట్‌కి మార్పులు చేసింది. సామాజిక భద్రత కోడ్ 2020 ప్రకారం లక్షలాది మంది అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫారమ్, వ్యవసాయ కార్మికులను ప్రావిడెంట్ ఫండ్ కిందకు చేర్చాలని కార్మికసంఘాలు పిలుపునిచ్చాయి. ఈ ప్రయత్నంలో భాగంగా రాబోయే బడ్జెట్‌లో సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలమ్మను గత నెలలో కలిసిన తర్వాత 10కేంద్ర కార్మిక సంఘాలు ప్రకటన విడుదల చేశాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.